RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 12 || సంచిక : 295 || ఆదిలాబాద్ || ఆదివారం, ఏప్రిల్ 20, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12




జపాన్ పర్యటనలో భాగంగా జపాన్ తెలుగు సమాఖ్య నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





# తెలంగాణ యువతకు జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు

- రెండు జపనీస్ సంస్థలతో టామ్ కామ్ ఒప్పందాలు
- సీఎం రేవంత్ నేతృత్వంలో అధికారుల బృందం చర్చలు

హైదరాబాద్ : తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. కార్మిక ఉపాధి శిక్షణ శాఖ అధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) జపాన్‌లోని రెండు ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. టెర్న్ (టీజీయూకే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్), రాజ్ గ్రూప్ తో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూలు చేసుకుంది. జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికారుల బృందం ఆ రెండు సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపింది. తెలంగాణలో నైపుణ్యమున్న నిపుణులను జపాన్‌లోని అధిక డిమాండ్ ఉన్న రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. టెర్న్ గ్రూప్ టోక్యోలో ప్రాంతీయ కార్యాలయంతో పాటు సాఫ్ట్‌వేర్, ఇంజనీరింగ్, స్కిల్డ్ వర్కర్ రంగాలలో అంతర్జాతీయ నియామకాలు చేపడుతుంది. రాజ్ గ్రూప్ జపాన్‌లో పేరొందిన నర్సింగ్ కేర్ సంస్థ త్సుకుయి కార్పొరేషన్ లిమిటెడ్ భాగస్వామ్యంతో గతంలో టామ్ కామ్ తో కలిసి పని చేసింది. కొత్త ఒప్పందంతో హెల్త్ కేర్ రంగంలో పాటు ఇతర రంగాల్లోనే సహకారం విస్తరించనుంది. ఈ రెండు జపనీస్ సంస్థలు రాబోయే ఒకటి నుండి రెండు సంవత్సరాలలో సుమారు 500 ఉద్యోగ అవకాశాలను అందించనున్నాయి. హెల్త్ కేర్, నర్సింగ్ రంగంలో 200 ఉద్యోగాలు, ఇంజనీరింగ్ రంగంలో (ఆటోమోటివ్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) 100 ఉద్యోగాలు, హాస్పిటాలిటీ రంగంలో 100 ఉద్యోగాలు, మరియు నిర్మాణ రంగంలో (సివిల్ ఇంజనీరింగ్, భవన నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామగ్రి నిర్వహణ మరియు నిర్వహణ) 100 ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి. యువతకు నైపుణ్యాల శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాలకు ఈ ఒప్పందాలు అద్దం పట్టాయి.

# ఇంధనశక్తి, వాణిజ్య, రక్షణ రంగాల్లో సహకారం విస్తరణపై దృష్టి

- సౌదీయువరాజుతో చర్చల అనంతరం పలు ఒప్పందాలపై సంతకాలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 19

ఇంధన శక్తి, వాణిజ్యం, రక్షణ సహా పలు కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారం విస్తరణపై దృష్టితో ప్రధాని నరేంద్ర మోడీ వచ్చే మంగళవారం (22) నుంచి రెండు రోజుల పాటు సౌదీ అరేబియాలో పర్యటించనున్నారు. ప్రధాని మోడీ, సౌదీ యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ అల్ సౌద్‌తోచర్చల అనంతరం ఉభయ పక్షాలు పలు ఒప్పందాలపై సంతకాలు చేయనున్నాయి. రెండు దేశాల మధ్య ఇప్పటికే బలంగా ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం వృద్ధికి ఈ పర్యటన అవకాశం కల్పిస్తుందని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రి మీడియాసమావేశంలో తెలియజేశారు. భారత సౌదీ అరేబియా ఇంధనశక్తి సహకారానికి వ్యూహాత్మక కోణంఇచ్చేందుకు కృషి జరుగుతుందని మిశ్రి చెప్పారు.



## జె ఈ ఈ లో మెరిసిన

# ఎస్సి గురుకుల విద్యార్థులు

- అడ్వాన్స్ కు అర్హత పొందిన 525 మంది
- గురుకుల చరిత్రలోనే కొత్త రికార్డు నెలకొల్పిన విద్యార్థులు

హైదరాబాద్ : కార్పొరేట్ సంస్థల విద్యార్థుల కంటే తామేమీ తక్కువ కాదని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ విద్యార్థులు నిరూపించారు . జేఈఈ మెయిన్స్ 2025 లో గురుకులలకు చెందిన 525 మంది విద్యార్థులు 61 పర్సెంటైల్ కంటే అధికంగా మార్కులు సాధించి జె ఈ ఈ మెయిన్స్ లో అర్హత సాధించారు. ఈ ఫలితాలు గురుకుల సంస్థ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా సాధించడం ఒక సువర్ణ అధ్యాయమని గురుకులాల కార్యదర్శి డా .అలగు వర్షిణి గారు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ప్రైవేటు కోచింగ్ సంస్థలకు ధీటుగా తమ విద్యార్థులకు జేఈఈ శిక్షణ ఇస్తున్నామని డా . అలగు వర్షిణి గారు తెలిపారు. జె ఈ ఈ 2025 మెయిన్స్ లో ( జనవరి , ఏప్రిల్ లో ) రెండు విడతల్లో జరిగిన పరీక్షల్లో అత్యధిక పర్సెంటైల్ సాధించిన విద్యార్థుల సంఖ్య ఈ విధంగా వుంది .

1 ) 90 ఆ పై పర్సెంటైల్ సాధించిన విద్యార్థులు : 40

2 ) 80 ఆ పై పర్సెంటైల్ సాధించిన విద్యార్థులు : 164

గౌలిదొడ్డి బాలుర కళాశాలకు చెందిన ఆర్. మణి దీప్ 99 .03 మరియు కె .చరణ్ తేజ్ 98 .30 , రామ్ చరణ్ తేజ 98 .08 , అలాగే బాలికల కళాశాల విద్యార్థినిలు బి. తేజస్విని 98 .27 , కె .కీర్తన 96 .71 అలాగే షేక్ పేట గురుకుల కు చెందిన టి. అఫ్రయాం 97 .87 , నల్గొండ జిల్లా జివి గూడెం కళాశాలకు చెందిన కె . కీర్తన 96 .71 పర్సెంటైల్ లను సాధించి ముందంజలో వున్నారు. విద్యార్థులు సాధించిన విజయంతో పేదరికం అడ్డుగోడ కాదని ఆత్మవిశ్వాసంతో గురుకుల విద్యార్థులు నిరూపించారు. ర్యాంకులు సాధించిన వారిలో నిరుపేద దళిత, రోజు కూలి , పారిశుధ్య కార్మికులు , దినసరి కూలీలకు చెందిన ...పిల్లలే ఉండడం మరో విశేషం. ఈ సందర్భంగా విజయాలు సాధించిన విద్యార్థులను , వారి తల్లిదండ్రులను , అందుకు కృషి చేసిన సిబ్బందిని , సీఎం రేవంత్?రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఎస్సీడీడీ ప్రిన్సిపాల్?సెక్రటరీ ఎన్?శ్రీధర్, గురుకులాల కార్యదర్శి డాక్టర్?అలుగు వర్షిణి ప్రత్యేకంగా అభినందించారు. అయితే, గురుకుల ప్రతిభ కేంద్రంలో విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి సంస్థ తీసుకున్న సాహసోపేత నిర్ణయాలతో మంచి ఫలితాలు సాధించడం జరిగిందని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల విద్యాలయాల సంస్థ కార్యదర్శి గారు తెలిపారు . ముఖ్యంగా అనుభవజ్ఞులైన ప్రధానాచార్యులను, నిష్ణాతులైన బోధనా సిబ్బందిని నియమించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. అలాగే, మైక్రో షెడ్యూల్?ని పటిష్టంగా అమలు పర్చడం, నిరంతర మూల్యాకనం , ఎప్పటికప్పుడు సందేహాలను నివృత్తి చేయడం , లక్ష్యానికి అనుగుణంగా నిరంతరం పర్యవేక్షణతోపాటు వారాంతపు, మాక్?పరీక్షలు నిర్వహించడం, ఇందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు పరచడం అలాగే ప్రతి విద్యార్థికి అనుగుణంగా కౌన్సిలింగ్ ఇవ్వడం , జె ఈ ఈ మెయిన్స్ పరీక్షలకు ముందు ప్రత్యేక ఆన్లైన్ తరగతులను నిర్వహించి గత ఏడాది ప్రశ్న పత్రాలను వివరించడం , మానసిక ఒత్తిడిని తగ్గించి వారు చదువుపై దృష్టిసారించే విదంగా తగిన తర్ఫీదు ఇవ్వడం మూలాన ఈ ఫలితాలు సాదించేందుకు దోహదపడిందని కార్యదర్శి గారు పేర్కొన్నారు. మే 18 , 2025 న నిర్వహించనున్న JEE అడ్వాన్స్ పరీక్షలో పైన పేర్కొన్న విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి IIT లో సీట్లు సాధించే విధంగా ప్రత్యేక కోచింగ్ క్యాంపు లను నిర్వహిస్తూ అత్యధిక సంఖ్యలో విద్యార్థులుఅర్హత పొందేవిధంగా కార్యాచరణ ప్రణాళికను అమలు పరుస్తున్నామని కార్యదర్శి గారు పేర్కొన్నారు.



# విద్యార్థుల అభిప్రాయాలు వారి సొంత మాటల్లో ....

1 ) నా పేరు చరణ్ తేజ్ నేను సీనియర్ ఎంపీసీ లో చదువుతున్నాను. నేను గురుకుల గౌల్దొడ్డి బాలుర కళాశాలలో చదువుతున్నాను. నాకు 2025 జేఈఈ మెయిన్స్ పరీక్షలో 98.295పర్సంటైల్ వచ్చింది. మా నాన్న పేరు కేశవ రావు, మా నాన్న వ్యవసాయం చేస్తాడు. మా నాన్న ఎప్పుడు నన్ను చదువుకోమని ప్రోత్సహించేవాడు. ఆ ప్రోత్సాహంతోనే నాకు గౌలిదొడ్డిలో సీట్ వచ్చింది. నేను గౌలిదొడ్డికి వచ్చాక ఇక్కడి ఫ్యాకల్టీ గురించి తెలిసింది. సెక్రటరీ మేడం మాకు ఇచ్చిన మైక్రో షెడ్యూల్ వల్ల మాకు చాలా లాభం జరిగింది. అలాగే OSD సార్ గారు మరియు ప్రిన్సిపాల్ సార్ గారు మా తప్పుల్ని చక్కదిద్దేవారు. ఇంకా మా ఫ్యాకల్టీ ఎప్పుడు మాకు 24/7 మాకు డౌట్లు తీర్చడానికి అందుబాటులో ఉండేవాళ్ళు. నా దృష్టిలో జేఈఈ మెయిన్స్ పరీక్షలో ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలంటే కాన్సెప్ట్స్ తో పాటు స్పీడు మరియు అక్యూరెసి మెయింటైన్ చేయాలి మరియు ప్రాబ్లమ్స్ ఎక్కువ ప్రాక్టీస్ చేయాలి. ప్రీవియస్ ఇయర్ ప్రశ్నలు ఎక్కువ ప్రాక్టీస్ చేయాలి. ఎక్కువ డిఫరెంట్ ప్రాబ్లమ్స్ చేయాలి. ఇంకా మోడల్ పేపర్స్ పునశ్చరణ చేయాలి. మాకు సహకరించిన అధ్యాపకులకు , కార్యదర్శి మేడం కు ధన్యవాదాలు



K CHARAN TEJ
98.2954
Rank:6935

2 ) నా పేరు శ్రీనివాస్ నేను సీనియర్ ఎంపీసీ లో చదువుతున్నాను. నేను గురుకుల గౌల్దొడ్డి బాలుర కళాశాలలో చదువుతున్నాను. నాకు 2025 జేఈఈ మెయిన్స్ పరీక్షలో 96.88 పర్సంటైల్ వచ్చింది. మా నాన్న ఎప్పుడు నన్ను చదువుకోమని ప్రోత్సహించేవాడు. ఆ ప్రోత్సాహంతోనే నాకు గౌలిదొడ్డిలో సీట్ వచ్చింది. నేను గౌలిదొడ్డి వచ్చాక ఇక్కడ ఫ్యాకల్టీ గురించి తెలిసింది. సెక్రటరీ మేడం మాకు ఇచ్చిన మైక్రో షెడ్యూల్ వల్ల మాకు చాలా లాభం జరిగింది. అలాగే OSD సార్ గారు మరియు ప్రిన్సిపాల్ సార్ గారు అప్పుడప్పుడు వచ్చి మా తప్పుల్ని చక్కదిద్దేవారు మరియు సూచనలు ఇచ్చేవారు. మాకు డౌట్లు తీర్చడానికి ఉండేవాళ్ళు.

నా దృష్టిలో జేఈఈ మెయిన్స్ పరీక్షలో ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలంటే కాన్సెప్ట్స్ తోపాటు స్పీడు మరియు అక్యూరెసి మైంటైన్ చేయాలి మరియు ప్రీవియస్ ఇయర్ ప్రశ్నలు ఎక్కువ ప్రాక్టీస్ చేయాలి. ఎక్కువ డిఫరెంట్ ప్రాబ్లమ్స్ చేయాలి ఇంకా మోడల్ పేపర్స్ చేయాలి.



P A V SRINIVAS
96.8822
Rank: 1454

3 ) నా పేరు రామ్ చరణ్ నేను సీనియర్ ఎంపీసీ లో చదువుతున్నాను. నేను గురుకుల గౌల్దొడ్డి కళాశాలలో చదువుతున్నాను. నాకు 2025 జేఈఈ మెయిన్స్ పరీక్షలో 98.08పర్సంటైల్ వచ్చింది. మా నాన్న పేరు తిరుమలేశ్ మా నాన్న వ్యవసాయం చేస్తాడు. ఆమ్మ నాన్నల ప్రోత్సాహంతోనే గౌలిదొడ్డిలో సీట్ వచ్చింది, నాకు గౌలిదొడ్డి వచ్చాక ఇక్కడ ఫ్యాకల్టీ గురించి తెలిసింది , సెక్రటరీ మేడం మాకు ఇచ్చిన మైక్రో షెడ్యూల్ వల్ల మాకు చాలా లాభం జరిగింది, అలాగే OSD సార్ గారు మరియు ప్రిన్సిపాల్ సార్ గారు వచ్చి మా తప్పుల్ని చక్కదిద్దేవారు ఇంకా మా ఫ్యాకల్టీ ఎప్పుడు మాకు 24/7 డౌట్లు తీర్చడానికి ఉండేవాళ్ళు నా దృష్టిలో జేఈఈ మెయిన్స్ పరీక్షలో ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలంటే కాన్సెప్ట్స్ బాగా నేర్చుకోవాలి ప్రాబ్లమ్స్ ఎక్కువ ప్రాక్టీస్ చేయాలి .



4 ) నా పేరు . మణిదీప్. నేను సీనియర్ ఎంపీసీ లో చదువుతున్నాను. నేను గురుకుల గౌల్దొడ్డిక కళాశాలలో చదువుతున్నాను. నాకు 2025 జేఈఈ మెయిన్స్ పరీక్షలో 99.03 పర్సంటైల్ వచ్చింది. మా నాన్న పేరు నాగరాజు వ్యవసాయం చేస్తాడు. భూమి ఉన్నప్పటికీ మా నాన్న ఎప్పుడు నన్ను చదువుకోమని ప్రోత్సహించేవాడు ఆ ప్రోత్సాహంతోనే నాకు గౌలిదొడ్డిలో సీట్ వచ్చింది . గౌలిదొడ్డి వచ్చాక ఇక్కడ ఫ్యాకలీ గురించి తెలిసింది . సెక్రటరీ మేడం మాకు ఇచ్చిన మైక్రో షెడ్యూల్ వల్ల మాకు చాలా లాభం జరిగింది నా దృష్టిలో జేఈఈ మెయిన్స్ పరీక్షలో ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలంటే ఎక్కువ డిఫరెంట్ ప్రాబ్లమ్స్ చేయాలి ఇంకా మోడల్ పేపర్స్ మాక్ టెస్టులు రాయాలి.




R MANIDEEP
99.03144
Rank: 3597

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను తనిఖీ

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ ఈరోజు అనగా ఏప్రిల్ 19, 2025న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ భరేష్ కుమార్ జైన్ మరియు ఇతర సీనియర్ రైల్వే అధికారులు కూడా ఉన్నారు.సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివృద్ధి పనులపై ఆయన వివరణాత్మక సమీక్ష నిర్వహించారు. రైల్వే స్టేషన్‌కు ఇరువైపులా (అంటే ప్లాట్‌ఫామ్ నంబర్ 1 & నంబర్ 10 వైపు) పునరభివృద్ధి పనుల పురోగతిని ఆయన పరిశీలించారు మరియు ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడానికి పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. జనరల్ మేనేజర్ స్టేషన్‌లోని ప్రయాణీకుల సౌకర్యాలను కూడా సమీక్షించారు



మరియు ప్లాట్‌ఫారమ్‌ల విస్తరణ పనులను సులభతరం చేయడానికి కొన్ని ప్లాట్‌ఫారమ్‌లను తాత్కాలికంగా మూసివేసినందున ట్రాఫిక్ రద్దీని నివారించడానికి అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాబోయే స్టేషన్ బుకింగ్, పార్కింగ్ మరియు సర్క్యులేటింగ్ ప్రాంతాలలో కొనసాగుతున్న పనులను కూడా ఆయన పరిశీలించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులను, అత్యున్నత ప్రమాణాల భద్రతను కొనసాగిస్తూ ప్రయాణీకుల సజావుగా రాకపోకలను నిర్ధారించడానికి సికింద్రాబాద్ డివిజన్ అధికారులు చేపట్టిన సమగ్ర చర్యలను జనరల్ మేనేజర్ వివరణాత్మకంగా సమీక్షించారు.గణనీయమైన మౌలిక సదుపాయాల మార్పులతో కూడిన పునరాభివృద్ధి పనుల దృష్ట్యా సమర్థవంతమైన జనసమూహ నిర్వహణ, భద్రతా వ్యవస్థ లో మెరుగుదలలు మరియు ప్రయాణీకుల సహాయ చొరవలు అవసరమని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రయాణీకులకు ఇబ్బంది లేని ప్రయాణాన్ని సులభతరం చేయడానికి సరైన సంకేతాల ఏర్పాటుతో సహా అనేక కీలక చర్యల అమలును ఆయన పరిశీలించారు.

## బీఆర్ ఎస్ రజతోత్సవ సభ విద్యార్థి విభాగం పోస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్ :ఏప్రిల్ 27న జరగబోయే భారత రాష్ట్ర సమితి (బీఆర్ ఎస్) రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ, హైదరాబాదులోని తెలంగాణ భవన్‌లో బీఆర్ ఎస్‌వీ ఆధ్వర్యంలో "హలో విద్యార్థి చలో వరంగల్" పోస్టర్ ను ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ గారు, బీఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ రావుల



చంద్రశేఖర్ రెడ్డి విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగబాలు గారి చేతుల మీదుగా అశ్వంత్ కుమార్ పోస్టర్ ఆవిష్కరించారు.

# సంపాదకీయం

## సమాఖ్య రక్షణకై చారిత్రాత్మక తీర్పు

సుప్రీంకోర్టు దేశ సమాఖ్య సూత్రాలను పరిరక్షించే విధంగా నిజమైన ఒక చారిత్రాత్మక తీర్పునిచ్చింది. రాష్ట్ర శాసనసభ సంకల్పాన్ని వమ్ము చేసే విధంగా ఒక గవర్నర్ తీసుకునే చర్య ఏదైనా రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది. న్యాయమూర్తులు జస్టిస్ జె.బి.పర్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెలువరించిన 414 పేజీల తీర్పు చాలా ధైర్యవంతమైంది. తమిళనాడు శాసనసభ ఆమోదించిన బిల్లులను తొక్కిపట్టిన గవర్నర్ ఆర్యన్ రవి రాజ్యాంగ పదవి దుర్వినియోగాన్ని తప్పు పట్టింది. 1994లో ఎస్.ఆర్.బొమ్మై కేసులో 9 మంది సభ్యుల ధర్మాసనం ఇచ్చిన మైలురాయి వంటి తీర్పుల తరహాలోకి చెందే తీర్పు ఇది. రాష్ట్ర ప్రభుత్వాలను తొలగించటం కోసం 356వ అధికరణాన్ని నిరంకుశంగా ఉపయోగించే పద్ధతికి ఆ తీర్పు స్వస్తి పలికింది. ఆ విషయంలో కూడా గవర్నర్ల నివేదికను సాకుగా తీసుకుని ఈ నిరంకుశ అధికరణాన్ని దుర్వినియోగ పరచటం జరుగుతుండేది. అప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వం 356 అధికరణంతో రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించడంగా మారింది. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులకు అనుమతినివ్వకుండా నిరవధికంగా తొక్కిపడుతున్న గవర్నర్ చర్యకు వ్యతిరేకంగా తమిళనాడు ప్రభుత్వం ఈ కేసులో సుప్రీంకోర్టుకు వెళ్ళింది. రాజ్యాంగంలోని 24వ అధికరణానికి అనుగుణంగా వ్యవహరించేందుకు గవర్నర్ నిరాకరించడంపై రాష్ట్ర ప్రభుత్వం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. 200 అధికరణం ప్రకారం గవర్నర్‌కు మూడు అవకాశాలు (ఆప్షన్లు) ఉంటాయి. ఒకటి అసెంబ్లీ ఆమోదించిన బిల్లుపై ఆమోద ముద్ర వేయటం. లేదా తన ప్రశ్నలతో, వ్యాఖ్యలతో బిల్లును సభకు తిప్పి పంపడం. కాదంటే ఈ బిల్లు రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘిస్తుందని భావిస్తున్నట్లయితే రాష్ట్రపతి పరిశీలన కోసం పంపించటం అన్న మూడు పద్ధతులలో ఏదో ఒకటి అనుసరించాలి. ప్రస్తుతం ఈ కేసులోనే పది బిల్లులను తమిళనాడు శాసనసభ ఆమోదించి పంపగా గవర్నర్ ఆమోద ముద్ర వేయకుండా అట్టిపెట్టుకున్నారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం గవర్నర్‌కు బిల్లులను ఆమోదించటం తప్ప మరో అవకాశం ఏదీ లేదు. అలా చేసే బదులు గవర్నర్ ఈ బిల్లులు అన్నింటిని రాష్ట్రపతి పరిశీలనకు పంపించారు. గవర్నర్ అనుసరించిన ఈ చర్య 'నిజాయితీతో కూడింది కాదని' కోర్టు తేల్చి చెప్పింది. చట్ట ప్రకారం ఆయన చర్య తప్పు అని తీర్పు చెప్పింది. కోర్టు ఇంకాస్త ముందుకు వెళ్లి ఈ పది బిల్లులకు ఆమోదం లభించినట్టే భావించాలని కూడా తీర్పులో ప్రకటించింది. రాజ్యాంగం 200 అధికరణంలోని వివిధ నిబంధనల ప్రకారం గవర్నర్ నిర్ణయం తీసుకోవడానికి పాటించవలసిన కాల వ్యవధిని కూడా నిర్దేశించింది. ఒక బిల్లుకు ఆమోద ముద్ర వేయడం లేదా శాసన సభకు తిప్పి పంపడం అన్నది మూడు మాసాలలోగా జరగాలని కాలవ్యవధి ప్రకటించింది. అలా తిప్పి పంపిన బిల్లును గనుక శాసనసభ మళ్లీ ఆమోదించి గవర్నర్‌కు వెనక్కు పంపితే ఆమోద ముద్ర వేయవలసి ఉంటుంది. గవర్నర్ ఒక నిర్ణయం తీసుకునే విషయమై రాజ్యాంగం లోని అస్పష్టతను ఈ ఆదేశాల ద్వారా సుప్రీంకోర్టు భర్తీ చేసింది. రాష్ట్రపతి పరిశీలన నిమిత్తం పంపే విషయమై కూడా కోర్టు సకాలంలో సాహసోపేతమైన ఆదేశం ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం రాజకీయ లక్ష్యాలు నెరవేర్చుకోవడానికి ఉపయోగించుకునే రాజ్యాంగ సాధనాల్లో ఒకటిగా ఇప్పుడు ఈ ప్రక్రియ ఉంటుంది. గవర్నర్లు బిల్లును రాష్ట్రపతి పరిశీలన కోసం పంపించడం, తర్వాత కేంద్రం హుకుంల ప్రకారం నడుచుకోవడం దాని చేతుల్లో ఒక పనిముట్టుగా మారింది. కేరళ పోరాటం ఈ తీర్పు కేవలం తమిళనాడుకే కాకుండా అన్ని రాష్ట్రాలకు ఒక విజయం. కేరళ, కర్ణాటక, పంజాబ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులకు ఆమోద ముద్ర వేయకుండా గవర్నర్లు తొక్కి పడుతున్నారు. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఇదేవిధంగా తొక్కి పట్టిన విషయమై ఆ రాష్ట్ర ప్రభుత్వం కూడా రిట్ పిటిషన్ వేసింది. ఏప్రిల్ 8న తమిళనాడు పిటిషన్‌పై తీర్పు రాగానే కేరళ ప్రభుత్వ న్యాయవాది తమ పిటిషన్ కూడా అదే ధర్మాసనం విచారించాలని కోరారు. అయితే రాష్ట్రపతి ఏ నిర్ణయం తీసుకోకుండా అట్టిపెట్టినందున కేరళ అభ్యర్థనను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆమోదించలేదు. దాన్ని మే 13న విచారణకు నిర్ణయించారు. కేరళ గవర్నర్ ఇదేవిధమైన చర్యలకు పాల్పడ్డారు. కనుక కేరళ పిటిషన్ కూడా ఇదే ధర్మాసనం విచారించి ఉంటే మరింత బాగుండేది. కేంద్ర ప్రభుత్వం ఈ చారిత్రాత్మకమైన తీర్పుకు అనుగుణంగా కట్టుబడి వ్యవహరించాల్సి ఉంటుంది. గవర్నర్లు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించేలా పురికొల్పడం మానుకోవాలి. కేరళకు కొత్తగా వచ్చిన గవర్నర్ అప్పుడే సుప్రీంకోర్టు తీర్పును 'రాజ్యాంగ అతిక్రమణ'గా అభివర్ణించారు. ఈ విషయమై రాజ్యాంగ ధర్మాసనం వినాలనే కోర్కెలు కూడా వినిపిస్తున్నాయి. ఈ తీర్పును వమ్ము చేసేందుకు జరుగుతున్న అలాంటి ప్రయత్నాలన్నిటిని అడ్డుకోవాలి. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ విపరీత కేంద్రీకరణ దిశలో సాగుతున్న పోకడలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ఇదొక మైలురాయి వంటి తీర్పు. రాజ్యాంగ సమాఖ్య సూత్రాలను కాపాడుకోవడానికి సకల ప్రయత్నాలు జరగాల్సిందే.

# వ్యవసాయాన్ని ముంచనున్న సోలార్ ప్రాజెక్టులు!

విద్యుత్ లేని ఆధునిక సమాజాన్ని ఊహించలేము. నిత్య జీవితంలో విద్యుత్ వాడకం పెరుగుతున్నది. దానికి తగ్గట్టుగా ఉత్పత్తి పెరగాలి. శాస్త్ర విజ్ఞాన పరిశోధనల ఫలితంగా గాలి, సూర్యరశ్మి, అణుశక్తితో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. దేశంలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో 72 శాతం బొగ్గుతో తయారయ్యేది. ఇది చాలా ఖర్చుతో కూడుకోవడమే కాక, పర్యావరణాన్ని కూడా దెబ్బతీస్తుంది. అందుకే గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్నాయి. అందుకు ఎవరికీ అభ్యంతరం లేదు. అయితే ఈ గ్రీన్ ఎనర్జీ పేరుతో వ్యవసాయాన్ని బలి పెట్టడాన్ని ప్రశ్నించాలి. గ్రామీణ వ్యవస్థను తీవ్రంగా ఛిద్రం చేసే ఈ సోలార్ ఉత్పత్తి రాష్ట్రాభివృద్ధికా? కార్పొరేట్ల కోసమా? తక్కువ ఖర్చుతో ఉత్పత్తి అయ్యే గాలి, సూర్యరశ్మి విద్యుత్‌ను ప్రభుత్వం ఉత్పత్తి చేయకుండా ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడం మోడీ పాలనా కాలంలో భారీగా పెరిగింది. అదానీ, అంబానీ, టాటా, బిర్లా లాంటి అతి పెద్ద కార్పొరేట్ కంపెనీలు సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోకి వచ్చి, కేంద్ర ప్రభుత్వ అండదండలతో రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి తమకు అనుకూలంగా విధానాలను అమలు చేయించుకునే స్థితికి చేరాయి. ఆంధ్ర రాష్ట్రాన్ని తమ ప్రయోగశాలగా మార్చుకున్నాయి. రాష్ట్రంలో వెనుకబడిన రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చాటున లక్షల ఎకరాల భూములను ఈ కంపెనీలు కొనడం లేదా లీజు పద్ధతుల్లో స్వాధీనం చేసుకుంటున్నాయి. వ్యవసాయాన్ని ముంచేందుకు ఈ సోలార్ కంపెనీలు సిద్ధమవుతున్నాయి.

ప్రజల జీవితాలను ఛిద్రం చేసే కరువును కూడా 'కొందరు' ప్రేమిస్తారని చాలా సంవత్సరాల క్రితం ప్రముఖ జర్నలిస్టు పాలగుమ్మి సాయినాథ్ చెప్పారు. కరువును అవకాశంగా తీసుకుని పెద్ద ఎత్తున అవినీతికి, అక్రమాలకు పాల్పడే అధికారులు, పేదలకు ఇచ్చే బియ్యం అమ్ముకుని కార్లు, బంగ్లాలు కొనే రాజకీయ నాయకులు, కరువు పనుల పేరుతో చేయని పనులకు బిల్లులు పెట్టుకుని కొల్లగొట్టే కాంట్రాక్టర్లు కరువును ప్రేమిస్తారని ఆయన పరిశోధనాత్మకంగా విశ్లేషించారు. ప్రస్తుతం కార్పొరేట్ కంపెనీలు, ప్రభుత్వాలు కరువును ప్రేమిస్తున్నాయి. కరువు నుండి ప్రజలను కాపాడాల్సిన ప్రభుత్వాలు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా కార్పొరేట్ కంపెనీలను పెంచి పోషిస్తున్నాయి. భూముల నుండి రైతులను ఖాళీ చేయిస్తున్నాయి. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో సగటు వర్షపాతం తక్కువగా వుంటుంది. అందువల్ల వేడి ఎక్కువగా వుంటుంది. సంవత్సరంలో సుమారు 324 రోజులు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఈ ప్రాంతంలో వుంది. ఇక్కడి పగటి వేడి, రాత్రి, పగలు వీచే గాలులు విండ్ మిల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అత్యంత అనుకూలంగా వున్నాయి. అందువల్ల సోలార్, గాలిమరల విద్యుత్ ఉత్పత్తి గత పది సంవత్సరాల్లో ఈ జిల్లాల్లో భారీగా పెరిగింది. అనంతపురం జిల్లాలో 2022–23 నాటికి డిస్కమ్ (డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్) పరిధిలో 3,755.26 మెగావాట్ల సోలార్ విద్యుత్, 3,693.55 మెగావాట్ల గాలిమరల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న సోలార్ విద్యుత్‌లో 89 శాతం అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లోనే తయారవుతుంది. అనంతపురం జిల్లాలో 43 శాతం, కర్నూలు 28, కడప 18 శాతం సోలార్ ఉత్పత్తి అవుతుంది. నీటి పంపింగ్ ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఐదు హైడ్రో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను కూడా ఉమ్మడి అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లోనే ఏర్పాటు చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం, ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం జరిపిన అన్ని మంత్రివర్గ సమావేశాలు ఈ ప్రాంత భూములను సోలార్, విండ్ మిల్ కంపెనీలకు కేటాయించా యంటే కరువును వారు ఎంతగా ప్రేమిస్తున్నారో తెలుస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న సోలార్, గాలిమరల విద్యుత్ ప్రాజెక్టులు కాకుండా అదనంగా మరో 38 గిగావాట్ల విద్యుత్‌ను సోలార్ ద్వారా ఉత్పత్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఒక గిగావాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కావాలంటే 5 వేల ఎకరాలు కావాలి. అంటే 38 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి 1,90,000 ఎకరాలు భూమి కావాలి. ఇందుకోసం కర్నూలు జిల్లాలో 31,450 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 29,983, కర్నూలు జిల్లాలో 29,549, ప్రకాశం జిల్లాలో 9,630 ఎకరాలు మొత్తం 1,00,612 ఎకరాల సర్వే పూర్తి చేశారు. ఇందులో అదానీ కంపెనీకి 75,000 ఎకరాలు, అంబానీ కంపెనీకి 46,555 ఎకరాల భూమిని ఇవ్వనున్నారు. ఇది కాకుండా అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో 10 వేలు, కళ్యాణదుర్గంలో 15 వేలు, పుట్టపర్తిలో 15 వేలు, రాప్తాడులో 5 వేల ఎకరాలు సేకరించనున్నారు. ఈ రకంగా భూములు సేకరించడాన్ని ప్రతిపక్షంలో వున్నప్పుడు విమర్శించిన తెలుగుదేశం ప్రస్తుతం అదే ఒప్పందాలను కొనసాగిస్తూ భూ సేకరణకు సిద్ధపడింది.

సోలార్ కంపెనీలు ప్రారంభ రోజుల్లో భూములను కొనుగోలు చేసి విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేవారు. భూముల ధరలు పెరగడంతో పాటు కంపెనీలు కావాలనుకున్నంత భూమి ఒకే చోట సమీకరించుకోవడం కంపెనీలకు కష్టమైంది. దీంతో లీజు ఒప్పందాలు అని కంపెనీలు, ప్రభుత్వాలు కలిసి కొత్త అవతారం ఎత్తాయి. రెవిన్యూ శాఖ మరియు ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి (న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ద్వారా ప్రభుత్వం ఈ కంపెనీలకు సంపూర్ణంగా తోడ్పడుతున్నది. పంటలు పండకపోవడం, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో ఇప్పటికే కరువు జిల్లాల రైతులు వ్యవసాయం మీద విశ్వాసాన్ని కోల్పోయారు. నిరాశ, నిస్పృహలతో ఈ సోలార్ కంపెనీలకు లీజుకు ఇవ్వడానికి పోటీలు పడుతున్నారు. రైతులకు సాగునీరు ఇచ్చే అవసరం, పంట నష్టపరిహారాలు ఇవ్వాల్సిన అవసరం, గిట్టుబాటు ధరలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు లేకుండా పోతుంది. అందుకే పాలకులు వ్యవసాయ వినాశకరమైన ఈ విధానాన్ని పెంచిపోషిస్తున్నారు. ఎకరాకు రూ.30 వేలు లీజు, 30 సంవత్సరాల వరకు అని కంపెనీలు ఒప్పందాలు చేసుకుంటున్నాయి. అధికార పార్టీల ఎం.ఎల్.ఏ లు, ఎంపీలు, స్థానిక పలుకుబడి కలిగిన నాయకులు రైతులను మభ్యపెడుతూ భూములు లీజుకు ఇచ్చేటట్లు ఒప్పిస్తున్నారు. రైతుల్లో వున్న సందేహాలు తీర్చకుండానే పెద్ద రైతులు భూములు ఇచ్చారని చెబుతూ మానసిక ఒత్తిళ్ళను పెంచి ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఈ లీజు ఒప్పంద పత్రాలు ఇంగ్లీషులో వుండడమే కాక, కనీసం 20–30 పేజీలు వుంటున్నాయి. ఇందులో వారు ఏం రాసుకున్నారో రైతులకు తెలిసే అవకాశం తక్కువ. కంపెనీలు రైతులతో చేసుకుంటున్న ఈ ఒప్పందాల్లో ప్రభుత్వ బాధ్యత ఏమిటో స్పష్టంగా లేకపోవడం అనేక సందేహాలను కలిగిస్తుంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి లీజు మొత్తాన్ని పెంచుతామని కంపెనీలు అంటున్నాయి. ఒకవేళ లీజు మొత్తం సకాలంలో ఇవ్వకపోయినా, పెంచకపోయినా కోర్టుకు వెళ్లవచ్చు అని ఈ పత్రాల్లో రాశారు. కంపెనీ కేంద్ర కార్యాలయం ఎక్కడ వుంటే ఆ ప్రాంత కోర్టులో కేసు వేసుకోవాలని ఇందులో వుంది. ఉదాహరణకు అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలంలో లీజు ఒప్పందం చేసుకున్న 'అక్మే (ఎ.సి.ఎం.ఇ) ఉర్జా ఒన్' అనే కంపెనీ కేంద్ర కార్యాలయం హర్యానాలోని గుర్గావ్‌లో వుంది. ఈ కంపెనీపై వివాదం వస్తే సాధారణ రైతు అక్కడికి వెళ్లి కేసు వేయాల్సి వుంటుంది. ఇది ఆచరణ సాధ్యమేనా? లీజుకు ఇచ్చిన రైతు ఆ భూమిని అమ్మినా లేదా వాటాలుగా పంచుకున్నా కొన్నవారు లేదా వాటాదారులు భూమిని స్వాధీనం చేసుకోవడానికి వీలులేదు. కొత్త భూ యజమాని కూడా పాత ఒప్పందానికే కట్టుబడి వుండాలి. వందల మంది రైతుల నుండి తీసుకున్న వేల ఎకరాల భూమిని కంపెనీలు పూర్తిగా చదును చేస్తాయి. హద్దులు చెదిరిపోతాయి. 30 సంవత్సరాల తర్వాత ఎవరి భూమి ఎక్కడుందో గుర్తు పట్టడం అసాధ్యమవుతుంది. 30 సంవత్సరాలు భూమికి దూరమైన వ్యవసాయదారులు తిరిగి వ్యవసాయం చేయడం సాధ్యం కాదు. కావున తమ భూములను కంపెనీలకు అమ్మడం అనివార్యంగా మారుతుంది. ఈ రకంగా వెనుకబడిన జిల్లాల్లోని లక్షల ఎకరాల భూమి ఇలా కొన్ని కంపెనీల చేతుల్లోకి వెళ్ళి లక్షలాది రైతులు నిరాశ్రయులుగా మారతారు. గ్రామీణ వ్యవస్థ ధ్వంసం అవుతుంది. పైనుండి నీటిని యంత్రాల మీదకు వేగంగా పడేటట్టు చేసి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం పాత పద్ధతి. కొత్త సాంకేతికతను ఉపయోగించి కింద నుండి పైకి నీటిని కొట్టేలా వేగంతో విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం ఈ హైడ్రో విద్యుత్ ఉత్పత్తి పద్ధతి. దీని కోసం నీరు కావాలి. కరువు జిల్లాల్లో నీటి వనరులే తక్కువ. ఉన్న కొద్దిపాటి నీటి వనరుల నుండి హైడ్రో విద్యుత్ కంపెనీలకు నీటిని కేటాయిస్తున్నారు. తీవ్ర కరువు వున్న శ్రీసత్యసాయి జిల్లాలో చిత్రావతి నది నుండి అదానీ హైడ్రో కంపెనీకి ఒక టి.ఎం.సి నీటిని కేటాయించారు. అనంతపురం జిల్లా శింగనమల చెరువుకు హంద్రీ నీవా కాలువ నుండి ఒక టి.ఎం.సి నీటిని గత ప్రభుత్వం కేటాయించింది. ఇది తమ ఘనత అని వైసిపి, టిడిపి పోటీలు పడి ప్రచారం చేసుకున్నాయి. అయితే కేటాయించిన ఈ ఒక్క టి.ఎం.సి నీటిని అక్కడ నిర్మిస్తున్న హైడ్రో ప్రాజెక్టుకు కేటాయించారు. ప్రతి సంవత్సరం తప్పనిసరిగా ఈ హైడ్రో కంపెనీలకు నీటిని ఇస్తామని ప్రభుత్వాలు ఒప్పందాలు చేసుకున్నాయి. అంటే రైతుల భూములను, గ్రామ చెరువులను ఎండబెట్టి అయినా ఈ కంపెనీకి నీరు ఇస్తారు.

# తెలుగు చిత్రసీమలో ప్రథమ నేపథ్య గాయకుడు

"శ్రీ హనుమాన్ గురుదేవులు నా యెద పలికిన సీతా రామ కథ....నే పలికెద సీతా రామ కథ"... ఎమ్మెస్ రామారావు సుమధుర కంఠం నుండి జాలువారిన సుందరాకాండ వినని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. హనుమాన్ జయంతి, శ్రీ రామ నవమి నేపథ్యంలో, హనుమాన్ మండల దీక్షలు, రామ నవరాత్రుల సందర్భంగా ఎక్కడ విన్నా సుందరాకాండ వినిపించడం సర్వ సాధారణమే. అంతేకాక, ఆంజనేయ, రామాల యాలలో నిరంతరం మైకుల ద్వారా రామారావు గానం చేసిన సుందరా కాండ ప్రతిధ్వనించడం కద్దు. మోపర్తి సీతారామారావు అంటే ఎవరో చాలామందికి వెంటనే స్ఫురించక పోవచ్చును. కాని ఎం.ఎస్.రామారావు అనగానే తెలుగు సినిమాల తొలి నేపథ్య గాయకునిగా సంగీతాభిమానులకు, పాత తరం సినీ ప్రేక్షకులకూ ఆయన గుర్తుంటారు. సుందరదాసు' అన గానే ఆయన యావత్ తెలుగు ప్రజలందరికీ సుపరిచితులు, సుప్రసిద్ధులు. ఆయన రచించి, సంగీతం సమకూర్చి గానం చేసిన 'సుందరకాండ' గీతాలు యావ దాంధ్ర దేశంలోనూ మారు మ్రోగాయి. మారు మ్రోగుతు న్నాయి. ఇంకా మారు మ్రోగుతూనే ఉంటాయి. రామాయణంలోని మధురమైన 'సుందరకాండ' కథను, తేట తెలుగులో, మృదు మధుర మైన శైలిలో ఆయన పాడిన తీరు అసమానం, అపూర్వం, అద్వితీ యం. ఇలా మూడు విధాలుగా స్వీయ రచన గావించి, సంగీతం సమకూర్చి, స్వయంగా గానం చేసిన అసమాన ప్రతిభాశాలి ఎమ్మెస్ రామారావుకు ముందు మరొక లేరనడం అతిశయోక్తి కాదు. ఆయనకు "సుందర దాసు" అనే బిరుదు ఉంది. గేయ రూపంలో రచించి గానం చేసిన రామయణ భాగం సుందరకాండము "ఎమ్మెస్ రామారావు సుందరకాండ" గా సుప్రసిద్ధం. తులసీదాసు రచించిన హనుమాన్ చాలీసాను తెలుగులోకి అనువదించి ఆకాశవాణిలో పాడారు. ఆ రెండూ ఆయనకు మంచి గుర్తింపును, ఖ్యాతిని తెచ్చిపెట్టాయి. ఎమ్మెస్ రామారావు (మోపర్తి సీతారామారావు) 1921 మార్చి 7 న గుంటూరు జిల్లా అమృతలూరు మండలానికి చెందిన మోపర్రు గ్రామలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు మోపర్తి రంగయ్య, మంగమ్మ గార్లు సీతారామ భక్తులు. చిన్నతనం నుండే రామారావు గారు పాటలు పాడుతుండేవారు. ఆయన విద్యాభ్యాసము నిడుబ్రోలు ఉన్నత పాఠశాలలో, గుంటూరు హిందూ కళాశాలలో జరిగింది. ఇంటర్మీడియేట్ రెండవ సంవత్సరం చదువుతున్న రోజుల్లో (1941 లో) అంతర్ కళాశాలల లలిత సంగీత పోటీలో మొదటి బహుమతి గెలుచు కున్నారు. న్యాయనిర్ణేతల్లో ఒకరైన అడవి బాపిరాజు చలన చిత్ర రంగంలో ప్రవేశించమని ఆయనను చాలా ప్రోత్సహించారు. 1944 లో ప్రఖ్యాత సినీ దర్శక నిర్మాత వై.వి.రావు తన తహసీల్దార్ చిత్రంలో ఎమ్మెస్ చేత మొదటి సారిగా "ఈ రేయి నన్నొల్ల నేరవా రాజా" అనే ఎంకి పాట పాడిం చారు. ఆ చిత్రంలో కథా నాయకుని పాత్ర పోషించిన సి.హెచ్. నారాయణరావుకు పాడారు. తెలుగు చలన చిత్ర చరిత్రలో ఇది మొట్ట మొదటి నేపథ్య గానం. అలా తెలుగు చలనచిత్ర చరిత్రలో మొట్టమొదటి నేపథ్య గాయకు లుగా గుర్తింపు పొందారు. తరువాత ఎమ్మెస్ దీక్ష, ద్రోహి, మొదటిరాత్రి, పాండురంగ మహాత్యం, నా యిల్లు, సీతారామ కల్యాణము, శ్రీరామాంజనేయ యుద్ధము మొదలైన సినిమాలలో పాడారు. 1944 నుంచి 64 వరకు తెలుగు చలన చిత్రాలలో నేపథ్య గాయకునిగా మద్రాసులో నివసిం చిన ఆయన 5 సంవత్సరాల పాటు కర్ణాటక శాస్త్రీయ సంగీతం నేర్చు కున్నారు. కొన్ని పాటలు రాసి నల్లపిల్ల, తాజ్ మహల్, హంపి, కనీసం, హిమాలయాలకు రాలేనయ్యా, మొదలైన గ్రామఫోన్ రికార్డులు ఇచ్చారు. నీరాజనం చిత్రంలో "ఈ విశాల ప్రశాంత ఏకాంత సౌధములో నిదురించు జహాపనా" పాటలో ఎమ్మెస్ గొంతు వినిపించింది. 1963 సంవత్సరాంతంలో మద్రాసు వదిలి వెళ్లి, రాజమండ్రి చేరుకుని 1974వరకు అక్కడే నివసించారు. అక్కడ నవభారతి గురుకులంలో పది సంవత్సరాలు ఉద్యోగం చేసా రు. 1970 లో పెద్ద కుమారుడు బాబూరావు భారతీయ వాయుసేన ఇండియన్ ఏర్ ఫోర్స్ లో పైలట్ ఆఫీసరుగా నియమితుడైనారు. 1971లో పాకిస్థానుతో జరిగిన యుద్ధ కాలంలో అతని ఆచూకీ తెలియ లేదు. తల్లి తండ్రులిద్దరూ భయం చెంది కుమారుని క్షేమం కోసం వాయు కుమారుడైన హను మంతుని ఆరాధించడం మొదలు పెట్టారు. తర్వాత కొంత కాలానికి అబ్బాయి క్షేమంగా ఇల్లు చేరడంతో శ్రీ హనుమానుడే వారి ఇష్ట దైవమై నాడు. ఆయన హనుమాన్ చాలీసా, సుందరకాండ వ్రాయ డానికి అదే ప్రేరణ. 1972 నుండి 74 వరకు తులసీదాసు హనుమాన్ చాలీసాను హిందీ నుంచి తెలుగు లోనికి అనువదించారు, తన పేరుతో అవినాభావ సంబంధ మేర్పడ్డ సుందరకాండ గేయ రచన చేశాడు. 1975 నుంచి హైదరాబాదులోని చిక్కడపల్లిలో నివసించారు. రామారావుకు 1977 సంవత్సరంలో సుందరదాసు అనే బిరుదాన్ని ఇచ్చారు. ఈయన ఏప్రిల్ 20, 1992న హైదరా బాదులో తుది శ్వాస విడిచారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి

ఆయన ప్రజ్ఞ అసామాన్యం. కృషి అనితర సాధ్యం. తెలుగు రచయితగా, తెలుగు సినిమా ఆర్ట్ డైరక్టరుగా, సంపాదకుడుగా, చిత్రలేఖనోపాధ్యాయుడుగా ఏ పని చేసినా అంకిత భావంతో, చిత్తశుద్ధితో, లక్ష్యంతో చేసేవారు. పగటి వేషాలు వేసినా, చిత్రాలను గీసినా, గేయాలు రాసినా, సంపాద కత్వం వహించినా, ప్రసంగాలు చేసినా, విద్యార్థులకు శిక్షణలు ఇచ్చినా, వారిలో సృజనాత్మకత పెంపొందించే కృషి సల్పినా పనిలో లీనమై చేసేవారు. తాతా రమేశ్ బాబు(1960 జనవరి 15 – 2017 ఏప్రిల్ 20) గుంటూరు జిల్లా భట్టిప్రోలు గ్రామంలో 1960 జనవరి 15 వ తేదీన బసవలింగం, బోలెం లక్ష్మీనరసమ్మ దంపతులకు జన్మించారు. ఆయన బాల్యం అంతా కృష్ణా జిల్లా లోనే గడచింది. ఉయ్యూరు, కైకలూరు, మొవ్వ, అవనిగడ్డ లలో తొమ్మిదవ తరగతి వరకూ చదువు కున్నారు. పదవ తరగతి మచిలీపట్టణం జైహింద్ హైస్కూల్ లోనూ, ఇంటర్మీడియట్, డిగ్రీలను ఆంధ్ర జాతీయ కళాశాల లోనూ చదువుకున్నారు. డిగ్రీ ఆఖరి సంవత్సరంలో వుండగా మద్రాసు సినీ పరిశ్రమకు అసిస్టెంట్ ఆర్ట్ డైరెక్టర్‌గా వెళ్ళవలసి వచ్చింది. అందువల్ల డిగ్రీ పూర్తి చేయలేక పోయారు. ఆయనకు చిన్ననాటి నుండి లలిత కళలు అన్నా, ఆటలు అన్నా చాలా ఇష్టం. అయిదారు తరగతుల్లో ఉన్నప్పు డు ఆయన ఈ బాలగేయం రాశారు. ఆ సమయంలోనే "బాల జ్యోతి"లో ఆయన గేయాలు కొన్ని అచ్చయ్యాయి. ఆ వయసులోనే బొమ్మలంటే చాలా ఇష్టం కలిగింది. వేద్దామంటే ఇంట్లో కుంచెల్లాంటివి ఏమీ ఉండేవి కావు. ఓ కర్రతో బొమ్మలు గీసేవారు. అలా చిత్రకళపై పట్టు పెంచుకున్నా ఇప్పటి వరకూ ఆధునిక పద చిత్రాలు, సూక్ష్మచిత్రాలు, 'అభినందన సందేశాల చిత్రాలు... అన్నీ కలిపి లక్షల్లో గీశారు. ఆయన పదవ తరగతి నుంచే గేయాలు రాయటం, నాటకాలు వేయటం మొదలు పెట్టారు. ఆయన రచనలు చాలా దిన, వార పత్రికలలో ప్రచురించ బడేవి. ప్రచురింపబడిన ఆయన పుస్తకాలు, అణువు పగిలింది (కవిత్వం), పిడికిలి (దీర్ఘ కవిత), తాతా రమేశ్ బాబు కథలు, విప్లవ రుతువు (కవిత్వం), తొలిగీతలు, దిద్దు బాటు (బొమ్మలాట), తయారు చేద్దాం (క్రాఫ్ట్ వర్క్), అసలు నిజాం (బొమ్మలాట), నాన్నో పులి (బొమ్మలాట), బొమ్మలాట (బొమ్మలు తయారు చేసి ఆడించటం), శుభాకాంక్షలు (అభినందన పత్రాలు), లయ (ఆకాశవాణి సమీక్షలు), నా దేశం (దీర్ఘ కవిత), తాతా రమేష్ బాబు చిత్రకళ, బాలబంధు బివి జీవిత చరిత్ర. 2005వ సంవత్సరంలో మచిలీ పట్టణం నుండి వెలువడిన 'జనప్రభ' సాహిత్యమాస పత్రికకు ఆయన సంపాదకుడిగా వ్యవహ రించారు. 2006వ సంవత్సరంలో జాతీయ తెలుగు రచయితల మహాసభలకు ముఖ్య కార్యకర్తగా సేవలను అందించటమే కాక, ఆంధ్ర ప్రదేశ్ అవతరణ స్వర్ణోత్సవాల నేపథ్యంలో యాభై ఏళ్ళ తెలుగు భాష, సంస్కృతి, సాహిత్య వికాసాల సమీక్షగా వెలువడిన నూట పన్నెండు వ్యాసాల సంకల నం 'తెలుగు పసిడి' గ్రంథానికి ఉప సంపాదకునిగా ఉన్నారు. అలాగే 2007 సంవత్సరంలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో ముఖ్య కార్యకర్తగా సేవలను అందించారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల నేపథ్యంలో వివిధ రంగాలలో తెలుగువారి అరవై ఏళ్ళ ప్రగతి సమీక్షగా వెలువడిన 213 వ్యాసాల సంకలనం 'వజ్ర భారతి ' ఉద్గ్రంథానికి సంపాదక వర్గంలో ఉన్నారు. చిన్నప్పటి నుంచే ఆయనకు నాటకాలంటే ఇష్టం. నటన మీద ఇష్టంతో టీవీ ధారావాహికలు, చలనచిత్రాల్లో నటిస్తున్నా ఆయనకు నాటకాలతో అనుబంధం వల్లే జానపద కళల మీద ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా 'పగటి వేషాలు' అంటే చాలా ఇష్టం. పగటి వేషమంటే పగలు ధరించే మారురూపం. అర్జునుడు బృహన్నలగా, వేంకటేశ్వరుడు ఎరుకల సానిగా మారురూపాలు ధరించి ప్రశంసా పాత్రులు అయినారు. చదువురాని 'గొల్లబోయ'. 'వితంతువు' తదితర వేషాలు సామాజిక చైతన్యాన్ని రగిల్చాయి. ఆయన రంగస్థలం మీద "ఫలించని వంచన" నాటికలో కథానాయికగా, "ఏక్ దిన్ కా సుల్తాన్"లో మీసాల వెంకటరత్నంగా "మనుష లొస్తున్నారు జాగ్రత్త"లో రెడ్డి గా, "క్రాంతి"లో రామారావుగా, "ది ఇన్సిడెంట్"లో బ్రాహ్మణుడుగా, "తాకట్టు"లో జ్ఞానేశ్‌గా, "కీర్తిశేషులు" నాటకంలో మురారిగా, ఆకాశవాణి, విజయవాడ కేంద్రంలో "రాంబాబు కాపరం"లో రాంబాబుగా, జాతీయ నాటకం నాదయోగిలో రామ రాయుడిగా , "అపూర్వ నరకం"లో తమిళ అయ్యరుగా, హైదరాబాద్ దూరదర్శన్‌లో "మొదటికే మోసం" బొమ్మలాటలో పప్పెట్‌గా, "సంసారం సాగరం" మెగా సీరియల్‌లో మంత్రగాడుగా, మినీ మూవీలో గంగిరెడ్డిగా, లయ సీరియల్‌లో వెంకటరావుగా, అబ్బాయి ప్రేమలో పడ్డాడు చలన చిత్రంలో గుండు అనుచరుడుగా నటించారు. ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుండి తొలి రంగుల సినిమా బొమ్మలాటనూ వివిధ భారతిలో ఇవ్వటం, పగటి వేషాలు, సామాజిక ప్రయోజనం అనే అంశం మీద మూడు వారాల ధారావాహిక ప్రసంగాలు, గుడివాడ నాటక రంగం మీద మూడు వారాల ప్రసంగాలు ఇచ్చారు. గుడివాడ పురపాలక సంఘ అడుసుమిల్లి ఉన్నత పాఠశాలలో చిత్రకళ ఉపాధ్యాయునిగా 1985 నుండి పనిచేసి, సాంకేతిక విద్యలు నేర్పిస్తూ విద్యార్థులను ఉత్సాహ పరుస్తూ నూతన దృక్పథాన్ని ప్రేరేపించారు. ఇందుకు ఆయన తన సొంత డబ్బును సమకూర్చి, స్క్రీన్ ప్రింటింగ్, ఫోటో లామినేషన్, పెయింటింగ్స్, పప్పెటరీ విద్యను బోధిస్తూ, ఒక కొత్త పద్ధతిలో బొమ్మలు వేయడం ద్వారా పిల్లలకు డబ్బు సంపాదించే మార్గాన్ని నేర్పించారు. పిల్లలతో బొమ్మలను తయారు చేసి, పప్పెట్ షోలను ఇప్పించడం స్వీయధనంతో తాతా రమేష్ బాబు ఈ కార్యక్రమాలు నిర్వహించారు. అంతర్జాతీయ సంస్థ ఆర్థిక సమతా మండలి, శ్రీకాకుళంలో .కొన్ని వందల మంది బాలబాలికలకు, అంగన్వాడి కార్యకర్తలకు, నమూనాలు తయారు చేయటం, స్క్రీన్ ప్రింటింగ్, మొదలయిన అనేక కళలలో సృజనాత్మక శిక్షణ ఇచ్చారు. అయిదు లక్షలకు పైగా అభినందన పత్రాలు, సూక్ష్మ చిత్రాలు, నీటి తైల వర్ణ చిత్రాలు చిత్రించారు. తాతా రమేశ్ బాబు వివిధ సీరియళ్లలో నటించారు. ఆడది, సంసారం–సాగరం, లయ, ఎదురీత, గంగతో రాంబాలు, అడవిపూలు, శ్రావణ సమీరాలు, మూగ మనసులు, అమ్మనా కోడలా, ప్రియమైన శత్రువు, అగ్నిపూలు, ఆకాశమంత, జాబిలమ్మ, రాములమ్మ, పాపం పద్మనాభం, ఇద్దరు అమ్మాయిలు, రాణివాసం, మనసు–మమత, అలక నంద, ఇది ఒక ప్రేమకథ, రియల్ డిటెక్టివ్స్, తాళికట్టు శుభవేళ, ఆడువారి మాటలకు అర్థాలు వేరులే తదితరాలతో నటించారు. ఆయన రాంబాబు కాపురం, నాదయోగి (జాతీయ నాటకం), అపూర్వ నరకం, కూటి విద్య, యశోధర, వసతిగృహం తదితర ఆలిండియా రేడియో – విజయ వాడ స్టేషను నుండి నాటకాల్లో పాల్గొన్నారు. ఆకాశవాణి, దూరదర్శన్, ఇతర టీవీ కార్యక్రమాల్లో నటుడిగా, ప్రయోక్తగా, వక్తగా పాల్గొన్న బహుముఖీన ప్రతిభా విశేషాల్ని కలిగిన రమేశ్ బాబు అనేక సత్కారాలు, సన్మానాలూ పొందారు. చిత్రకళా సంసద్ రాష్ట్ర ఉత్తమ చిత్ర పురస్కారం, యునెస్కో క్లబ్ వారి అంతర్జాతీయ సాంస్కృతిక పురస్కారం, తిలక్ విశిష్ట సాహితీ పురస్కారం, శేషేంద్రశర్మ పురస్కారం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, ఆం.ప్ర సాంస్కృతిక మండలి కృజి పురస్కారం, ఆం.ప్ర అధికార భాషా సంఘం భాషా సేవా పురస్కారం, జానపద కళామిత్ర పురస్కారం, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ పురస్కారం, విశ్వకళా మహోత్సవ పురస్కారం, తదితరాలు కాక, ఆయనకు 2015 ఉగాది పురస్కారం చిత్రలేఖనం విభాగంలో లభించింది. తాతా రమేశ్ బాబు గుడివాడలోని తన స్వగృహంలో 2017, ఏప్రిల్ 20 న మరణించారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్

జూపల్లి భాస్కరరావు



వెల్దండ ఏప్రిల్ 19 (వు దయం ప్రతినిధి) మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శనివారం వరి కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు 23 20 బి గ్రేడ్ రకానికి 23 00 ప్రకటించిందని సన్న రకానికి 500 బోనస్ కల్పిస్తున్నామని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరచుకొని లబ్ధి పొందాలని సూచించారు సింగిల్ విండో ద్వారా దీర్ఘ కాలిక, స్వల్ప కాలిక రుణాలు రైతులకు అందజేశామని రైతుల సంక్షేమానికి సహకార సంఘం ఎప్పుడు అందుబాటులో ఉంటుందని అన్నారు కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, డైరెక్టర్లు మట్ట వెంకటయ్య గౌడ్, శేఖర్, నాగులు నాయక్, రాఘవేందర్ రెడ్డి నరేష్, జంగయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, పర్వత్ రెడ్డి, పుల్లయ్య, కార్యదర్శి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, తోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి.

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య.

ఖానాపురం ఏప్రిల్18(వుదయం ప్రతినిధి): ఈనెల 27న వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ఎలుకతుర్తిలో బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రజతోత్సవ భారీ బహిరంగ సభను బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు రైతులు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి రజితోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్ను మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని బుధరావుపేట గ్రామంలోని సన్నాహక సమావేశంను గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్ కే యాకూబ్ పాషా అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాల్గొని మాట్లాడుతూ రజితోత్సవ బహిరంగ సభకు సంబంధించిన పలు విషయాలు చర్చించి ఈనెల





27న నిర్వహించే రజితోత్సవ బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేయాలని నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాసా ప్రవీణ్, నాయకులు ఎస్.కె మౌలానా, నేలమర్రి నాగరాజు, సింగ్ సుధాకర్, సోమలింగం, లతీఫ్ పాషా, పసునూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ తహసిల్దార్ భవనం ప్రారంభం



మరికల్ మండల ఏప్రిల్18(వుదయం ప్రతినిధి): కేంద్రంలో శనివారం ఆత్మకూర్ రోడ్డుకు తహసిల్దార్ భవనం మరియు ఎంపీడీవో ఆఫీస్ పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ రైతులకు అవగాహన కల్పించారు భూభారతి ఇప్పటినుండి రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏ సమస్య అయినా సులభంగా పరిశీలించుకోవచ్చని ఆమె అన్నారు ఈ కార్యక్రమానికి తాసిల్దార్ అనిల్ కుమార్ ఎంపీడీవో కొండయ్య పేట జిల్లా డిసిసి అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి ధన్వాడ పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి డైరెక్టర్ వనితమ్మ పీలేరు మాజీ సర్పంచ్ రేవంతమ్మకాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి బెల్లగుందిఈరన్న హరీష్ సూర్య ప్రకాష్ గొల్ల కృష్ణయ్య రామకృష్ణారెడ్డి రాఘవేందర్ టైసన్ జింగిడి రవి తో పటు అధిక సంఖ్యలోంపాల్గొన్నారు

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేయాలి

### రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్18(వుదయం ప్రతినిధి): రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యాసంగి 2024-25 సీజన్ ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డి. ఎస్. చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో యాసంగి వడ్ల కొనుగోలు, సన్న బియ్యం పంపిణీ, త్రాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, రాష్ట్రంలో 8 వేల 329 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయాలని, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, అధికారులు గోదాములలో ఉన్న సన్న బియ్యం నిల్వలను పరిశీలించాలని, నాణ్యత పరిశీలించాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటి ప్రాజెక్టుల నుండి తరలించడానికి మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతమ్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇండ్లస్థలాలు ఇండ్లు అందించాలి

### కార్పొరేట్ ఆసుపత్రులలో జర్నలిస్టులకు వైద్యం అందించాలి

### అక్రిడేషన్ల జారి ప్రక్రియను ప్రారంభించాలి

### టీయూడబ్ల్యూజే (హెచ్ 143) రాష్ట్ర కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ సాధ్యంలోమంత్రి పొంగులేటికి వినతి

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) జిల్లాలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, ఇండ్ల సమస్య చాలా కాలంగా పెండింగ్ లో ఉందని. వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ వారి అర్హతను గుర్తించి ప్రభుత్వపరంగా ఇ%శీ%ళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్ల ను మంజూరు చేయాలని కోరుతు శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుకు హాజరైన రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్,హెచ్-143 యూనియన్ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్, జాతీయ నాయకులు జెమిని సురేష్, ఉమా శంకర్ హౌదేకార్, మహమ్మద్ రవూఫ్, టి యు డబ్ల్యూ జే యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్ రావు, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్ ఆధ్వర్యంలో మంత్రికి వినతి పత్రం



అందించారు. అంతకుముందు మంత్రి పొంగులేటికి జర్నలిస్టులు శాలువలు పూల బొకేలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. వినతిపత్రంలో జిల్లాలోని నియోజకవర్గాలతో పాటు మండల కేంద్రాలలో ప్రభుత్వపరంగా భూములను గుర్తించడం జరిగిందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు అందించడంలో జాప్యం జరుగుతుందని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని నియోజ వర్గాలు, మండల కేంద్రాలలో ప్రభుత్వపరంగా స్థలాలను గుర్తించడం జరిగింది. మరికొన్ని ప్రాంతాలలో ఇళ్ల స్థలాలను గుర్తించాల్సి ఉందన్నారు. కాగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను అందించడంలో ప్రభుత్వానిబంధనల వల్ల జాప్యం జరుగుతుందని పేర్కొన్నారు.ఇప్పటికే జర్నలిస్టుల కోసం గుర్తించిన స్థలాలలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేయడానికి జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇవ్వాలని కోరగా మంత్రికి అందించిన వినతిపత్రం కలెక్టర్ బాదావత్ సంతోష్ కు అందించి సమస్యను పరిష్కరించాలని మంత్రి శ్రీనివాసరెడ్డి కలెక్టర్ ను ఆదేశించారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అందించాలిఅర్హులైన జర్నలిస్టులు అందరికీ హెల్త్ కార్డులు అందించాలి. అదేవిధంగా ప్రభుత్వం కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.-అక్రిడేషన్ల ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లాలిఅర్హులైన ప్రతి జర్నలిస్టు కు అక్రిడేషన్ అందించేందుకు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని మంత్రికి అందించిన వినతిపత్రంలో కోరారు. ఇప్పటికే నాలుగు పర్యాయాలు మూడు నెలల పాటు ఎక్స్ టెన్షన్ చేయడం ద్వారా ఏడాది కాలంగా అర్హులైన ఇతర జర్నలిస్టులు అక్రిడేషన్ అందక ఇబ్బందులు పడుతున్నారు. కావున అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్రిడేషన్లను జారీ చేయాలని అందుకోసం ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (హెచ్ 143), తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ ల నాయకులు రాజేష్ గౌడ్, శేఖరా చారి, అచ్చంపేట నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్, శేఖర్,తెంజు జిల్లా కార్యదర్శి సత్య నారాయణ, మొహమ్మద్ ముస్తాక్, పుల్లయ్య,నరసింహ,గోవిందు సాజిద్, బాలస్వామి,సత్యం, ఫోటో జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కపిలవాయి రాజు, ఆవుల భాస్కర్ బాబు, అహ్మదుల్లా ఖాన్, ఇర్ఫాన్ ఖాన్,సాదిక్, సురేష్, శేఖర్, బాలు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రవేశాల కోసం జాజాపూర్ బడిని సందర్శించిన విద్యార్థులు



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి)రాబోయే విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం జాజాపూర్ పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులు జాజాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించారు.విశాలమైన భవనం, ఆటల మైదానం, డిజిటల్ బోధన, ప్రయోగశాల, గ్రంథాలయంనువిద్యార్థులు స్వయంగా వీక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించుటకు అన్ని సౌకర్యాలతో జాజాపూర్ పాఠశాలను నూతన ప్రవేశాల కోసం సిద్ధం చేసినట్లు ఆమె తెలిపారు తెలిపారు.బడిలో ప్రవేశం పొందిఈ సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

షేర్నపల్లి,సింగారం,నిడుగుర్తిబసిరెడ్డిపల్లి, అప్పంపల్లి, అమ్మిరెడ్డిపల్లి, అప్పిరెడ్డిపల్లి పాఠశాలల నుండి 105 మంది విద్యార్థులు పాఠశాలను సందర్శించినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మంగళ, మధుసూదన్, భాను ప్రకాష్, లక్ష్మణ్, నిర్మల,శిరీష్ ,శ్రీదేవి ,నరసింహ, ప్రతాప్ రఘురాం రెడ్డి వెంకటేష్ పాల్గొన్నారు.

# శనేశ్వర స్వామికి శాస్త్రోక్తంగా తిల,తైలా అభిషేక పూజలు....

### పరమశివునికి రుద్రాబిషేకలు,అర్చనపూజలు

### ఈనెల 26న శని త్రయోదశి ప్రత్యేక పూజలు



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి) జిల్లా లోని

బిజినెపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో శ్రీ విశ్వ వాసు సంవత్సరం చైత్రమాసం లో శనివారం నాడు శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసం శనేశ్వర స్వామిని పూజించిన ఆరాధించిన పలితం ఉంటున్నది అనంతరం గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక రుద్రాభిషేకపూజలు,అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారుభక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేశారు.గణపతి,నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈనెల 26న శని త్రయోదశి ఉన్నందున ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈనెల 26న శనివారం నాడు శనిత్రయోదశి ఉన్నందున వడ్డేమాన్ ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు భక్తులకు ఉన్నట్టు తెలిపారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకర్, పుల్లయ్య,వీర శేఖర్, శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా పాలెం వెంకన్న దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి) జిల్లా లోని

బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలర్మెల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో చైత్రమాస శనివారం నాడు సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా జరిగినట్లు ప్రధాన అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు.ఈరోజు 36 కుటుంబాలతో సామూహికంగా వ్రతాలు చేశారని, శ్రీసత్యనారాయణ స్వామి కథ విన్న,పూజించిన,విశేష ఫలితం ఉంటుందని అన్నారు.అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించిన వారికి ఫలితం దక్కుతుందన్నారు. భక్తులకు సంకల్పించిన కోరికలు నెరవేరుతాయి అనీ అన్నారు.ప్రతిరోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు దేవాలయంలో చేయనున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం భక్తులకు పాలెం బాలాజీ అన్నదాన సత్రం నందు ఉచితంగా భోజన వసతి ఏర్పాటు చేశారుఅని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ధర్మకర్త గాడి సురేందర్, కృష్ణ గౌడ్,అర్చకులు జయంత్, శుక్లా, చక్రపాణి, ఆలయ సిబ్బంది బాబయ్య,ఆర్ శివకుమార్,భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువతిని వేధిస్తున్న యువకుడు రిమాండ్

బోథ్, ఏప్రిల్18(వుదయం ప్రతినిధి):బోథ్ పట్టణానికి చెందిన ఓ అమ్మాయిని సోషల్ మీడియా ద్వారా వేధించిన కేసులో నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తికి చెందిన అలీమ్ బేగ్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్కుమార్ తెలిపారు. అలీమ్ బేగ్ ని రిమాండ్కు తరలించామని పేర్కొన్నారు. నిందితుడిపై రెంజల్ పోలీస్ స్టేషన్లో ఇదివరకే నాలుగు కేసులు, రౌడీ షీట్ ఉన్నాయని ఎస్ఐ ప్రవీణ్కుమార్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

నారాయణఖేడ్, ఏప్రిల్18(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు ట్విన్నింగ్ కార్యక్రమం శనివారం నిర్వహించారు.

ఆయన మాట్లాడుతూ చదివే విద్యార్థులు ఉన్నత పాఠశాలలో చేర్పించాలని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మానందరెడ్డి, విట్టల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి

నడికూడ, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): నడికూడ మండలంలోని చౌటుపర్తి, నడికూడ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన గోగుల లచ్చమ్మ, వాంకె రాజేశ్వరరావు, దుప్పటి శ్రీదేవి కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం పరామర్శించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రమౌళి మాజీ సర్పంచ్ రవీందర్ రావు, కిన్నెర మణి, సంగని వేణు, సుదాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వాల్ రైటింగ్ మార్పు పై మాజీ ఎమ్మెల్యే గండ్ర అగ్రహం



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి) వాల్ రేటింగ్ మార్కుపై భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శనివారం పెయింటర్ పై అగ్రహం వ్యక్తం చేశారు రేగొండ మండలం, చెక్ పోస్ట్ దగ్గరలో గల కాల్వర్ట్ సైడ్ వాల్ పై బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సందర్భంగా రాయిస్తున్న వాల్ రైటింగ్ ను తొలగించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పేరు మీద వాల్ రైటింగ్ చేయిస్తున్న దృశ్యం కన్పించడంతో తన వాహనాన్ని ఆపి పెయింటర్ని మా వాల్ రైటింగ్ మార్పు చేస్తూ కాంగ్రెస్ పార్టీ వాల్ రైటింగ్ ఎందుకు రస్తున్నావని ప్రశ్నించి,వెంటనే మీ తప్పును సరిచేసుకోని యధావిధిగా మా రజతోత్సవ వేడుకల వాల్ రైటింగ్ చేయాలని, ఇలాంటివి మళ్ళీ జరిగితే ఉపేక్షించమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## శ్రీ లింగ శతకం పుస్తకము ఆవిష్కరణ



మరికల్ మండల ఏప్రిల్18(వుదయం ప్రతినిధి): కేంద్రంలోని డాక్టర్ కే బాలస్వామి కవి గారు రచించిన శ్రీ లింగ శతకం పుస్తక ఆవిష్కరణ నాగోల్ హైదరాబాదులో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి శ్రీశైలం జగద్గురు డాక్టర్ చంద్రశేఖర మహాసాముల చేతుల మీదుగాఆవిష్కరింపబడింది ఈ శతకం ముద్రించిన శ్రీ వాలి బసవరాజును కవిని స్వామీజీలు అభినందించారు ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆంధ్ర కర్ణాటక తెలంగాణ కవులు పాండితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

## నారాయణపేట జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్ నాయక్



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఈ చట్టం ఎంతో సులభమైన, సరళమైనదని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రం సమీపంలోని సింగారం చౌరస్తా వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి శిక్షణా కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు కు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ తో పాటు స్తానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి హాజరయ్యారు. సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ భారతి పోర్టల్ ను ప్రారంభించారని, అదే రోజు కలెక్టర్ల తో సీఎం కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి పోర్టల్ లో ఉన్న నియమ నిబంధనల గురించి వివరించారని చెప్పారు. కలెక్టర్లతో పాటు రెవిన్యూ అదనపు కలెక్టర్లు, సీనియర్ రెవిన్యూ ఉన్నతాధికారులు ఈ కొత్త చట్టం లో ఉన్న రూల్స్ గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగేలా సదస్సులు నిర్వహించాలని సీఎం ఆదేశించడం జరిగిందని కలెక్టర్ చెప్పారు. అయితే ఈ నెల 17న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలోని మద్దూరు మండలం కాజీపూర్ లో పోర్టల్ పై నిర్వహించిన రెవెన్యూ అవగాహన సదస్సు ను ప్రారంభించారని తెలిపారు. ఆ సదస్సులో మూడు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి రైతుల నుంచి అధికారులు దరఖాస్తు స్వీకరించడం జరిగిందని, ఆయా దరఖాస్తుల ను భూ భారతి పోర్టల్ లో నమోదు చేసి వారి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ధరణిలో 33 మ్యాడుల్స్ ఉన్నా ఏది దేనికోసమో తెలిసేది కాదని, కానీ ఈ కొత్త చట్టం లో సులభతరమైన, అందరికీ అర్థమయ్యేలా 11 మ్యాడుల్స్ ఉన్నాయన్నారు. చాలా సింపుల్ గా పోర్టల్ వెబ్ సైట్ చేశారన్నారు. గతంలో సాదా బైనామా ఒక్కటి కూడా చేయలేదని, కోర్టు స్టే కూడా ఉన్నదని చెప్పారు. ఇప్పుడు సీసీ ఎల్ ఏ నుంచి కోర్టు స్టే ను వెకెంట్ చేయిస్తారన్నారు. కొత్త పోర్టల్ లో సింగిల్ ఆఫీసర్ కు అధికారాలు ఇచ్చారని, భూ సమస్యలను బట్టి తహసిల్దార్, ఆర్డిఓ, రెవిన్యూ కలెక్టర్ స్థాయిలో అధికారాలు ఉన్నాయని, వారి పరిధి కంటే ఎక్కువ సమస్య ఉంటే కలెక్టర్ కు అధికారం ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. అదే విధంగా ఈ పోర్టల్ లో అప్పీలు కు ఆస్కారం కల్పించాలని, తహసిల్దార్ తీసుకున్న నిర్ణయంపై అభ్యంతరముంటే ఆర్డిఓ కు, ఆర్డీవో నిర్ణయం పై కూడా అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. సమస్య పై కోర్టును ఆశ్రయించే అవకాశమే లేదని కలెక్టర్ తెలిపారు. ఇందులో మరో ముఖ్యమైనది భుదార్ కార్డు అని, ఆధార్ కార్డు ఎలాగో ప్రతి రైతుకు తన భూమికి సంబంధించిన అన్ని వివరాలతో కూడిన భూదార్ కార్డును జారీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కొత్త చట్టం, రూల్స్ గురించి జూన్ 2 తర్వాత అన్ని గ్రామాలలో సదస్సులు నిర్వహించి అక్కడి రైతుల సమస్యల పై దరఖాస్తు స్వీకరించి, వాటి పరిష్కారానికి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. సదస్సులో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి మాట్లాడుతూ ప్రతి మండలంలో ఇలాంటి సదస్సులు ఏర్పాటు చేస్తామని, జిల్లా కలెక్టర్, తాను సదస్సుకు వస్తామన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చాలామంది రైతులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రైతుల గురించి ఆలోచించి ఈ కొత్త చట్టాన్ని తీసుకొచ్చి మళ్ళీ రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టారన్నారు. ధరణి లో సమస్యలు అన్నీ ఇన్ని కాదన్నారు. అందుకే ధరణి నీ బంగాళ ఖాతం లో కలిపి భూ భారతి చట్టాన్ని తెస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని, అదే చేసి చూపించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కొత్త చట్టంపై అందరికీ అవగాహన ఉంటే ఎవరికి వారే అధికారుల వద్దకు వెళ్లి పని చేసుకోవచ్చున్నారు. ధరణిలో సాదా బైనామా లకు అవకాశం లేకపోయిందని, నియోజకవర్గంలో వెయ్యి సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, నారాయణ పేట మండలంలోనే 200 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. చిన్న చిన్న సమస్యలు పరిష్కారం కాక రైతులు కోర్టుకు వెళ్ళా ల్సిన పరిస్థితి ఉండేది కానీ ఇప్పుడు కోర్టుకు వెళ్లకుండా రైతుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ధరణిలో ఏదైనా సమస్య పరిష్కారం కోసం దరఖాస్తు చేస్తే వెయ్యి రూపాయలు ఇవ్వాల్సి ఉండేదని, ఇప్పుడు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా. దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రైతులందరూ భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకుని గొడవలు లేకుండా సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. రైతు సంఘాల నాయకులు భూ భారతి చట్టంపై ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ఈ సదస్సులో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్, స్తానిక తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, రైతు సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సెలవులు ప్రకటించిన అధికారులను సస్పెండ్ చేయాలి






జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించకుండా నే కాళేశ్వరం ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సెలవులు ప్రకటించుకున్న ప్రిన్సిపాల్ వార్డెన్ లను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు డిమాండ్ చేస్తూ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలోని ఆశ్రమ పాఠశాలను పట్టించు కొనే నాదులు లేరు అని ఆరోపించారు కాళేశ్వరం గ్రామం జిల్లాకు చివర కావటం వల్ల జిల్లా విద్యాశాఖ అధికారులు ఎవ్వరు పర్యవేక్షణ లోపం వల్ల స్థానిక ప్రిన్సిపాల్ వార్డెన్ లు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నరూ ఆరోపించారు ఈ నెల 24 నుండి సెలవులు ఉండగా పాఠశాల ప్రిన్సిపాల్ వార్డెన్ వారం ముందు గానే సెలవులు తీసుకున్నారు అని వారు అన్నారు.

వెంటనే సంబంధిత శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నీటి సౌకర్యం కల్పించిన మంత్రికి కృతజ్ఞతలు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి) మంచినీటి సౌకర్యం కల్పించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ అన్నారం గ్రామం తాజా మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో ఎస్టి కాలనీ ప్రజలకు తాగునీటి సమస్య ఉండడంవల్ల నిధులు కేటాయించి సమస్య పరిష్కరించాలని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును సమస్య విన్నవించుకో గా వెంటనే స్పందించిన మంత్రి రెండు లక్షల 6 వేల రూపాయలను మంజూరు చేయగా బోరుతో పాటు విద్యుత్ లైన్ అమర్చి ఎస్ టి కాలనీ ప్రజలకు తాగునీరు అందే విధంగా కృషి చేశారని తెలిపారు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే ప్రజల తాగునీటి సమస్య పరిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబుకు ప్రజలతోపాటు స్థానిక నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో పెద్దపల్లి వాసికి చోటు




పెద్దపల్లి ఏప్రిల్18(వుదయం ప్రతినిధి): సంగీత వాయిద్యమైన కీబోర్డ్ లో అత్యుత్తమ ప్రతిభను కనబరచి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో బోయిని ప్రసాద్ స్థానాన్నిదక్కించుకున్నాడు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మరెన్నో ప్రపంచ రికార్డులు అందుకోవాలని పలువురు సంగీత అభిమానులు కోరారు.గత ఏడాది డిసెంబర్ 1వ తేదీన హలేల్ సంగీత పాఠశాల ద్వారా ప్రపంచ స్థాయిలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ మ్యూజిక్ ప్రదర్శన జరిగింది. ఆన్లైన్ మ్యూజిక్ ప్రదర్శనలో పాల్గొన్న 1046 మంది విద్యార్థులు గంట సమయంలో కీబోర్డు వాయించి తమ ప్రతిభను కనబరచుకొని గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం దక్కించుకోగా.. అందులో పెద్దపల్లి ప్రాంతానికి చెందిన భూం నగర్ నివాసి బోయిని ప్రసాద్ కూడా ఉన్నారు. ప్రపంచ రికార్డు నెలకొల్పిన ఈ బృందంలో వీరి ప్రతిభను గుర్తించిన వరల్డ్ రికార్డు ప్రతినిధులు ఆనంద్ రాజన్, హాలేలు మ్యూజిక్ పాఠశాల వ్యవస్థాపకులు అగస్టీన్ దండింగి ఏప్రిల్ 14 న సర్టిఫికేట్ తో పాటు మెడల్ అందించారు. ఈ ఘనత సాధించిన బోయిని ప్రసాద్ ను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు అభినందించి , భవిష్యత్తులో అత్యుత్తమ సంగీత ప్రతిభను ప్రదర్శించి, ప్రపంచ రికార్డులు మరిన్ని పొందాలని దీవించారు.గారు శ్రీ గౌరవ లాంటి పదాలు తొలగించి హెడ్లైన్ తో సహా న్యూస్ కవర్ చేయండి

# గర్భిణీలకు సకాలంలో మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలి



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి)

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా క్షేత్రస్థాయిలో ప్రతి గర్భిణీ యొక్క నమోదు మాత శిశు ఆరోగ్యం పోర్టల్ లో 12 వారాల లోపు తప్పనిసరిగా అంతర్జాలంలో నమోదు చేయాలని మాతా శిశు సంరక్షణ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఎం లక్ష్మణ్ నాయక్ అన్నారు. శనివారం నాడు జిల్లా లోని బిజినపల్లి మండల పరిధిలోని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికతనిఖీ నిర్వహించారు. ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం పొందే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. గర్భిణీలకు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించి మూత్ర రక్త పరీక్షలు తెలంగాణ డయాగ్నస్టిక్ ల్యాబ్ లో ఉచితంగా నిర్వహించి రిపోర్టులు అందజేయాలని సూచించారు. రక్తహీనత పౌష్టికాహారం పై ప్రత్యేక శ్రద్ధ ప్రతి ఆరోగ్య కార్యకర్త ఆశా కార్యకర్త ప్రతి గర్భిణీకి వ్యక్తిగతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. రికార్డు నమోదు చేయుటలో ఎలాంటి నిర్లక్ష్యం చేయొద్దని సిబ్బందికి సూచించారు. జిల్లా ఆస్పత్రిలో ప్రత్యేక శిక్షణ పొందిన వైద్యులు నర్సింగ్ సిబ్బంది ప్రతి గర్భిణికి సాధారణ ప్రసవం అయ్యే విధంగా ప్రత్యేక చర్యలు ప్రభుత్వం తీసుకున్నదని, గతంలో సిజేరియన్ అయిన వారికి ఉచితంగా సిజేరియన్ ప్రసవాలు గర్భిణీలకు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లా ఆస్పత్రిలో స్త్రీ వైద్య నిపుణులు, చిన్నపిల్లల వైద్యనిపుణులు 24 గంటలు అందుబాటులో ఉన్నారని, ప్రతి గర్భిణికి ఉన్నతమైన మెరుగైన ఆరోగ్య సేవలు పొందుటకు జిల్లా ఆసుపత్రికి 102 అంబులెన్స్ ద్వారా వారిని పరీక్షలకు పంపించాలని సూచించారు.ప్రసవం అనంతరం శిశువులకు చూయించుకొనుటకు చిన్నపిల్లల వైద్యులు కూడా అందుబాటులో ఇలా ఆస్పత్రిలో ఉన్నారని అన్నారు. మెరుగైన ఆరోగ్య సేవలు ప్రతి గర్భిణికి అందే విధంగా తప్పనిసరిగా ప్రణాళిక సిద్ధం చేయాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాలెం వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక,విస్తీర్ణ అధికారి బాదం రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21న ప్రజావాణి రద్దు



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి)నారాయణ పేట జిల్లాలో భూ భారతి కార్యక్రమలు జరుగుతున్నందున సోమవారం 21న జరిగే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. జిల్లాలోని రైతులు ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని ఆమె తెలిపారు.

# చిత్తశుద్ధి లేని ప్రజాప్రతినిధులు, నిర్లక్ష్య అధికారులు...

## : ప్రజానాయకుడు ఆకుల సతీష్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్ నుండి సుచిత్ర వెళ్లే పైప్లైన్ రోడ్లో ఫాక్స్ సాగర్ నాలా పై స్టీల్ బ్రిడ్జి నిర్మాణానికి 2021%-%22లో 56 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఎస్ అర్ డి పి ప్రాజెక్టు ద్వారా ఈ బ్రిడ్జి నిర్మిస్తామని అప్పటి బిఅర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత ఎమ్మెల్యే వివేకానంద హామీ ఇచ్చినప్పటికీ నేటికి ఒక్క మట్టి గుండు కూడా ఎత్తలేదని, వాహనదారులు తీవ్ర ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎన్నికల సమయంలో ఓట్ల కోసమే ప్రజలను మోసం చేసిన టీఆర్ఎస్ ప్రభుత్వానికి, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ విషయంలో చిత్తశుద్ధి లేదని ప్రజానాయకుడు ఆకుల సతీష్ తీవ్రంగా విమర్శించారు. నాలపై స్టీల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని అనేకమార్లు కుత్బుల్లాపూర్ సర్కిల్, జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్లో ప్రజావాణిలో ఫిర్యాదులు చేసిన అధికారులు చొరవ చూపలేదని, ఇప్పటికే నిధులు మంజూరై ఉన్న నేపథ్యంలో ఏప్రిల్ నెలలో టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి వేసవిలో పనులు ప్రారంభించాలని, ఏప్రిల్ నెలలో టెండర్లు ఖరారు చేయకపోతే మే నెల మొదటి వారంలో జిహెచ్ఎంసి కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆకుల సతీష్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, చందు, అరుణ్ రావు, శ్యామ్ కిరణ్ రెడ్డి, ఎల్ల స్వామి, తేజ తదితరులు పాల్గొన్నారు.

# తులసి రెడ్డి కాలనీలో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తాం...

## : ఎన్ఎంసి కమీషనర్ సాబెర్ అలీ.



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని కొలన్ తులసీ రెడ్డి కాలనీ పార్క్ కు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్, కాలనీ వ్యవస్థాపకులు కొలన్ శ్రీనివాసరెడ్డి విచ్చేసిన సందర్భంగా వారికి పార్క్ లో కావాల్సిన వసతులు, కాలనీలో రోడ్ల నిర్మాణం, మౌలిక వసతులు, అభివృద్ధి పనులు చేపట్టవలసిందిగా తెలిపారు.అందుకు కమీషనర్ సానుకూలంగా స్పందిస్తూ పార్క్ లో వాకింగ్ ట్రాక్ పునరుద్దరణ, వాలీబాల్ కోర్టు, బస్తీ ధవాఖానా, ఓపెన్ జిమ్ వద్ద లైటింగ్, వాష్ రూమ్స్, పార్క్ లోకి మంజీర వాటర్ కనెక్షన్, కాలనీవాసులకు అవసరమైన వసతులను త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తులసి రెడ్డి కాలనీ వాసులు గతంలో పార్క్ ను అభివృద్ధి చేయాలని, మౌలిక వసతులు కల్పించాలని తనను సంప్రదించరాని కొంత ఆలస్యం జరిగిందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాలతో కమీషనర్ సహకారంతో పనులను పూర్తి చేయిస్తామని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు.అనంతరం కాలనీ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ సిటిజన్స్, ప్రజలు, కమీషనర్ సాబెర్ అలీ, కెఎస్అర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏలూరి సత్య (నాని), కాలనీ ప్రెసిడెంట్ కోయన రామకృష్ణ, సీనియర్ సిటిజన్స్ కృష్ణారెడ్డి, దుర్గాప్రసాద్, లక్ష్మణరావు, కాలనీ అసోసియేషన్ సభ్యులు శుధీర్ వర్మ, కాకర్ల ధర్మతేజ, గోపికృష్ణ, బ్రహ్మారెడ్డి, తులసిరెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలింగ శతకం పుస్తకం ఆవిష్కరించిన కవులు



మరికల్ మండల ఏప్రిల్18(వుదయం ప్రతినిధి): కేంద్రంలోని డాక్టర్ కే బాలస్వామి శ్రీ లింగ శతకం పుస్తకాన్ని రచించారు దాని ప్రారంభోత్సవానికి నాగోల్ హైదరాబాదులో శ్రీ శ్రీ డాక్టర్ చంద్రశేఖర మహా స్వాముల ఆవిష్కరించబడింది ఈ శతకం ముద్రించిన శ్రీ వాలి బసవరాజ అందించారు ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆంధ్ర కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ కవులు గాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# క్రైస్తవ్యం మతం కాదు పుణ్య లోకానికి మార్గం



కొత్తగూడ ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి ):మండల కేంద్రంలో కార్నర్ స్టోన్ పాస్టర్స్ ఫెలోషిప్ మండల అధ్యక్షుడు పాస్టర్ పీటర్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ దైవజనులు జీఎస్ డేవిడ్ పాల్ మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రభువు సర్వమానవాళి పాపము కొరకై మరణించి తిరిగి లేచిన పుణ్యపురుషుడు ఆయన మార్గము సత్యమార్గము పుణ్య లోకానికి మార్గమై ఉన్నది గనుక ఆయన మార్గమును వివరిస్తున్న క్రైస్తవ సమాజం మతం కాదు కానీ పుణ్య లోకానికి మార్గమై ఉన్నదని ప్రతి ఒక్కరు గ్రహించాలని సూచించారు యేసు క్రీస్తు ప్రభువు ఒక కులానికో ఒక మతానికో దేవుడు కాదని సర్వ మానవాళికి ఆయన మార్గమై ఉన్నాడు ఇది తెలియని కొంతమంది ఆయనను ప్రకటిస్తున్న క్రైస్తవ సమాజంపై దాడులు దూషణ మాటలు హేళనగా మాట్లాడడం చేస్తున్నారు ఈ భారతదేశంలో ప్రతి పౌరునికి ప్రతి భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు ఆత్మగౌరవం స్వేచ్ఛ భావన చట్టాలు మతస్వేచ్ఛత కల్పించిందని ప్రతి ఒక్కరు మరిచిపోవద్దని స్నేహ భావము కలిగి ప్రతి ఒక్కరు జీవించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గౌరవఅధ్యక్షుడు డి కే న్ ఫాదర్ సి హెచ్ రవిసెక్రెటరీ ఈ అహరోనుట్రెజరర్ ఏ రూబెన్ ముఖ్య సలహాదారులు జి సత్య సీల్ ఏమోషేసీనియర్ దైవజనుడుబి రాంబాబు సంఘ సభ్యులు భక్తులు తదితరులుపాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర

దేవరకద్ర, ఏప్రిల్18(వుదయం ప్రతినిధి): మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం బస్వాపూర్, నార్లోనికుంట్లలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూనేటి అంజల్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు.

ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగాన్ని కాపాడి సత్యం అహింస భావాలను పాటిస్తూ మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఆలోచన విధానాలని ఆచరించి సమసమాజ నిర్మాణ కోసం పాటుపడాలని ప్రతిజ్ఞ చేశారు.

# కవలంపేట వెంకన్నకు విశేష పూజలు

ఆందోల్, ఏప్రిల్18(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా కంది మండలం కవలంపేట గ్రామంలో కొలువైయున్న శ్రీ పద్మావతి అలువేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో వారోత్సవ పూజలను శనివారం భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీవారి మూలమూర్తికి పంచామృతాలు, పలు రకాల పరిమళ భరిత ద్రవ్యాలు, పవిత్ర జలాలతో అభిషేకాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేవదేవుని సర్వాలంకార భరితంగా అలంకరించారు. నైవేద్య నివేదన చేసి కర్పూర హారతులతో మంగళ నీరాజనాలను సమర్పించారు.

# సేఫ్ హాండ్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## : మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్




మధిర ఏప్రిల్ 19 (వృదయం ప్రతినిధి) మధిర మండలంలోని మాటూరు ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు మేడేపల్లి శ్రీనివాసరావు చొరవతో పాఠశాల విద్యార్థులకు 40 వేల రూపాయలు విలువైన స్పోర్ట్స్ షూ, 35 వేల రూపాయల విలువైన ఫర్నిచర్ ను సేఫ్ హాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు పోతుకూచి శ్రీ కళ్యాణి చక్రవర్తి, ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ చేతులమీదుగా అందించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ వై ప్రభాకర్ మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల నుంచి సేఫ్ హాండ్స్ ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలోని నిరుపేద ప్రతిభ విద్యార్థులకు ఉపకార వేతనాలు, పాఠశాలకు కావలసిన భౌతిక వనరులను వితరణగా అందిస్తున్న సందర్భంగా మధిర మండల విద్యాశాఖ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. హైదరాబాదులో సాఫ్ట్వేర్ జాబ్ చేస్తూనే మారుమూల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేయూతనందిస్తున్న సేఫ్ హాండ్స్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దాతల ప్రోత్సాహంతో లభించిన సౌకర్యాలను ఉపయోగించుకొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు దాతలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి మాట్లాడుతూ గడచిన 4 సంవత్సరాల కాలంలో మాటూరు ఉన్నత పాఠశాలకు డ్యూయల్ డస్క్ బెంచీలు, ఫర్నిచర్, నేమ్ బోర్డు, సీసీ కెమెరాల రూపంలో సుమారు 4 లక్షల విలువైన సామాగ్రి అందించిన సేఫ్ హాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు పోతుకూచి శ్రీ కళ్యాణ చక్రవర్తి, సౌమ్య దంపతులకు, పాఠశాల ప్రాథమిక అవసరాలను వారి దృష్టి కి తీసుకొని వెళ్తూ సౌకర్యాలను పాఠశాలకు అందేలా నిరంతరం కృషి చేస్తున్న గణిత ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాసరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దీవి సాయి కృష్ణమాచార్యులు, సంక్రాంతి శ్రీనివాసరావు ,కొలగాని ప్రసాదరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, చౌడవరపు సునీత, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, షేక్ ఇబ్రహీం, బొగ్గుల శ్రీనివాస రెడ్డి, లావుడ్య రవికుమార్, ప్రసాద్, ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి అవకతోకలు లేకుండా అర్హత కలిగిన నిరుపేదలకె ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.

## మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్..



పరకాల ఏప్రిల్ 19 (వృదయం ప్రతినిధి): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం రోజున పరకాల మండల పరిధిలోని అన్ని గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులకు ఇండ్ల మంజూరు కొరకు ఎంపిక చేయడం మరియు గృహ నిర్మాణం చేపట్టడం పై యంపీడీఓ పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు విషయంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా అర్హత కలిగిన నిరుపేదలనే ఎంపిక చేయాలని ఆదేశించారు. జనాభా దామాషా ప్రకారం మొదటి విడతగా నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా యంపీడీఓ పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ గృహాల మంజూరు చేసిన వెంటనే గృహాలు నిర్మించుకుంటే బేస్మెంట్ పూర్తి కాగానే లక్ష రూపాయలు గోడలు పూర్తి కాగానే మరొక లక్ష, స్లాబ్ వేసిన వెంటనే మరొక రెండు లక్షలు మొత్తం పని పూర్తి కాగానే మరొక లక్ష రూపాయలు మొత్తం 5 లక్షలు చెల్లించడం జరుగుతుంది అని అన్నారు.

ప్రతి స్థాయిలో ఇంజనీరింగ్ సిబ్బంది జియొటాగింగ్ ఫోటో క్యాప్చర్ చేయడం జరుగుతుందని వారు అన్నారు ఇండ్ల మంజూరు విషయంలో ఎవరు కూడా మధ్యవర్తుల వద్దకు వెళ్లకూడదని ముగ్గు పోయడం నుండి పని పూర్తి అయ్యే వరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంచాయతీ కార్యదర్శి నుండి జిల్లా కలెక్టర్ వరకు పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు..

# ఈనెల 21న సయ్యద్ సదరుద్దీన్ షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు

**-21న గందోత్సవం - ఖవాలీ**
**-22 ఫాతీహా ఖాని,అన్నదానం**
**-23 న దీపారాధన,అన్నదానం**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 19 (వృదయం ప్రతినిధి) పట్టణంలోని నాగనూలు రోడ్డునగల హజ్రత్ సయ్యద్ సద్రుద్దీన్ షా ఖాద్రీ రహమతుల్లా అలే ఉర్సు ఉత్సవాలు ఈనెల 21వ తేదీన ప్రారంభమవుతాయని దర్గా ముతవల్లి షేక్ ఫహీముద్దీన్ చిష్తి ఉల్ ఖాదిరి తెలిపారు. 21వ తేదీ సోమవారం రాత్రి 8 గంటల 30 నిమిషాలకు మహబూబ్ సుభాని వీధి లోని షేక్ నిరంజన్ నివాసం నుంచి గంధం బయలుదేరి పట్టణ ప్రధాన రహదారి గుండా నాగనూలు రోడ్డుకు చేరుకొని గంధం హజరత్ సయ్యద్ షా రహమతుల్లా అలై దర్గాకు చేరుకుంటుందన్నారు. రాత్రి గంధం అనంతరం దర్గాలో చాదర్ల సమర్పణ ప్రత్యేక భక్తి కార్యక్రమాలతో పాటు ఫాతిహాలు అనంతరం ఖవ్వాలి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. దర్గా ముతవల్లి షేక్ ఫహీమొద్దీన్ చిస్తిఉల్ ఖాద్రీ ఆధ్వర్యంలో మహబుబ్ సుభాని వీధిలోని షేఖ్ నిరంజన్ నివాసం నుంచి గంధం బయలు దేరి భక్తి వచనాలు,డప్పు సాధనతో దర్గా వద్దకు గంధం చేరుకుంటుంది. అనంతరం దర్గా వద్ద ఖవ్వాలి ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు,అన్న,ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయి. మరుసటి రోజు 22 వ తేదీ మంగళ వారం ఉదయం భక్తులకు అన్నదానం నిర్వహిస్తారు. మూడవ రోజు 23వ తేదీ బుధ వారం రోజు దర్గా వద్ద చిరాగా (దీపోత్సవం)తో పాటు ధార్మిక,ఆధ్యాత్మిక,అన్నదాన కార్యమాలు ఉంటాయని దర్గా ముతవల్లి షేక్ ఫహీముద్దీన్ చిష్తి ఉల్ ఖాదిరి తెలిపారు.

# అగ్ని ప్రమాదాల నివారణ పై విద్యార్థులకు అవగాహన



ఖానాపూర్, ఏప్రిల్ 19(వృదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండల కేంద్రంలోని పలు పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అగ్నిమాపక శాఖ అధికారులు,సిబ్బంది అవగాహన కల్పించారు. జాతీయ అగ్ని ప్రమాదాల నివారణ వారోత్సవాలలో భాగంగా శనివారం మధ్యాహ్నం వారు పట్టణంలోని పలు పాఠశాలలో చదువుకుంటున్న ఉపాధ్యాయులకు,విద్యార్థులకు అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.
ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రావు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టం కు నిరసనగా భారీ ర్యాలీ



మధిర, ఏప్రిల్19 (వృదయం ప్రతినిధి) వక్ఫ్ సవరణ చట్టము 2025 ముస్లింలకు నష్టదాయకముగా నున్న ఈ నల్ల చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ మధిర పట్టణంలో ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని వైయస్సార్ సెంటర్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ముస్లిం సోదర సోదరీమణులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం పలువులు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టం 2025 రద్దు చేయాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, రాజ్యాంగాన్ని కాపాడాలని, మతతత్వం నశించాలని, భారత రాజ్యాంగం వర్ధిల్లాలని, సర్వ మతాల ఐక్యత వర్ధిల్లాలని, వక్ఫ్ ఆస్తులు రక్షించాలని నినదిస్తూ, అంబేద్కర్ విగ్రహానికి,తహసిల్దార్ రాంబాబు కు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ ఇషాఅతి, ప్రధాన కార్యదర్శి జనాబ్ షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్, కోశాధికారి జనాబ్ షేక్ నాగుల్ మీరా, మధిర మండల కమిటీ అధ్యక్షులు జనాబ్ షేక్ గాలిబ్ సాహెబ్, ఉపాధ్యక్షులు యండి జమీర్, షేక్ సైదులు, షేక్ జాకీర్ హుస్సేన్, ఎర్రుపాలెం మండల కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ రఫీ, కోశాధికారి షేక్ నాగుల్ మీరా, బోనకల్ మండలం అధ్యక్షులు జనాబ్ షేక్ మహబూబ్ పాషా, షేక్ జానీ మియా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట రమణ గుప్తా ,అద్దంకి రవికుమార్, కాంగ్రెస్ టౌన్ మైనార్టీ అధ్యక్షులు షేక్ జహంగీర్,సిపిఐ నాయకులు బెజవాడ రవిబాబు, సిపిఎం నాయకులు నరసయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

# రాయికోడ్ చౌరస్తాలో ఘనంగా రన్ ఫర్ జీసస్

సంగారెడ్డి, ఏప్రిల్18(వృదయం ప్రతినిధి): గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని అన్ని సంఘాల క్రైస్తవులు, యువకులు ఘనంగా రన్ ఫర్ జీసస్ బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం నాడు రాయికోడ్ చౌరాస్త నుండి రాయికోడ్ మండల కేంద్రం వరకు ఏసుక్రీస్తు ప్రభువు వారి పునరుద్ధానాన్ని, అందరిని సమానంగా చూడాలని, ప్రేమ, కరుణ భావాలతో మెలగాలనే ఏసు క్రీస్తు సందేశాన్ని చాటిచెబుతూ శాంతియుతంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.

# జాన్ పాక లో ఎక్సైజ్ దాడులు 500 లీటర్ల షుగర్ పానకం ధ్వంసం ఇద్దరిపై కేసు నమోదు.

**పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ.**



పరకాల ఏప్రిల్ 19 (వృదయం ప్రతినిధి): గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శనివారం ఎక్సైజ్ పరకాల స్టేషన్ పరిధిలోని జాన్ పాక శివారులో దాడులు నిర్వహించి గుడుంబా తయారీ కై నిల్వ ఉంచిన (500) లీటర్ల షుగర్ పానకం ను ధ్వంసం చేసి (5) లీటర్ల గుడుంబా (25) కేజీల షుగర్ ను స్వాధీనం చేసుకొని బాదావత్ శ్రీను, బానోత్ సురేష్ ల పై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ దాడులలో పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ ఎస్సై వై.జ్యోతి ఎక్సైజ్ సిబ్బంది లక్ష్మణ చారి రవీందర్ సమ్మయ్య విజయ్ కుమార్ పాల్గొన్నట్లు తెలిపారు.

# జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఖేడ్ ఎమ్మెల్యే

జహీరాబాద్, ఏప్రిల్18(వృదయం ప్రతినిధి): నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం దగ్గర శనివారం నాగల్ గిద్ద ఉమ్మడి మండలంలో మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా జొన్నల కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు.

# వల్లాల ఆదర్శ పాఠశాలలో ఘనంగా "వార్షికోత్సవ వేడుకలు"



తుంగతుర్తి/శాలిగౌరారం, ఏప్రిల్ 19, (వృదయం ప్రతినిధి): శనివారం రోజు శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల ఆదర్శ పాఠశాలలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ మాట్లాడుతూ... వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాల అభివృద్ధి కొరకు ఒక ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తామని, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం విద్యార్థులు వివిధ వేషధారణలో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు సంధ్యారాణి, చిత్తలూరి సత్యనారాయణ , దామెర్ల కృష్ణయ్య, కేతేపల్లి శ్రీను, కుక్కడపు శ్రీనివాసు, శ్రీరాములు, సృజన,సంధ్య, సంగీత, అనురాధ, శ్వేత, మల్లేష్, రాధ, జేబున్నీస,ఆంజనేయులు, యూనుస్, రవి, వేణు, సరస్వతి, పావని, వెంకటయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి గుడికి రూ,,50, 116'విరాళం..!

## - ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



వరంగల్/ రాయపర్తి ఏప్రిల్ 18 (వృదయం ప్రతినిధి):మండలం కాట్రపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ముదిరాజ్ ల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణ పనులకు, వారి కమిటీ వినతి మేరకు ఈ రోజు గుడిని సందర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో '50,116 రూపాయలు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ ఎస్ జిల్లా నాయకులు పరూపాటి శ్రీనివాస్ రెడ్డి విరాళం అందించారు. అనంతరం ఆ గ్రామంలో పిట్టల వెంకటయ్య బూడిద రాజు గంగారపు వెంకన్న ఇటీవల మరణించిన వారి కుటుంబాలను ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించి ఆ కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మహేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, చిల్వేర్ సాయి గౌడ్, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, కోలా సంపత్, అశోక్ స్థానిక ముదిరాజ్ కమిటీ నాయకులు పిట్టల వెంకటయ్య, కత్తి సోమన్న, ముద్రబోయిన శ్రీనివాస్, కత్తి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షునికి సన్మానం



జన్నారం, ఏప్రిల్ 19(వృదయం విలేకరి) మంచిర్యాల జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గా ఎన్నికయిన జన్నారం కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుర్రం మోహన్ రెడ్డి ని కాంగ్రెస్ అనుబంధ సంఘ%శీ% ఎస్సి సెల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాని%శీ%చారు. మునుముందు మోహన్ రెడ్డి మరిన్ని ఉన్నత పదువులు చేపట్టాలని ఆకాంక్షి%శీ%చారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ ఫసి ఉల్లా, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ ఆలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మామిడి పెల్లి ఇందయ్య, టౌన్ అధ్యక్షులు దుమ్మ ల రమేష్,నాయకులు గంగన్న యాదవ్, ప్రవీణ్, అజహర్, సాకీర్, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

## - మండల ప్రధాన కార్యదర్శి ఎల్ల స్వామి



వరంగల్/రాయపర్తి ఏప్రిల్ 18 (వృదయం ప్రతినిధి ):పాలకుర్తినియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో నిర్వాహకులు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాని మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్ల స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జాబ్ మేళ కు 100కు పైన వివిధ కంపెనీలు రానుండగా 5వెల కు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు ఎంతో మంది ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులుగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జాబు మేళ కు పదవతరగతి ఇంటర్ డిగ్రీ పిజీ బీటెక్ ఫార్మసీ డిప్లమా రాతగల 18 సంవత్సరాలు పైబడిన యువతీ యువకులు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలోసోషల్ మీడియా అధ్యక్షులు అశ్రఫ్ పాషా, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, యూత్ ఉపాధ్యక్షులు గూబ అశోక్, యూత్ నాయకులు చిల్వేర్ సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, ఎండీ యూసఫ్,కోల శ్రీకాంత్, గారే నరేష్, రాజేష్, అశోక్ , మరిన్ని వివరాలకు 9963921238, 9704967653లి ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ నెల 21 న పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న జాబ్ మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోగలరు.

# టేక్రియాల్ లో మంచినీటి సరఫరా ట్యాంకర్ ఏర్పాటు

కామారెడ్డి, ఏప్రిల్18(వృదయం ప్రతినిధి):కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు టేక్రియాల్ లో నీటి సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించటానికి గ్రామ కాంగ్రెస్ నాయకులు రవి పటేల్ ముందుకు వచ్చి వాటర్ ట్యాంకర్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చటానికి మంచి నీటి సరఫరా ట్యాంకర్ ను ఏర్పాటు చేసినట్లు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పేర్కొన్నారు.

# మీ సలహాలు సూచనలు కావాలి

షాద్నగర్, ఏప్రిల్18(వృదయం ప్రతినిధి): షాద్నగర్ పట్టణం 8వ వార్డు పర్యటనలో భాగంగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు ప్రముఖ కవి రచయిత వంగూరు గంగిరెడ్డిని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మర్యాద పూర్వకంగా కలిసి మున్సిపల్ అభివృద్ధిపై మీ సలహాలు సూచనలు ఇవ్వండని అడిగారు.
ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ ఎన్నికైన తర్వాత వంగూరి గంగిరెడ్డి ఎన్నికల సమయంలో ప్రజల నుండి వచ్చిన వివిధ అంశాలను ప్రజా ఎజెండాగా రూపొందించి ఎమ్మెల్యేకు ఇవ్వడం జరిగింది.

## ఘనంగా శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ తృతీయ వార్షిక వేడుకలు...

### ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19,(వుదయం ప్రతినిధి)నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ తృతీయ వార్షికోత్సవము పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రాఘవేంద్ర రావు హాజరై ఆ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు ప్రసాద్ రాయుడు, విజయ్, చౌదరి, సురేష్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# 12 మంది శిష్యుల పాదాలు కడిగిన ప్రవక్త పాల్సన్ రాజు..!

### – యేసుక్రీస్తు మార్గం అనుసరణీయం



హనుమకొండ, ఏప్రిల్ 19(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని కరుణాపురం గ్రామంలో లోక రక్షకుడు యేసుక్రీస్తు చూపిన మార్గం మానవాళికి అనుసరణీయమని క్రీస్తుజ్యోతి మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, రెవ.డాక్టర్ సంగాల పాల్సన్ రాజు అన్నారు. ఈ సందర్భంగా కరుణాపురంలోని క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరంలో యేసుక్రీస్తును మాదిరిగా తీసుకుని 12 మంది శిష్యుల పాదాలు శనివారం రోజున ఆయన కడిగారు. ఈ కార్యక్రమానికి సోసైటీ ఆఫ్ క్రైస్ట్ జనరల్ సెక్రటరీ రెవ. డాక్టర్ గోపు.జయప్రకాశ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పాల్సన్ రాజు మాట్లాడుతూ..యేసుక్రీస్తు పరలోకం విడిచి మానవుడిగా భూ లోకానికి వచ్చి రిక్తుడిగా చేసుకుని రక్షణ నొసంగడానికి సిలువలో ప్రాణాన్ని ఫణంగా పెట్టిన మానవతామూర్తని ఆయన అన్నారు. 3½ సంవత్సరాల సేవా జీవితంలో యేసుక్రీస్తు అనేక బోధలు చేశారని ఆయన అన్నారు. మానవుడు తగ్గింపు స్వభావం కలిగి ఉంటే జీవితంలో హెచ్చింపబడుతారని ఆయన అన్నారు. దైవ కుమారుడైన యేసుక్రీస్తు తగ్గింపు జీవితానికి సాదృశ్యంగా శిష్యుల పాదాలు కడగినానని పాల్సన్



రాజ్ అన్నారు. యేసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆయన కోరారు. ఆత్మఫలాలు ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశా నిగ్రహములను ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని, యేసుక్రీస్తు చేసిన బోధలు అందరు ఆచరించాలని..

ఈ సందర్భంగా పాల్సన్ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో గోపు మత్యాశ్ రెడ్డి, జయపాల్ రెడ్డి, సి.హెచ్ .రవిపాల్, జోసెఫ్, ఆరొగ్యరాజ్, డాక్టర్ ప్రదీప్, ప్రభాకర్, హనోకు, అంద్రెయ, మోషే, సంగాల యిర్మియా తోపాటు తండోపతండాలుగా ప్రజలు పాల్గొన్నారు.

## ఖేడేగామ్ లో పోషణ పక్వాడ

ఆసిఫాబాద్, ఏప్రిల్18(వుదయం ప్రతినిధి): వాంకిడి మండలములోని శనివారం ఖేడేగామ్ అంగన్ వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్ తౌఫీక్ లబ్ధిదారులకు స్థానిక ఆహారపదార్థాలను ఉపయోగించి అనుబంధ ఆహార వంటకాలను తయారు చేయడం పైన, పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తూ గర్భిణీ మొదటి రోజు నుండి బేబీ 2 సంవత్సరాలు నిండే వరకు 1000 రోజుల ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పై కమిటీ సభ్యులు,

**కార్యదర్శులకు అవగాహన**

సిర్పూర్, ఏప్రిల్18(వుదయం ప్రతినిధి): కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఉదయం. 11: 00 గంటలకు గ్రామ పంచాయతీ స్థాయి ఇందిరమ్మ కమిటీ సభ్యులకు జిల్లా స్థాయి నుండి గ్రామపంచాయతీ వారిగా కేటాయించిన, ఇందిరమ్మ ఇండ్ల టార్గెట్ ప్రకారం అర్హులైన నిరుపేద లబ్ధిదారులను ఎంపిక చేయుటకు గాను విధి విధానాలపై అవగాహన సదస్సు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో కరీంనగర్ ఫస్ట్ అడిషనల్ జస్టిస్ డి. వెంకటేష్

సిరిసిల్ల, ఏప్రిల్18(వుదయం ప్రతినిధి): కరీంనగర్ జిల్లా న్యాయమూర్తి ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ డి. వెంకటేష్ శనివారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించి సేవలో తరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చార్జ్ తీసుకుంటున్న సందర్భంగా వేములవాడ రాజన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వారిని ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

## ముంబై పర్యటనలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఏప్రిల్18(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మహారాష్ట్ర ముంబై పర్యటనలో ఉన్నారు.

స్వయంకృషి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ముంబైలోని ప్రభదేవి ప్రాంతంలోని రవీంద్రనాట్య మందిర్ లో ఏర్పాటు చేసిన పల్లె పాటలుగా నలహరి కార్యక్రమంలో ప్రముఖ బాలీవుడ్ కమెడియన్ జానీ లివర్, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న, సింగర్ మధు ప్రియతో కలసి పాల్గొన్నారు. వారిని స్వయం కృషి ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన వారిని ఆదుకోవాలి

### – బీకేయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు



వరంగల్, ఏప్రిల్ 19(వుదయం జిల్లా ప్రతినిధి) : రాష్ట్రం లో వివిధ జిల్లాలలో అకాల వర్షాలతో వడగళ్ళ వానలు, ఈదురు గాలులతో, పిడుగులు పడడంతో నష్ట పోయిన రైతుకూలీలనుపేదలందరిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక ప్రాంతాలలో ఇటీవల అకాల వర్షాలు, గాలి దుమారం ప్రకృతి బీభత్సంతో జరిగిన నష్టాన్ని ప్రభుత్వ అధికారులు యుద్ధ ప్రాతిపదికనపరిశీలించి అంచనా వేసి ప్రభుత్వానికినివేదికలను అందించాలనిఆయన డిమాండ్ చేశారు. చాలా చోట్ల పంటలకు అపారమైన నష్టం జరిగిందని, చేతికి వచ్చిన పంట నేలపాలు అయిందని, కొన్నిచోట్ల వరిధాన్యం తడిసిముద్దైందని, ఇతర పంటలు దెబ్బతిన్నాయని ,మామిడికాయలు రాలిపోయాయని, ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి ఆరుగాలం కష్టపడిన అన్నదాతలకు కన్నీరే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సాపూర్లో కౌలు రైతు నరసింహులు వరి పంట దెబ్బతినగా మనస్థాపంతో గుండె పోటుతో ఆసుపత్రి పాలు కావటం అత్యంతబాధాకరమన్నారు.విపరీతమైన గాలి దుమారానికి చెట్లు విరిగిపోయాయని ,వ్యవసాయ కూలీల పేదల ఇండ్ల కప్పులు పైకి ఎగిరిపోయాయని కొన్నిఇండ్లుపూర్తిగాకొన్నిపాక్షికంగాదెబ్బతిన్నాయని, చెట్లువిరిగి, పిడుగులు పడి గొర్రెలు మేకలు మృత్యువాతపడ్డాయని ప్రకృతి బీభత్సంతో నష్టపోయిన ఇబ్బందులు పాలైన వారి బాధలు వర్ణనాతీతమన్నారు. అకాల వర్షాలతో ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయి కష్టాల పాలైన శ్రమజీవులైన వారందరికి నష్టపరిహారంచెల్లించటం తో పాటు ఆకుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని వెంకట్రాములు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ రజితోత్సవ సభ స్థలాన్ని పరిశీలించిన నాగుర్ల.



పరకాల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి):ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ స్థలాన్ని మరియు ఏర్పాట్లను పరిశీలిస్తున్న తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలంతా అధిక సంఖ్యలో హాజరై బిఆర్ఎస్ రజితోత్సవ సభను దిగ్విజయం చేయాలని కోరారు.

# రైతుల యొక్క భూ సమస్యలు తీర్చే చట్టమే భూభారతి చట్టం,

**ప్రజల అభిప్రాయాల మేరకే రూపొందించిన చట్టం,**
**పేద ప్రజలకు కన్నీరు తుడిచే, పేదలకు భద్రత కల్పించే ప్రభుత్వమే ఇందిరమ్మ ప్రభుత్వం,**
**వందేళ్ళకు కనుగుణంగా రూపొందించిన చట్టం భూ భారతి చట్టం,**
**అవసరమైతే ప్రజలు సూచించిన అంశాలను సవరణ ద్వారా చట్టంలో చేరుస్తాం,**
**రైతుల కన్నీటిని తుడవటానికి తీసుకొచ్చిన చట్టమే భూభారతి,**
**జిల్లాలో ఒక్క మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరుగుతుంది,**
**ప్రభుత్వం ఒక చట్టం రూపొందిస్తే ఆ చట్టం పేదవాడికి చుట్టంలాగా ఉండాలి,**
**ఆధార్ లాగే భూధార్ నెంబర్ త్వరలో ఇవ్వబోతున్నాం,**
**భూ భారతి చట్టం అందరికీ ఉపయోగపడేలా రూపొందించడం జరిగింది,**
**రెవెన్యూ గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,**
**రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,**





నాగర్ కర్నూల్ ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి)శనివారం రాష్ట్ర రెవెన్యు, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా పర్యాటన లో భాగంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి హెలికాప్టర్ ద్వారా చేరుకోగా హెలిపాడ్ దగ్గర పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కి రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , ఎమ్మెల్సీకూచకుళ్ళ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే కూచకుళ్ళ రాజేశ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పుష్ప గుచ్చంతో స్వాగతం పలికారు. అనంతరం నాగర్ కర్నూల్ మండల పరిధిలో గల గగ్గలపల్లి గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం– 2025 పై అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా మంత్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ %ా%. ఏదైనా చట్టం చేస్తే వందేళ్ళకు సరిపడే విధంగా చట్టం చేయాలని సూచించారు. భూభారతి చట్టం వందేళ్లకు సరిపడా విధంగా ఉందన్నారు అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తాం అన్న మాటను నిలబెట్టుకున్నామని, ధరణి పోర్టల్ ద్వారా ఎదుర్కొన్న భూ సమస్యలను భూభారతి చట్టం ద్వారా తీర్చనున్నట్లు తెలియజేశారు. నాలుగు గోడల మధ్య చుట్టాల కొరకు రూపొందించిన ధరణి చట్టాన్ని రూపుమాపి రాష్ట్ర ప్రజలందరి భూ సమస్యలు తీర్చే భూభారతి చట్టంగా ప్రజల కొరకు తీసుకొచ్చామని వివరించారు. ఏదైనా చట్టం చేస్తే వందేళ్ళకు సరిపడే విధంగా చట్టం చేయాలని సూచించారు. గతంలో ధరణి వల్ల ఎంత ఇబ్బంది కలిగిందో రైతులకు తెలుసని దానిని దృష్టిలో ఉంచుకొని భూభారతి కొత్త చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. 2020 ధరణి చట్టంలో సాదాబైనామా అనే అంశాన్ని గత ప్రభుత్వం తొలగించిందనీ అన్నారు. గతంలో రైతులు సాదాబైనామ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులలో సక్రమంగా ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. రైతుల కన్నీటిని తీర్చేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు . ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తాం అన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే చెప్పులు అరిగేలా అధికారుల చుట్టూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగారని ఇప్పుడు ఇంకా ఆ అవసరం రైతులకు లేదని అధికారులే రైతుల వద్దకు వచ్చి వారి భూ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిలో ఏదైనా సమస్య పరిష్కారం కోసం దరఖాస్తు చేస్తే వెయ్యి రూపాయలు ఇవ్వాల్సి ఉండేదని, ఇప్పుడు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా. దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఒక రూపాయి చెల్లించకుండా రైతులు నేరుగా తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. మే 1 నుండి ప్రతి రెవెన్యూ గ్రామాలకు అధికారులు వచ్చి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు. రైతులకు భూభారతి చట్టం అమలు విషయంలో ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా సామాన్య ప్రజానీకానికి మేలు జరుగుతుందని తెలియజేశారు. ఇందిరా గాంధీ ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు సాగు భూములను ప్రజలకు ఇచ్చిన చరిత్ర అని, ఇందిరమ్మ ప్రభుత్వంలో భూ సమస్యలు లేని ప్రభుత్వంగా ఉండబోతుందన్నారు. భూమి సాగు చేసుకుంటూ భూమిపై హక్కు లేని అర్హులైన ప్రతి పేదవారికి భూమిపై హక్కులు కల్పిస్తామని తెలిపారు.మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ %ా% సంవత్సరం కాలం పాటు ఇతర రాష్ట్రాలలోని చట్టాల్ని అధ్యయనం చేసి భూభారతి చట్టాన్ని రూపకల్పన చేసిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గత ప్రభుత్వ కాలంలో ధరణి చట్టం ద్వారా రైతులు తమకు వారసత్వంగా వచ్చిన భూమి హక్కులలో అనేక సమస్యల వల్ల ప్రత్యక్ష నరకం అనుభవించారని గుర్తు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ప్రతిపక్షాలు అవాస్తవాల్ని వాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు వాటిని గుర్తించి పేద ప్రజల అభ్యున్నతికై పాటుపడే ఇందిరమ్మ ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు .పేదల ప్రజలకు సన్న బియ్యం, రైతులకు రుణమాఫీ, సన్న వడ్లకు 500 బోనస్ లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి రాష్ట్రాన్ని 64 సంవత్సరాల పాటు పాలించిన 21 మంది ముఖ్యమంత్రులు 64 వేల కోట్ల రూపాయల అప్పులు చేస్తే, గత ప్రభుత్వం కేవలం పది సంవత్సరాల వ్యవధిలోనే 8 లక్షల కోట్ల అప్పులు చేసిందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన రూ. 8 లక్షల అప్పులపై ప్రస్తుతం తమ ప్రభుత్వం ప్రతీ నెల వడ్డీ రూపంలోనే 6 వేల కోట్లు, రూపాయలు కట్టాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. 21 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తూ, రైతులకు రెండు లక్షల రూపాయల లోపు పంట రుణాలు మాఫీ చేశామని అన్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించాలని, తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. కేవలం ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తమ ప్రభుత్వం, రానున్న రోజుల్లో మరింత విస్తృత స్థాయిలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయనుందని తెలిపారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, మాట్లాడుతూ %ా% ప్రజా ప్రభుత్వం ద్వారా రూపొందించిన భూభారతి చట్టం చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుందని తెలిపారు. భూభారతి చట్టం అమలైన తర్వాత ప్రజలు భూభారతి చట్టం ముందు భూభారతి చట్టం తర్వాత అని మాట్లాడుకుంటారని వివరించారు. భూభారతి చట్టం రైతులందరికీ చుట్టంలా ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల మేలు కోసం భూ భారతిని తెచ్చారని తెలిపారు. రైతు బిడ్డకు మాత్రమే రైతుల కష్టాలు, భూమితో రైతుకు ఉన్న అనుబంధం తెలుస్తుందని, భూ భారతి అమలుతో రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు మేలు జరుగుతుందని, భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని భూమికి సంబంధించిన సమస్త సమాచారం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూముల అమ్మకాలు, కొనుగోలు సులభంగా జరుగుతాయన్నారు. సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు భూ భారతితో పరిష్కారమవుతాయని, మీ భూముల సమస్యల పరిష్కారానికి ఎవ్వరి దగ్గర పైరవీలకు పోవల్సిన అవసరం లేదనీ, భూ భారతి పోర్టల్ లో అన్ని రకాల ఆప్షన్లు ఉన్నాయన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజలకు సన్నబియ్యం ఇస్తున్నామని ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చేసిందని అన్నారు.స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు కూచకుళ్ళ దామోదర్ రెడ్డి, మాట్లాడుతూ %ా% భారతి చట్టంతో రైతులందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రైతులందరికీ మేలు జరిగేలా భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. రైతులు ఎవరు మధ్యవర్తుల,దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు అని తెలిపారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు.చట్టాల అమలులో అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అవినీతి రహితంగా కొనసాగించాలని సూచించారు.

నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, మాట్లాడుతూ %ా% భూ సమస్యలు తీర్చేందుకే భూభారతి పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. భూభారతి చట్టం పై రెవెన్యూ సదస్సులు నిర్వహించడం ద్వారా సమగ్ర వివరాలు తెలుసుకోవాలని,నూతన చట్టాన్ని రైతులు అవగాహన చేసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం 100 సంవత్సరాలు చెప్పుకునేలా ఒక గొప్ప చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. రైతులకు మేలు జరిగేలా ,భూ వివాదాలు లేని చట్టంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి అవకాశము లేదని, ధరణి వల్ల రైతులకు అనేక సమస్యలు వచ్చాయని అన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ధరణి చట్టం ద్వారా బాధింపబడ్డ రైతులందరి దీవెనలతో ఏర్పడిన ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజలకు అనుగుణమైన భూ సమస్యల పరిష్కారానికి భూభారత చట్టాన్ని తీసుకువచ్చిందని, రైతుల భూ సమస్యలను నేరుగా వారి స్వగ్రామంలోనే రెవిన్యూ అధికారులు పరిష్కరిస్తారని తెలియజేశారు. భూభారతి చట్టం తప్పులు చేసే అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ........ రైతులకు మేలు చేసే విధంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ధరణి ద్వారా భూమి లేని వారికి భూమి ఉన్నవారికి అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని భూభారతి చట్టం ద్వారా అలాంటి సమస్యలన్నీ తొలగిపోతాయని తెలియజేశారు. ధరణి లో సమస్యలు అన్నీ ఇన్ని కాదన్నారు. అందుకే ధరణి నీ బంగాళ ఖాతం లో కలిపి భూ భారతి చట్టాన్ని తెస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని, అదే చేసి చూపించారని ఎమ్మెల్యే తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం చేయలేని సాహసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం 21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశారని గుర్తు చేశారు.వనపర్తి శాసనసభ్యులు తుడిమేఘారెడ్డి మాట్లాడుతూ %ా%.. ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తామన్న వాగ్దానంతో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు ధరణి స్థానంలో భూభారతి చట్టం ప్రజల ముందుకి తీసుకొచ్చిందని తద్వారా భూ సమస్యలు లేని రైతాంగాన్ని చూడబోతున్నామని వివరించారు. రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి పర్వదినాన భారతి చట్టం ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ధరణి చట్టంలో అధికారులకు ఎలాంటి అధికారం లేకుండా ఉండేదని కానీ భూభారతి చట్టంలో అధికారులకు అధికారాన్ని కట్టబెట్టిందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూ భారతి చట్టంతో రైతులకు ఉన్న భూ సమస్యలను గ్రామీణ స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చునని వనపర్తి శాసనసభ్యులు పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ %ా% భూభారతి చట్టం గురించి క్షుణ్ణంగా వివరిస్తూ కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం విధి విధానాలను రైతులకు తెలియజేశారు. భూభారతి చట్టం– 2025పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి కలిగి ఉండాలని సూచించారు. నూతన చట్టంలో భూ సమస్యలకు వెసులుబాటు పొందుపరచడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను స్థానిక రెవెన్యూ , ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈ చట్టంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మ్యూటేషన్ ద్వారా వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం స్థానిక రెవెన్యూ అధికారులు దరఖాస్తు చేసుకున్న గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి సర్వే నెంబర్ , సరిహద్దులు , పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భూ భారతి లో హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు.ఈ అవగాహన సదస్సుకు అల%శీ%పూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్, వెంకటరమణ , అదనపు కలెక్టర్ రెవిన్యూ అమరేందర్, ఆర్డీవోలు, తాహాసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదావశత్తు బావిలో పడి పదేళ్ల బాలుడు మృతి.



కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 19 (వుదయం): రేకుర్తి 18వ డివిజన్ సాలెహ్ నగర్ కు చెందిన మహమ్మద్ ఆహిల్ పదేళ్ల బాలుడు ఈరోజు ఉదయం సుమారు 5గంటలకు మజీద్ కు వెళ్లి అక్కడినుండి మరో ఇద్దరు పిల్లలతో కలిసి వెంకటేశ్వర కాలనీ లోగల స్మశాన వాటికను అనుకోని వున్నా వ్యవసాయ బావిలో కాలు జారీ పడిపోగ వెంటనే ఉన్న మరో ఇద్దరు పిల్లలు పట్టుకొనే ప్రయత్నం చేయగా అప్పటికే నీటిలో మునిగిపోవడంతో ఒక బాలుడు పక్కనే ఉన్న ఇంటి వద్దకు చేరుకొని విషయం చెప్పగా ఇట్టి సమాచారన్ని స్థానిక కార్పోరేటర్ సుధగోని.

మాధవికృష్ణ గౌడ్ కు ఫోన్ ద్వారా తెలుపగ వారు సంఘటన స్థలానికి చేరుకొని అప్రమత్తంగా బాలుడుని బయటకు తీయడం కోసం స్థానిక యువకుల సహాయంతో బావిలో దిగి వెతికిన దొరకలేదు వెంటనే ఈ విషయం ను కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ కి తెలుపగ వారు వెంటనే స్పందించి ఫైర్ స్టేషన్ కు మరియు జిల్లా కలెక్టర్ సమాచారం అందించారు వారి ఆదేశానుసరం సకాలంలో వచ్చి బాలుడి బాడీని బయటకు తీయడం జరిగింది అప్పటికే మృతి చెందిన బాలుడిని కొత్తపల్లి మండల పోలీస్ శాఖ సిబ్బంది తో ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి దగ్గరుండి పోస్టుమార్టం చేపించి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది.

వెంటనే స్పందించి అధికారులను అప్రమత్తం చేసిన కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మరియు ఫైర్ స్టేషన్ మరియు పోలీస్ శాఖ సిబ్బందికి స్థానిక యువకులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు 18వ డివిజన్ కార్పోరేటర్ సుధగోని మాధవి-కృష్ణగౌడ్.

# హజ్ యాత్రికులకు టీకాలు



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో, మక్కాకు వెళ్లే హజ్ యాత్రికలకు ఆరోగ్య పరీక్షలు,టీకా కరణ చేయాలని జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి కి వినతి పత్రం సమర్పించారు. హజ్ సొసైటీ ప్రెసిడెంట్ షేక్ ఫరీద్ అహ్మద్ మాట్లాడుతూ ఈనెల 26న శనివారం నాడు రూబీ గార్డెన్ లో , మక్కాకు వెళ్లే 27 మంది హజ్ యాత్రికులకు సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి రారున్నారని తెలిపారు.

డి. ఎం. హెచ్. ఒ మాట్లాడుతూ హజ్ యాత్రికులకు శారీరక ఆరోగ్య పరీక్షలు, రక్త మూత్ర పరీక్షలు నిర్వహించి, వారికి మైనింగో కోకల్ మేనింజై టీస్, ఎస్ ఐ వి, ఓరల్ పోలియో వ్యాక్సిన్ లను వేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీకా కరణ అధికారి డాక్టర్ రవికుమార్, జిల్లా హజ్ సొసైటీ సభ్యులు ఇబ్రహీం, మౌలాపీరా పాల్గొన్నారు.

# భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభకు తరలి రండీ

**- ములుగు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బడే నాగ జ్యోతి**



కొత్తగూడ ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): ఏప్రిల్ 27 న భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించే బి ఆర్ ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు తరలి రావాలని ములుగు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడ మండలం కేంద్రం లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడ మండల ముఖ్య కార్యకర్తలా సన్నాహ సమావేశం కు హాజరై మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి వద్ద నిర్వహించే టిఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు కొత్తగూడ గంగారం మండలాల నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసేంతవరకు ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని ప్రజలకు ఆన్యాయం జరుగుతే సహించేది లేదని అన్నారు. స్థానిక సంస్థల్లో గెలుపు కోసమే పథకాలను ముందు పెట్టారని కానీ ఇప్పటివరకు అమలు కాలేదని మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి మీ అందరి కండగా వెన్న అంటూ ఉంటూ ప్రచారంలో ఉంటూ గెలిపించుకుంటామని ఈ సందర్భంగా కార్యకర్తలకు భరోసానిచ్చారు. బి ఆర్ ఎస్ పార్టీ అధికారం ఉన్న అధికారం లేకపోయినా ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షాన ఉంటుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కార్యకర్తలు ఎవరు కూడా ఆధర్య పడవద్దని కార్యకర్తలకు భరోస నిచ్చారు. ఈ కార్యక్రమం లో ఒడిసి ఎం.ఎస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు,బి ఆర్ ఎస్ గంగారం మండల అధ్యక్షులు ఈర్ప సూరయ్య, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోత్ జవహర్ లాల్ నెహ్రూ నాయక్,మండల నాయకులు భూపతి తిరుపతి,మాజీ సర్పంచ్ వీరన్న,మాజీ సర్పంచ్ అజ్మీర రమేష్, మాజీ ఎంపీటీసీ సురేష్,మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ సంతోష రాణి, బిఆర్ఎస్ వి నాయకులు కొనుకటి ప్రశాంత్,బి ఆర్ ఎస్ మండల నాయకులు , అన్ని గ్రామాల గ్రామాపార్టీ అధ్యక్షులు,సోషల్ మీడియా ఇంచార్జ్ లు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను తిప్పికొట్టాలి

**- మండల పార్టీ అధ్యక్షులు ఎం.మోతీలాల్ నాయక్**



వెల్దండ ఏప్రిల్ 19 (వు దయం ప్రతినిధి): దేశ వ్యాప్తంగా మత,కుల,ప్రాంత,భాష,వర్ణ భేదాలతో విద్వేషాలను ప్రజలను రెచ్చగొడుతూ బిజెపి పార్టీ విచ్ఛిన్నకర రాజకీయ క్రీడను ఆరంభించి రిజర్వేషన్లు ఎత్తివేసి,రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను ప్రజలందరూ ఏకమై తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం ఏఐసీసీ పిలుపు మేరకు కొట్రా,తిమ్మినోని పల్లి గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మత భావజాల వ్యాప్తి కోసం ప్రజల మధ్యలో భయాందోళనలను సృష్టించి హింసాయుత పాలనకు తెరలేపి ప్రజాస్వామ్య,గణతంత్ర, రాజ్యంగ మూలాలను కూలదోసి ఆర్ఎస్ఎస్ విధానాలను,సిద్ధాంతాలను ప్రజలపై బలవంతంగా రుద్దే ప్రయత్నం నరేంద్ర మోడీ,అమిత్ షా లు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టిన తర్వాత దేశంలో ప్రజాస్వామ్య స్ఫూర్తి పెరిగి రాజ్యాంగ పరిరక్షణ కోసం పెనుమార్పులతో విధానపరమైన నిర్ణయాలను తీసుకువచ్చి కేంద్ర,రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే కుల గణన చేపట్టి సంపన్నుల గుప్పిట్లో మగ్గిపోతున్న దేశ సంపదను,రిజర్వేషన్లు జనాభా నిష్పత్తి ప్రకారం అభివృద్ధి ఫలాలను అందించాలనే సంకల్పం కాంగ్రెస్ పార్టీ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ బిసి కుల గణన చేపడ్డమే కాకుండా ఎస్సి వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి చట్టం చేసిందని ఆయన తెలిపారు. ఒక వైపు ప్రజా పాలనలో సామాజిక న్యాయాన్ని అమలు చేస్తూనే మరో వైపు ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసే దిశగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,రైతు రుణ మాఫీ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు,ఉచిత కరెంటు పథకాలతో పాటు సన్నబియ్యం పంపిణీ వంటి ప్రజాకర్షణ పథకాలను అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా మన రాష్ట్రం నిలిచేలా కాంగ్రెస్ ప్రభుత్వం,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ హక్కులకు భంగం కలగకుండా,మత చాందస వాదుల చేతుల్లో దేశాన్ని కాపాడుకునేందుకు ప్రజలందరూ ఒక్కటై ప్రజాస్వామ్య స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణ కోసం కలిసికట్టుగా ఉద్యమించి అభివృద్ధి,సంక్షేమాన్ని సార్థకం చేసే జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ ప్రచార కార్యక్రమాలో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్,సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య,మాజీ యువజన కాంగ్రెస్,ఎస్సి సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్,నారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ రావు, హరికిషన్ నాయక్, చంద్ర శేఖర్,రమాకాంత్ రెడ్డి,వెంకటయ్య,రవీందర్,జైపాల్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,రామస్వామి,బసిరోద్దీన్ దస్తగిరి,శివమ్మ,లక్ష్మమ్మ,బాలురాం,సింగర్ రవీందర్,శ్రీమాన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట అంగన్వాడి కేంద్రాల్లో ఘనంగా పోషణ్ పక్వాడ్ కార్యక్రమం



ఏప్రిల్ 19 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మల్కారం సెక్టార్ లో దమ్మపేట పంచాయతీ పరిధిలోని నెమలి పేట, బంజారా కాలనీ , కళ్యాణ మండపం, వడ్ల వారి బజార్, నల్లకుంట అంగన్వాడి కేంద్రాల, ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గర్భిణీలకు శ్రీమంతాలు, అక్షరాభ్యాసాలు, నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో శ్రీమంతాలు నిర్వహించిన స్త్రీలకు రైస్ మిల్లు యజమాని కంభంపాటి వెంకటేశ్వరరావు చీరలను అందజేశారు ఈ కార్యక్రమంలో హెచ్ వి, రత్న, ఏఎన్ఎం సరిత, ఆశా వర్కర్లు వరలక్ష్మి, మరియు అంగన్వాడీ టీచర్లు, మంగాదేవి, విజయలక్ష్మి, పద్మ, రమణ, విజయ, అంగన్వాడి ఆయాలు లక్ష్మీ తయారు, పద్మ, గర్భవతులు బాలింతలు గ్రామస్తులు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక విలువలను కాపాడుతూ, సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి



నిర్మల్, ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): పత్రికా విలువలను కాపాడుతూ, పాత్రికేయ రంగంలో రాణించాలని వుదయం ఎడిటర్ సిరికొండ అగస్టన్ అన్నారు. శనివారం నిర్మల్ పట్టణంలోని ఓ కాన్ఫరెన్స్ హాలులో వుదయం దినపత్రిక విలేకరులతో వారు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వుదయం కుటుంబ సభ్యులు పాత్రికేయ విలువలను కాపాడుతూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సాయిరాజ్, నిర్మల్, ముధోల్, ఖానాపూర్ నియోజకవర్గ బాధ్యులు యోగేష్, శ్రీకాంత్, శివరామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి.

**- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య.**



ఖానాపురం ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): ఈనెల 27న వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ఎలుకతుర్తిలో బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రజతోత్సవ భారీ బహిరంగ సభను బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు రైతులు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి రజితోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్ను మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని బుధరావుపేట గ్రామంలోని సన్నాహక సమావేశంను గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్ కే యాకూబ్ పాషా అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాల్గొని మాట్లాడుతూ రజితోత్సవ బహిరంగ సభకు సంబంధించిన పలు విషయాలు చర్చించి ఈనెల 27న నిర్వహించే రజితోత్సవ బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేయాలని నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాసా ప్రవీణ్, నాయకులు ఎస్.కె మౌలానా, నేలమర్రి నాగరాజు, సింగ్ సుధాకర్, సోమలింగం, లతీఫ్ పాషా, పసునూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీరపల్లి సెక్టర్ లో పోషణ పక్షం కార్యక్రమం



సత్తుపల్లి ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): వేంసూర్ మండల పరిధిలోని బీరపల్లి సెక్టార్ లో ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని ఆధ్వర్యంలో శనివారం పోషణ పక్షం కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ తక్కువ, అతి తక్కువ బరువు ఉన్న పిల్లల పై శ్రద్ధ తీసుకోవాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాల ప్రదర్శన ద్వారా చూపించి అవగాహన కల్పించారు. ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు వహించాలని , చిరుధాన్యాలు ఆకుకూరలు తీసుకోవాలని, ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శాలిని నిర్మల విజయ కుమారి వెంకటమ్మ ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

# మే 20న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్**



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20 న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నారాయణపేట జిల్లా కార్యదర్శి బల్ రామ్ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం రోజున సిఐటియు టియుసిఐ ,ఎఐటియుసి కార్మిక ఆద్వర్యంలో జిల్లా సదస్సు టియుసిఐ నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, టియుసిఐ జిల్లా నాయకులు కాశీనాథ్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటినుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ స్వాతంత్రానికి పూర్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. నేటికి 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు. 8 గంటలు ఉన్న కార్మికుల శ్రమ కాలాన్ని 12 గంటలకు పెంచిందని దుయ్యబట్టారు. యూనియన్ ల ఏర్పాటు చేసుకోవాలంటే కార్మికుల అవసరాన్ని బట్టి కాకుండా అధికారికి ఇష్టం ఉంటే యూనియన్ ఏర్పాటు చేయవచ్చు అనే పరిస్థితి ఇచ్చి యాజమాన్యాల చేతిలో యూనియన్ ని పెట్టిందని విమర్శించారు. కార్మికుల సమ్మె హక్కును ప్రశ్నార్థకం చేసిందని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు. కార్మికుల కనీస వేతనాల పై , స్కీం వర్కర్స్ సమస్యలపై, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై పట్టించుకోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ లకు మాత్రం నేటికి 16 లక్షల 35 వేలకోట్లు మాఫీ చేసిందని విమర్శించారు. దేశ వ్యాపితంగా సిఐటియు, ఏఐటీయూసీ, ఐయన్టియుసి, హెచ్యంయస్, ఐఎఫ్టీయు, టి ఆర్ యస్ కె వి లాంటి జాతీయ , రాష్ట్ర కార్మిక సంఘాలు ఈ సమ్మెలో పాల్గొంటున్నాయని కార్మిక హక్కుల కోసం జరిగే ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశ ములో సిఐటియు జిల్లా నాయకులు బొమ్మన్ పాడ్ బాల్ రాం ,అర్పిల యూనియన్ జిల్లా అధ్యాక్షులు సౌభాగ్య, మధ్యాహ్న బోజన కార్మిక సంఘం జిల్లా నాయకులు శుశీలమ్మ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నరసింహ, రాము, మున్సివల్ యూనియన్ నాయకులు గోపి, అశోక్,మధ్యాహ్న బోజన కార్మికులు నర్సింగమ్మ, అరుణ, రుక్మిణి,,గ్రామ పంచాయతీ కార్మికులు ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యాల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 19(వుదయం ప్రతినిధి): భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం తెచ్చినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు శనివారం కాటారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి (భూమి హక్కుల రికార్డు చట్టం) 2025 అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పనలో ప్రజలు అడిగిన సమస్యలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ లభిస్తుందని అన్నారు. రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలు శాశ్వత పరిష్కారానికి నిపుణుల క్షమిటితో వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి పటిష్టమైన చట్టాన్ని రూపొందించి అమల్లోకి తెచ్చిందని తెలిపారు. ప్రత్యేకించి రైతులకు భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని కానీ భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలు సులభంగా. పరిష్కరించడానికి అవకాశం ఉందని తెలిపారు. భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిలో అప్పీలు చేయడానికి అవకాశం. లేదని సివిల్ కోర్ట్ కు వెళ్లాలని కానీ భూ భారతి చట్టంలో తహశీల్దార్ నుండి ఆర్డిఓ, ఆర్డీఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి ల్యాండ్ ట్రిబ్యునల్ నకు వెళ్లాడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి ఏడాది భూభారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను నవనీకరణ చేస్తారని తెలిపారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లోని రికార్డులు ఆధారంగా బ్యాంకర్లు రుణాలు ఇస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదాబైనామాకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచు కోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు వస్తే పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ప్రభుత్వ పరంగాస్ ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ చట్టంతో భూములకు హక్కులు, పట్టాదారు. పాసు పుస్తకాలు అందచేస్తామని, భూమి వివరాలను కూడా మ్యాపులోపొందుపరచడం జరుగుతుందని తెలిపారు. ధరణి నుంచి కొత్త పోర్టల్ భూ భారతికి మారుతున్నందున రెవెన్యూ అధికారులు సమగ్రమైన, స్పష్టమైన అవగహన కలిగి ఉండాలని ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లడానికి పైలెట్ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో 4 మండ లాలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. వచ్చే నెలలో మన జిల్లాలోఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసి ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటామని తెలిపారు. ఏదేని సహాయతకు తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డులాగే భూధార్ కార్డు జారీ చేస్తామన్నారు.

గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు రెండెంచల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూ భారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టత వస్తుందన్నారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్లో అందరికీ అందుబాటులో ఉంటాయన్నారు. ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో దరఖాస్తుకు పది రూపాయల ఫీజు చెల్లిస్తే తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ బాబు, నాయబ్ తహసీల్దార్ రామ్మోహన్ గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వడగండ్ల వాన ఈదురు గాలులతో భారీ వర్షాలకు పంట నష్టం...



కోరుట్ల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం ఎర్దండి కోజన్ కొత్తూర్ కేశవపూర్ ముత్యంపేట గ్రామాల్లో వడగండ్ల వానతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలతో పంట నష్టం జరిగిన పొలాలను పరిశీలించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి రైతన్నలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నియోజకవర్గంలో వడగండ్ల వానకు తీవ్ర పంట నష్టం జరిగిందని రైతులు చాలా ఆందోళన చెందుతున్నారని ఇప్పటికి రైతులకు రైతు భరోసా రాలేదు రుణమాఫీ కాలేదు కాబట్టి కనీసం నష్ట పరిహారమైన ఇచ్చి రైతన్నను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు జరిగిన నష్టాన్ని వ్యవసాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రఘునందన్ తో ఫోన్లు వివరించి రైతులను ఆదుకోవాలని కోరారు పంట నష్ట వివరాలను సర్వే చేసి వెంటనే ఉన్నతాధికారులకు పంపాలని మండల వ్యవసాయ అధికారులకు విజ్ఞప్తి చేశారు పంటల భీమా హామీ ఇచ్చి బడ్జెట్ లో నిధులు కేటాయించి పంటల బీమా చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమన్నారు రైతులు రైతు రైతుబంధు పడలేదు రుణమాఫీ కాలేదు పైగా వడగండ్ల వానకు పంట నష్టపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కాబట్టి రైతులకు ప్రభుత్వం అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు రైతులు నష్ట పోకుండా పోరాడుతునని రైతులు ధైర్యంగా ఉండాలని వారికీ భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.




# బిజినెస్



## బంగారం అమ్మకాల్లో రెండో ముంబై..

ప్రొద్దుటూరు బంగారం వ్యాపారానికి 150ఏళ్ల చరిత్ర ఉంది. మొదట 20 మంది స్థానికులు ఈ బంగారం వ్యాపారాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత వ్యాపారులతో పాటు స్వర్ణకారుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతూ వచ్చింది. బంగారు ఆభరణాలు తయారు చేయడంలో ఇక్కడి స్వర్ణకారులు మంచి నైపుణ్యం సంపాదించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాదు... కర్ణాటక, తమిళనాడు నుంచి కూడా బంగారు కొనుగోళ్ల కోసం ఇక్కడికి వస్తుంటారు. ప్రొద్దుటూరు బంగారం వ్యాపారానికి 150ఏళ్ల చరిత్ర ఉంది. మొదట 20 మంది స్థానికులు ఈ బంగారం వ్యాపారాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత వ్యాపారులతో పాటు స్వర్ణకారుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతూ వచ్చింది. బంగారు ఆభరణాలు తయారు చేయడంలో ఇక్కడి స్వర్ణకారులు మంచి నైపుణ్యం సంపాదించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాదు%ొ% కర్ణాటక, తమిళనాడు నుంచి కూడా బంగారు కొనుగోళ్ల కోసం ఇక్కడికి వస్తుంటారు. 1960లో అప్పటి జనతా ప్రభుత్వం గోల్డ్ కంట్రోల్ యాక్ట్‌ను తీసుకొచ్చింది. ఈ యాక్ట్ ప్రకారం దేశంలో లైసెన్సు లేకుండా ఏ ఒక్కరూ బంగారు దుకాణాలు నిర్వహించకూడదు. రాయలసీమలోని కడపతో పాటు చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో కూడా బంగారు దుకాణాలు నిర్వహించుకునేవారు. వీరంతా లైసెన్సు లేకుండా వ్యాపారాలు చేసేవారు. కానీ ఒక్క ప్రొద్దుటూరులో మాత్రం అప్పట్లోనే లైసెన్సు కలిగిన దుకాణాలు ఉండేవి. దీంతో రాయలసీమలోని ఇతర ప్రాంత వ్యాపారులు ప్రొద్దుటూరుపై ఆధారపడేవారు. ఇక్కడి నుంచి బంగారు కొనుగోలు చేసి వారి ప్రాంతాల్లో విక్రయించేవారు. నాటి భారత ప్రభుత్వం బంగారాన్ని టెండర్ల ద్వారా విక్రయించేది. ఆ టెండర్లలో పాల్గొన్న ప్రొద్దుటూరు వర్తకులు 90 శాతం బంగారాన్ని దక్కించుకునేవారు. పెద్ద మొత్తంలో బంగారాన్ని దక్కించుకోవడంతో దేశమంతా ప్రొద్దుటూరు వైపు చూసింది. ఆ రోజు నుంచి రెండో ముంబైగా, పసిడిపురిగా ప్రొద్దుటూరును పిలుస్తారు. ప్రొద్దుటూరు బంగారు వ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనే పెద్ద పరిశ్రమగా వెలుగొందుతోంది. ఒకప్పుడు మెయిన్‌బజార్‌లో మాత్రమే దుకాణాలు ఉండగా ప్రస్తుతం 10 వీధులకు దుకాణాలు, వర్క్ షాపులు విస్తరించాయి. సుమారు 1600కు పైగా బంగారు విక్రయించే దుకాణాలు, 1500కు పైగా వర్క్ షాపులు ఉన్నాయి. 5వేల మంది స్వర్ణకారులు ఈ రంగంపై ఆధార పడి జీవిస్తున్నారు. ముంబై, బెంగళూరు, చెన్నై మహానగరాలకు దీటుగా ఇక్కడ పసిడి విక్రయాలు జరుగుతున్నాయి. కేవలం నాణ్యతను మాత్రమే నమ్ముకున్నారు ఇక్కడి వ్యాపారస్తులు. ప్రొద్దుటూరుతో పాటు రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు చెందిన స్వర్ణకారులు ఇక్కడ పని చేస్తున్నారు. మిషనరీ అందుబాటులో లేని రోజుల్లో ఇక్కడి స్వర్ణకారులు చేసిన ఆభరణాలకు మంచి గుర్తింపు ఉండేది. బెంగాల్ రాష్ట్రానికి చెందిన స్వర్ణకారులు అత్యధికంగా ప్రొద్దుటూరులో పని చేస్తున్నారు. కోరిన డిజైన్లలో నగలు తయారు చేయడంలో ఇక్కడి స్వర్ణకారులు సిద్ధహస్తులు. వివాహ ముహూర్తాలు, పండుగలు, అక్షయ తృతీయ రోజున ప్రొద్దుటూరు గోల్డ్ మార్కెట్ నూతన శోభను సంతరించుకుంటుంది. ఆన్‌లైన్‌ధరల ప్రకారం బంగారు విక్రయాలు నిర్వహిస్తారు. దీంతో ఏ షాపునకు వెళ్లినా ఒకటే ధర ఉంటుంది. అందువల్ల ప్రొద్దుటూరు బంగారాన్ని అందరూ ఇష్టపడతారు. దీంతో ప్రొద్దుటూరు ఫుల్ ఫేమస్ అయ్యింది. పసిడిపురిగా పేరుగాంచింది.





## వోక్స్‌వ్యాగన్ టిగువాన్ నయా ఎడిషన్ లాంచ్..!

భారతదేశంలో బడ్జెట్ ఫ్రెండ్లీ కార్లతో ప్రీమియం కార్ల అమ్మకాలు కూడా అధికంగా ఉంటాయి. పిండి కొద్దీ రొట్టె అనే చందాన సొమ్ము బట్టి కార్‌లోని ఫీచర్లు ఉంటాయి. ముఖ్యంగా ప్రీమయం కార్లు అంటే టక్కున గుర్తొచ్చే వోక్స్‌వ్యాగన్ తన టిగువాన్ కారులో ఆర్ లైన్ పేరుతో నయా ఎడిషన్ లాంచ్ చేసింది. ఈ కారు ఎలా ఉందో? టీవీ-9 ప్రతినిధి స్వయంగా రివ్యూ చేశారు. భారతదేశంలో ప్రీమియం కార్ల ప్రియులు వోక్స్‌వ్యాగన్‌కు సంబంధించిన టాప్-లైన్ ప్రీమియం ఎస్‌యూవీ వోక్స్‌వాగన్‌కు టిగువాన్ అప్‌డేట్ వెర్షన్ కోసం చాలా రోజులుగా వేచి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా వోక్స్‌వ్యాగన్ కంపెనీ తన అప్‌డేటెడ్ వెర్షన్ వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్-లైన్‌ను విడుదల చేసింది. రూ.49 లక్షల ప్రారంభ ధరతో రిలీజ్ చేసిన ఈ కారు దూరప్రయాణాల్లో ఎలాంటి అనుభూతినిస్తుందనే విషయాన్ని ఓ ప్రత్యేక వీడియో ద్వారా చూద్దాం.. ఉదయపూర్ నుంచి జైపూర్ వరకు 400 కిలోమీటర్లకు పైగా ప్రయాణంలో టీవీ9 బృందం వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్-లైన్‌ను ఎంచుకుంది. ఈ కారులోని క్లైమేట్ కంట్రోల్ ఫీచర్ 42-43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత మధ్య కారు లోపల సౌకర్యాన్ని మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా కారులో ఉన్న ఏడీఏస్, మల్టీ డ్రైవ్ మోడ్ కారణంగా గంటకు 100 కి.మీ వేగంతో ఈజీగా దూసుకుపోవచ్చు.

వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్-లైన్ ఎస్‌యూవీ 2 లీటర్ ఇంజిన్‌తో వస్తుంది. అలాగే ఈ కారు 204 హెచ్‌పీ, 320 ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. మీరు కారు యాక్సిలరేటర్ నొక్కిన వెంటనే లీనియర్ పవర్ పొందిన వెంటనే పికప్ మిమ్మల్ని ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

## జపాన్ పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్ ఆహ్వానం

భారత్-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్‌షోలో తెలంగాణ అధికారిక బృందం భారీ ప్రెజెంటేషన్ ఇచ్చింది. టోక్యోలోని హెూటల్ ఇంపీరియల్‌లో నిర్వహించిన భారత్-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్‌షోకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని అధికారిక బృందం హాజరైంది. ఈ కార్యక్రమంలో దాదాపు 150 మందికి పైగా పారిశ్రామిక, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న విస్తృత అవకాశాలను ఈ వేదికపై సమగ్రంగా వివరించారు. జపాన్ కంపెనీలు పరిశీలించాల్సిన రంగాలపై స్పష్టమైన దృష్టి పెట్టారు. ఈ రోడ్‌షోలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ దేశంలోనే కొత్త రాష్ట్రం. కానీ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. జపాన్‌ను ఉదయించే సూర్యుడి దేశం అంటారు. మా ప్రభుత్వ నినాదం 'తెలంగాణ రైజింగ్'. తెలంగాణ జపాన్‌లో ఉదయిస్తోంది," అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. టోక్యో నగరాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా చూసినట్టు వివరించారు. "ఇక్కడి మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణలు అద్భుతం. జపాన్ ప్రజలు సౌమ్యులు, మర్యాదస్తులు, క్రమశిక్షణ కలిగినవారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంలో టోక్యో నుంచి చాలా నేర్చుకున్నాను," అని సీఎం రేవంత్ చెప్పారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం గల ప్రతిభ, స్థిరమైన పాలన విధానాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టెక్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో




పెట్టుబడులకు తెలంగాణ అనుకూలంగా ఉందని చెప్పారు. "భారత్-జపాన్ కలిసి ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్తును నిర్మించాలి" అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భారత రాయబారి సిబి జార్జ్ మాట్లాడుతూ భారత్-జపాన్ మధ్య ఆర్థిక సంబంధాలు గతంలో ఎన్నడూ లేని విధంగా బలపడుతున్నాయని అన్నారు. జెట్రో (జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్) బెంగళూరు డైరెక్టర్ జనరల్ తోషిహిరో మిజుటానీ మాట్లాడుతూ, ''తెలంగాణతో సహకారాన్ని మరింత బలోపేతం చేయాలన్నదే మా అభిలాష," అని పేర్కొన్నారు. ఈ వేదికపై రాష్ట్ర ప్రభుత్వం రెండు ప్రధాన ప్రాజెక్టులపై ప్రచార వీడియోలను ప్రదర్శించింది. దేశంలోనే తొలి నెట్ జీరో ఇండస్ట్రియల్ సిటీగా హైదరాబాద్‌లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ, అలాగే మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్‌లకు సంబంధించిన విజన్‌ను ఈ ప్రదర్శన ద్వారా ప్రపంచానికి పరిచయం చేసింది. రోడ్‌షో అనంతరం తెలంగాణ బృందం జపాన్‌లోని పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా ముఖాముఖి భేటీలు నిర్వహించింది.

ఎలక్ట్రానిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టెక్స్‌టైల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులకు అనువైన వాతావరణం తెలంగాణలో ఉందని రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ వివరించారు.

## లావాదేవీల్లో జాగ్రత్తలు తప్పనిసరి..

### పరిమితి దాటితే పన్ను బాదుడు షురూ..!

దేశవ్యాప్తంగా డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్నాయంటే ప్రజలు తమ ఆర్థిక నిర్వహణ కోసం పొదుపు బ్యాంకు ఖాతాలను ఎక్కువగా వినియోగిస్తున్నారని అర్థం. అయితే ఆ ఖాతాలకు ఆర్థిక పరిమితి ఉందని అది దాటితే ఆదాయపు పన్ను శాఖ నోటీసులు ఇస్తుందనే విషయం చాలా మందికి తెలియదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన నిబంధనల ప్రకారం ప్రజలు ఒక ఆర్థిక సంవత్సరంలో తమ పొదుపు ఖాతాలో రూ. 10 లక్షల వరకు నగదు జమ చేయడానికి అనుమతి ఉంటుంది. అయితే ఈ పరిమితిని మించిపోవడం వల్ల ఆటోమెటిక్‌గా పన్ను విధించరు. అయితే ఆదాయపు పన్ను శాఖ అధికారులు మాత్రం నోటీసులు ఇస్తారు. వార్షిక సమాచార రిటర్న్ (ఏఐఆర్) ఫ్రేమ్‌వర్క్ కింద బ్యాంకులు అధిక విలువ కలిగిన నగదు లావాదేవీలను ఆదాయపు పన్ను శాఖకు నివేదించాల్సి ఉంటుంది. మీ డిపాజిట్లు రూ. 10 లక్షల పరిమితిని దాటితే ఆ నిధుల మూలాన్ని మీరు వివరించాల్సి ఉంటుంది. మూలాన్ని అధికారులకు నివేదించడంతో ఇబ్బందులు ఎదురైతే ఆ మొత్తంపై 60 శాతం వరకు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత బ్యాంకుల్లో రూ. 50,000 వరకు నగదు డిపాజిట్ల కోసం మీరు మీ పాన్ కార్డును చూపించాల్సిన అవసరం లేదు. ఆ మొత్తాన్ని మించిన ఏదైనా లావాదేవీ చేయాలంటే కచ్చితంగా పాన్ వివరాలను



అందించాల్సి ఉంటుంది. ఈ నిబంధన వల్ల లెక్కించని సంపదను పర్యవేక్షించడానికి, అలాగే బ్యాంకింగ్ మార్గాల ద్వారా సంభావ్య మనీలాండరింగ్‌ను అరికట్టడానికి వీలు అవుతుంది. అలాగే ప్రజలు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు లేదా డిజిటల్ కెమెరాలు వంటి అధిక-విలువ కొనుగోళ్లకు రసీదులు, ఇన్‌వాయిస్‌లను నిర్వహించడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ఆదాయపు పన్ను అంచనాల సమయంలో ఈ రికార్డులు కీలకమైన డాక్యుమెంటేషన్‌గా ఉపయోగపడతాయి. ప్రత్యేకించి అలాంటి వస్తువుల విలువ మీరు నివేదించిన ఆదాయానికి అసమానంగా కనిపించినప్పుడు. మీ పొదుపు ఖాతాలో డబ్బు ఉంచుకోవడం పూర్తిగా చట్టబద్ధమైనదే అయినప్పటికీ నియంత్రణా సరిహద్దుల్లోనే ఉండటం చాలా ముఖ్యం. ఆదాయ పత్రాలకు మద్దతు లేకుండా అకస్మాత్తుగా పెద్ద మొత్తాలు రావడం వల్ల సమస్యలు తలెత్తవచ్చు. సురక్షితంగా ఉండటానికి ఆదాయ వనరుల స్పష్టమైన వివరాలను మీ వద్ద ఉంచుకోవాలి. అవసరమైనప్పుడు మీ పన్ను రిటర్న్‌లలో ఎల్లప్పుడూ అధిక విలువైన లావాదేవీలను వెల్లడించడం మంచిది.



## త్వరలోనే చైనాతో మంచి డీల్

అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్‌పై డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు చైనాతోనూ సానుకూల చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. ట్రంప్ టారిఫ్ విధానాలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన జెరోమ్ పావెల్‌ను పరోక్షంగా హెచ్చరించారు. పావెల్ తొలగింపు త్వరగా జరగకూడదని భావిస్తున్నట్లు ట్రంప్ పేర్కొనడమే ఇందుకు నిదర్శనం. ఇతర సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లను తగ్గిస్తున్నప్పటికీ తాను అనుకున్న విధంగా యుఎస్ ఫెడ్ వేగంగా రేట్లను తగ్గించడం లేదని గురువారం పేర్కొన్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఇసిబి) ఎప్పుడో రేట్లు తగ్గించిందన్నారు. ఇకనైనా పావెల్ రేట్ల కోత చేపట్టాలన్నారు. 2026 చివరి వరకు పావెల్ పదవీ కాలం ఉంది. ఆయనను 2017లో ట్రంప్ నియమించారు. తర్వాత 2022లో పావెల్ పదవీకాలాన్ని బైడెన్ నాలుగేళ్ల పాటు పొడగించారు. ట్రంప్ వాణిజ్య విధానాలతో అమెరికాకు తీవ్ర పరిణామాలు తప్పవని జోరోమ్ పావెల్ ఇంతక్రితం రోజు అన్నారు. తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అవలంభిస్తోన్న అధిక టారిఫ్‌ల విధానంతో అమెరికాకు తీవ్ర ముప్పేనని అన్నారు. ట్రంప్ యంత్రాంగం ఇప్పటి వరకూ ప్రకటించిన సుంకాలు ఊహించిన దానికంటే ఎక్కువగా ఉన్నాయన్నారు. ట్రంప్ పాలనలో విధానపరమైన మార్పులు తమ కేంద్ర బ్యాంక్‌ను ముంచేశాయని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. టారిఫ్‌ల వల్ల నెలకొన్న అనిశ్చితి ఆర్థిక వ్యవస్థకు శాశ్వత నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్ర అనిశ్చితి పరిస్థితుల నేపథ్యంలో అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి అడుగుపెట్టొచ్చని పావెల్ అన్నారు. పావెల్ వ్యాఖ్యలను జీర్ణించుకోలేని ట్రంప్ పరోక్షంగా తీవ్ర హెచ్చరికలు చేయడం గమనార్హం.

# జాతీయం – అంతర్జాతీయం



## కులవివక్ష అంతానికి రోహిత్ వేముల చట్టం

న్యూఢిల్లీ : విద్యా వ్యవస్థలో కుల వివక్షను అంతం చేయడానికి రోహిత్ వేముల పేరుతో ఒక చట్టం తీసుకురావాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ కోరారు. ఈ మేరకు సిద్ధరామయ్యకు ఈ నెల 16న రాసిన లేఖను ఆయన తాజాగా ఎక్స్‌లో షేర్ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఎదుర్కొన్న కుల వివక్షను రాహుల్‌గాంధీ గుర్తు చేశారు. 'ఒకసారి అంబేద్కర్, ఆయన బంధువులు ఎడ్లబండిపై ప్రయాణం చేస్తూ ఆకలితోనే నిద్రపోవాల్సి వచ్చింది. వారి దగ్గర పుష్కలంగా ఆహారం ఉన్నా నీళ్లు దొరకని కారణంగా ఆ ఆహారాన్ని వాళ్లు తినలేకపోయారు.

అంటరానివారి పేరుతో వారికి నీళ్లు దొరకలేదు' అని రాహుల్ గుర్తు చేశారు. పాఠశాల జీవితంలోనూ అంబేద్కర్ అనేక అవమానాలను, వివక్షలను ఎదుర్కొన్నారని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. 'ఇప్పటికీ మన విద్యావ్యవస్థలో దళిత, ఆదివాసీ, ఒబిసిలకు చెందిన లక్షలాది మంది విద్యార్థులు క్రూరమైన వివక్షను ఎదుర్కోవలసి రావడం సిగ్గుచేటు' అని రాహుల్‌గాంధీ చెప్పారు. కాబట్టి రోహిత్ వేముల చట్టాన్ని చేయాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరుతున్నానని లేఖలో రాహుల్ తెలిపారు.

## మస్క్‌తో ప్రధాని మోడీ ఫోన్ భేటీ



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ప్రపంచ కుబేరుడు, టెస్లా, స్పేస్ ఎక్స్ సిఇఒ ఎలాన్ మస్క్‌తో టెలిఫోన్ సంభాషణ జరిపారు. టెక్నాలజీ, నృజన రంగాల్లో భారత్, అమెరికా మధ్య సహకారం పటిష్ఠతలో పరస్పర ఆసక్తిని ఉభయులూ పునరుద్ఘాటించారు. భారతీయ విద్యుత్ వాహన విపణిలో ప్రవేశానికి టెస్లా అవకాశాలను అన్వేషిస్తున్నట్లు భావిస్తున్న సమయంలో ఉభయుల మధ్య టెలిఫోన్ సంభాషణ చోటు చేసుకున్నది. ఈ సంవత్సరం మొదట్లో వాషింగ్టన్ డిసిలో తమ గత సమావేశం నేపథ్యంలో ఉభయులూ విస్తృత శ్రేణి అంశాలపై చర్చించారు. తాము వివిధ అంశాలపై చర్చించినట్లు మస్క్‌తో సంభాషణ అనంతరం ప్రధాని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. 'ఎలాన్ మస్క్‌తో మాట్లాడాను. ఈ ఏడాది మొదట్లో వాషింగ్టన్ డిసిలో మా భేటీలో ప్రస్తావించిన విషయాలు సహా వివిధ అంశాల గురించి చర్చించాను. టెక్నాలజీ, సృజన రంగాల్లో సహకారానికి గల అపార అవకాశాలను మేము చర్చించాం' అని ఆయన తెలిపారు. 'ఆ రంగాల్లో యుఎస్‌తో మా భాగస్వామ్యాలను ముందుకు తీసుకుపోవడానికి భారత్ నిబద్ధమై ఉంది' అని మోడీ తెలియజేశారు. ప్రధాని మోడీ గత ఫిబ్రవరిలో తన రెండు రోజుల యుఎస్ పర్యటనలో ఎలాన్ మస్క్‌తో భేటీ అయ్యారు. ఆయన తన ముగ్గురు పిల్లలు ఎక్స్, స్ట్రైడర్, అజూరెలతో కలసి మోడీని కలుసుకున్నారు. ఆ సమావేశంలో ప్రధాని మోడీకి మస్క్ ఒక స్టార్‌షిప్ షట్కోణ ఉష్ణకవచ రేకును కానుకగా ఇచ్చారు. రానున్న మాసాల్లో ముంబయి సమీపంలో ఒక రేవుకు కొన్ని వేల కార్లను నౌకారవాణా చేయడం ద్వారా భారతీయ విపణిలోకి ప్రవేశించేందుకు టెస్లా సన్నద్ధం అవుతున్నట్లు సమాచారం. బ్లూమ్‌బెర్ నివేదిక ప్రకారం, ఈ ఏడాది మూడవ త్రైమాసికంలో ముంబయి, ఢిల్లీ, బెంగళూరులలో తమ అమ్మకాలు ప్రారంభించాలని టెస్లా యోచిస్తోంది.

## 1500 విద్యార్థి వీసాలు రద్దు

వాషింగ్టన్ : రెండోసారి అధికారం చేపట్టినప్పటి నుండి డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఇప్పటివరకు దాదాపు 1500 విద్యార్థి వీసాలను రద్దు చేసింది. గత ఏడాది అమెరికా వ్యాప్తంగా కళాశాలలు, క్యాంపస్‌లలో పాలస్తీనా అనుకూల ప్రదర్శనలు, నిరసనల్లో పాల్గొన్న వందలాదిమంది విద్యార్థులు, ఇటీవలే చదువు ముగిసిన గ్రాడ్యుయేట్లు ప్రధాన లక్ష్యంగా ఉన్నారు. వీరిలో చాలామంది వీసాలు రద్దు కాగా, అనేకమందిని అరెస్టు చేశారు. పాలస్తీనాతో పరోక్షంగా సంబంధాలును లేదా సోషల్ మీడియాలో గాజాకు మద్దతు ప్రకటించిన వారూ వున్నారు. వీరు కాలేజీ కేంపస్‌లలో యూదు వ్యతిరేకతను, హమాస్ భావాలను వ్యాప్తి చేస్తున్నారని ట్రంప్ ప్రభుత్వ ఆరోపణలను విద్యార్థులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు ఖండిస్తున్నారు. అమెరికాలో జరిగిన అనేక నిరసనల్లో యూదు కార్యకర్తలు, గ్రూపులు అగ్ర భాగాన నిలిచాయి.



## కెనడాలో భారతీయ విద్యార్థిని మృతి

కెనడా : కెనడాలో భారతీయుల వరుసగా హత్యకు గురవుతున్నారు. ఒట్టావా సమీపంలోని రాక్‌లాండ్ ప్రాంతంలో ఓ భారతీయుడు కత్తి పోట్లకు గురై మృతి చెందిన విషయం మరువక ముందే మరో భారతీయురాలు కాల్పుల్లో మృతి చెందింది. భారత కాన్సులేట్ తెలిపిన వివరాల ప్రకారం.. హమిల్టన్‌లోని కాలేజీలో చదువుతున్న హర్‌సిమ్రత్ రంధవా ఓ దుండగుడు కాల్పులో మృతి చెందింది. రంధవా బస్టాప్ వద్ద వేచి ఉండగా.. రెండు కార్లలో వచ్చిన ఇద్దరు దుండగులు ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకున్నారు. అయితే, అందులోని ఓ బుల్లెట్ మిస్ అయ్యి రంధవాకు తగిలింది. ఘటనపై సమాచారమందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని, బాధితురాలిని ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆమె అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. హర్‌సిమ్రత్ రంధవా మతిపై భారత కాన్సులేట్ దిగ్భ్రాంతి వ్యక్తంచేసింది. మృతురాలి కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని, అవసరమైన సాయం అందిస్తామని హామీ ఇచ్చింది.

## మేలో అంతరిక్షయానానికి శుభాన్షు శుక్లా సిద్ధం



న్యూఢిల్లీ : భారత వ్యోమగ్యామి శుభాన్షు శుక్లా మేలో అంతరిక్షయానం చేయనున్నారు. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ శుక్రవారం ప్రకటించారు. 40 ఏళ్ల క్రితం రాకేష్ శర్మ అంతరిక్షయానం చేసిన తరువాత భారత్ నుంచి ఒక వ్యోమగామి మళ్లీ అంతరిక్షంలోకి వెళ్లడం ఇదే మొదటిసారి. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో), అంతరిక్ష విభాగం కార్యక్రమాలపై సమీక్ష తరువాత మంత్రి ఢిల్లీలో ఈ విషయాన్ని ప్రకటించారు. ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా వచ్చే నెలలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి శుభాన్షు శుక్లా వెళ్లనున్నట్లు చెప్పారు. 'గ్రూపు కెప్టెన్ శుక్లా విమానానికంటే చాలా ఎక్కువగా ప్రయాణం చేయనున్నారు. ఇది అంతరిక్ష పరిశోధన కొత్త యుగంలోకి భారతదేశం ధైర్యంగా అడుగుపెడుతుందనడానికి సంకేతం' అని మంత్రి తెలిపారు. ఇస్రో హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ ప్రోగ్రామ్ కింద శుక్లాను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆక్సియం-4 మిషన్‌లో శుక్లా ప్రయాణం అంతరిక్ష ప్రయాణ కార్య కలాపాలు, ప్రయోగ ప్రోటోకాల్‌లు, మైక్రో గ్రావిటీ అనుసరణ, అత్యవసర సంసిద్ధతలో భారత్‌కు కీలకమైన అనుభవాన్ని అందిస్తుందని భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ భవిష్యత్‌లో నిర్వహించనున్న స్పేస్ మిషన్లపై ఒక ప్రజెంటేషన్ ఇచ్చారు. నాసాతో ఇస్రో సంయుక్తంగా అభివృద్ధి చేసిన నైసర్ ఉపగ్రహాన్ని జూన్‌లో జిఎస్ఎల్‌వి మార్క్ 2 రాకెట్ ద్వారా ప్రయోగించనున్నారు. జులైలో అమెరికాకు చెందిన బ్లూబర్డ్ బ్లాక్-2 అనే ఉపగ్రహాలను ఇస్రో తన ఎల్‌విఎం-3 రాకెట్ ద్వారా కక్ష్యలోకి పంపనుంది.

## భారత్‌కు మరో ఎనిమిది చిరుతలు..

భోపాల్: భారత్ కు మరో ఎనిమిది చిరుతలు రానున్నాయి. దక్షిణ ఆఫ్రికాలోని బోట్స్వానా నుండి రెండు దశల్లో చిరుతలను తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు. నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (NTCA).. మే నాటికి నాలుగు చిరుతలను బోట్స్వానా నుండి ఇండియాకు తీసుకురానుందని అధికారులు తెలిపారు. తర్వాత, మరో నాలుగు చిరుతలను తీసుకురానున్నారు. ప్రాజెక్ట్ చిరుతలో భాగంగా వీటిని తీసుకువస్తున్నట్లు ఎన్టీసీఏ అధికారులు సమాచారం అందించారని మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. "దక్షిణాఫ్రికా, బోట్స్వానా, కెన్యా నుండి మరిన్ని చిరుతలను భారతదేశానికి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే రెండు దశల్లో ఎనిమిది చిరుతలను భారతదేశానికి తీసుకురానున్నారు" అని పేర్కొంది. కాగా, దేశవ్యాప్తంగా ఇప్పటివరకు చిరుత ప్రాజెక్ట్ కోసం రూ.112 కోట్లకు పైగా ఖర్చు చేశామని, మొత్తం ఖర్చులో 67 శాతం మధ్యప్రదేశ్‌లో చిరుత పునరావాసానికి వెళుతున్నట్లు NTCA అధికారులు వెల్లడించారు. ప్రాజెక్ట్ చీతా కింద, రాజస్థాన్ సరిహద్దుకు ఆనుకుని ఉన్న గాంధీ సాగర్ అభయారణ్యంలో చిరుతలను దశలవారీగా తరలించడం జరుగుతుంది. అందువల్ల, అంతర్రాష్ట్ర చిరుత సంరక్షణ ప్రాంతాన్ని ఏర్పాటు చేయడానికి మధ్యప్రదేశ్, రాజస్థాన్ మధ్య సూత్రప్రాయంగా ఒప్పందం కుదిరింది.


## పురోగతి లేకపోతే మధ్యవర్తిత్వం నుండి వైదొలగుతాం



పారిస్: రాబోయే రోజుల్లో ఎలాంటి పురోగతి లేని పక్షంలో రష్యా, ఉక్రెయిన్ శాంతి ఒప్పంద వ్యవహారంలో మధ్యవర్తిత్వం నుండి వైదొలిగేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సిద్ధంగా ఉన్నారని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో తెలిపారు. శాంతి ఒప్పందం కోసం వారాలు, నెలలు వేచి చూడలేమని, త్వరగా దీనిపై నిర్ణయం తీసుకోవాల్సి వుందని అన్నారు. రాబోయే కొన్ని వారాల్లో ఈ శాంతి ఒప్పందం సాధ్యమేనా? కాదా? అని తేల్చుకోవాల్సి వుందని చెప్పారు. శుక్రవారం పారిస్‌లో యూరప్, ఉక్రెయిన్ నేతలతో భేటీ అనంతరం రూబియో మీడియాతో మాట్లాడారు. ట్రంప్ ఈ మధ్యవర్తిత్వ అంశంపై చాలా పట్టుదలతో, దృఢంగా వ్యవహరించారని, ఇందుకోసం చాలా సమయాన్ని వెచ్చించారని, అయినా ఇంకా అది ఒక కొలిక్కి రాలేదని అన్నారు. ఉక్రెయిన్‌తో అమెరికా చర్చలలో కొంత పురోగతి సాధించినట్లు ఇంతకుముందు సంకేతాలు వెలువడిన సంగతి తెలిసిందే.

అసలు ఇది సాధ్యమవుతుందా లేదా అనే అంశంపై నిర్ణయించాల్సిన సమయం ఆసన్నమైందని రూబియో విలేకర్లతో వ్యాఖ్యానించారు.

## ఇలా రాజకీయ వ్యాఖ్యలెవరూ చేయలేదు



న్యూఢిల్లీ : ఇప్పటి వరకూ ఏ రాజ్యసభ ఛైర్మన్ కూడా జగదీప్ ధన్‌ఖర్ మాదిరిగా రాజకీయ వ్యాఖ్యలు చేయలేదని రాజ్యసభ సభ్యులు కపిల్ సిబాల్ విమర్శించారు. ఆయన వ్యాఖ్యలు బాధను, దిగ్భ్రాంతిని కలిగించాయని అన్నారు. 'రాష్ట్రపతికి ఆదేశాలు జారీ చేసే అధికారం సుప్రీంకోర్టుకు లేదు' అని ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ ధన్‌ఖర్ గురువారం చేసిన వ్యాఖ్యలపై సిబాల్ స్పందించారు. శుక్రవారం ఇక్కడ నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'రాజ్యసభ ఛైర్మన్ ఒక పార్టీ ప్రతినిధిగా వ్యవహరిస్తే ఈ కుర్చీ గౌరవం తగ్గుతుంది. ధన్‌ఖర్ ప్రకటనలు న్యాయవ్యవస్థకు గుణపాఠం చెబుతున్నట్లుగా కనిపిస్తోంది. ధన్‌ఖర్ వ్యాఖ్యలు తటస్థంగా లేవు. రాజ్యాంగబద్ధంగా లేవు' అని విమర్శించారు. 'న్యాయవ్యవస్థపై కార్యనిర్వాహక వర్గం (మంత్రులు, రాజ్యసభ ఛైర్మన్) ఈ విధంగా దాడి చేయకూడదు. ఎందుకంటే న్యాయవ్యవస్థ తనను తాను రక్షించుకోదు. ఈ నాయకులే న్యాయవ్యవస్థను రక్షించుకోవాలి. ఎందుకంటే న్యాయవ్యవస్థ స్వాతంత్ర్య దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రాథమికమైనది. ప్రస్తుతం దేశంలో జరుగుతున్నది రాజ్యాంగ విరుద్ధం' అని కపిల్ సిబాల్ స్పష్టం చేశారు. 'ప్రస్తుతం ఏ సంస్థపైనా అయినా విశ్వాసం ఉందంటే అవి న్యాయ సంస్థలు హైకోర్టు, సుప్రీంకోర్టుపైనే.. అయినా ప్రభుత్వంలోని వారికి కోర్టుల నిర్ణయాలు నచ్చనప్పుడు.. కోర్టులు పరిమితి దాటిపోయాయని విమర్శిస్తారు. కోర్టుల నిర్ణయాలు నచ్చినా..

ప్రతిపక్షం విమర్శలు చేస్తే అది సుప్రీంకోర్టు నిర్ణయం అని చెబుతారు' అని సిబాల్ చెప్పారు. ఆర్టికల్ 370, రామజన్మభూమిపై సుప్రీంకోర్టు తీర్పును సిబాల్ ఉదాహరించారు.

## బ్రిగేడ్ ర్యాలీ జయప్రదం చేయండి

కొల్‌కతా : ఈ నెల 20న కొల్‌కతాలో జరగనున్న బ్రిగేడ్ ర్యాలీ జయప్రదం కోసం సిపిఎం ఆధ్వర్యాన పశ్చిమబెంగాల్‌లో విస్తృతంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం జరిగిన బహిరంగ సభలకు కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై, నాయకుల ప్రసంగాలను శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు సుజన్ చక్రవర్తి శుక్రవారం ఒక వీడియో సందేశం విడుదల చేశారు. 'రాష్ట్రంలో ఫ్యాక్టరీలు ప్రతిరోజూ మూతపడుతున్నాయి. కార్మికులను తొలగిస్తున్నారు. యువత పని వెతుక్కుంటూ వలస వెళ్లాల్సి వస్తోంది. బిజెపి, టిఎంసి ప్రభుత్వాలను వ్యతిరేకించే వారంతా బ్రిగేడ్‌ను విజయవంతం చేయాలి' అని విజ్ఞప్తి చేశారు. కొల్‌కతాలోని శ్రామిక్ భవన్‌లో సిఐటియు, ఆలిండియా కిసాన్ సభ, ఆలిండియా ఫార్మ్ వర్కర్స్ యూనియన్, పశ్చిమ బెంగాల్ స్లమ్ డెవలప్‌మెంట్ అసోసియేషన్‌కు చెందిన నాయకులు సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ ఉపాధి అవకాశాలు దారుణంగా క్షీణించాయన్నారు. మురికివాడలను తొలగిస్తున్నారని, రైతుల భూమి పట్టాలను లాక్కుంటున్నారని, కార్మిక నియమావళిని ప్రవేశపెట్టడం ద్వారా కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని విమర్శించారు. ప్రజలు తమ హక్కులను అర్థం చేసుకుంటున్నారని అన్నారు. బిజెపి, టిఎంసిలను వ్యతిరేకించే వారంతా లక్షలాదిగా తరలివచ్చి, బ్రిగేడ్ ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ఇజ్రాయిల్‌కు మిలటరీ సామాన్లు తీసుకెళ్లే ఓడను బహిష్కరించండి




రబట్ : ఇజ్రాయిల్‌కు మిలటరీ సామాగ్రిని తీసుకెళుతున్న ఓడను బహిష్కరించాల్సిందిగా కసబ్లాంకా ఓడరేవులోని కార్మికులు, నిర్వహణా కంపెనీలకు మొరాకో కార్మిక సంఘం పిలుపునిచ్చింది. మొరాకో లేబర్ యూనియన్‌కు అనుబంధంగా వున్న ఓడరేవు కార్మికుల సంఘం శుక్రవారం ఈ పిలుపునిచ్చింది. శుక్రవారం ఇక్కడకు చేరుకున్న మెరెస్క్ నౌక నుండి ఈ మిలటరీ సామాగ్రి అంతా ఈ నెల 20, 22 తేదీల్లో ఇజ్రాయిల్‌కు చేరనుంది. గాజాలో ఇజ్రాయిల్ మారణకాండను నిరసిస్తూ ఈ బహిష్కరణకు పిలుపునిచ్చినట్లు యూనియన్ తెలిపింది. ఓడకు సంబంధించి అన్‌లోడింగ్ లేదా సర్వీసింగ్ కార్యకలాపాలకు దూరంగా వుండాలని కోరింది. అతిపెద్దదైన మొరాకో ఇండిస్ట్రియల్ పోర్ట్ కాంప్లెక్స్‌లోని టానిగర్ మెడ్ వద్ద లేదాకసబ్లాంకా వద్ద ఈ ఓడను ఆపవద్దని అధికారులను కోరింది. ఈ నౌకలో యుద్ధ విమానాల పరికరాలు రవాణా అవుతున్నాయని బ్రిటన్ రిపోర్ట్ ఈ నెల 4న పేర్కొంది. ఎఫ్-35 విమానాల విడిభాగాలు కూడా వున్నాయని తెలిపింది. అమెరికాలోని టెక్సాస్ రాజధాని హ్యూస్టన్‌లో ఈ సామాగ్రి అంతా లోడ్ అయింది, మొరాకోలో అన్‌లోడ్ అయ్యాక విడిభాగాలన్నింటిని అక్కడ నుండి రవాణా చేస్తారు.

## పశ్చిమ బెంగాల్‌లో ఘటనలపై బంగ్లాదేశ్ వ్యాఖ్యలకు భారత్ ఖండన



న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్‌లో హింసాత్మక సంఘటనలపై బంగ్లాదేశీ అధికారులు చేసిన వ్యాఖ్యలను భారత్ శుక్రవారం తోసిపుచ్చింది. 'మాకు సూచనలు' చేసే బదులు బంగ్లాదేశ్‌లోని మైనారిటీల హక్కుల పరిరక్షణపై దృష్టి కేంద్రీకరించాలని ఢాకాను భారత్ కోరింది. 'పశ్చిమ బెంగాల్‌లో ఘటనలకు సంబంధించి బంగ్లాదేశ్ పక్షం చేసిన వ్యాఖ్యలను మేము తిరస్కరిస్తున్నాం' అని విదేశాంత మంత్రిత్వశాఖ (ఎంఇఎ) అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ ప్రకటించారు. 'బంగ్లాదేశ్‌లో మైనారిటీల పై ప్రస్తుతం సాగుతున్న వేధింపులపై భారత్ ఆందోళనలతో సారూప్యం తెచ్చేందుకు ఇది తెలివిమీరిన యత్నం. బంగ్లాదేశ్‌లో అటువంటి చర్యల క్రిమినల్ బాధ్యులు యథేచ్ఛగా సంచరిస్తున్నారు' అని జైశ్వాల్ పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని పరిణామాలపై బంగ్లాదేశీ అధికారులు చేసిన వ్యాఖ్యలకు సంబంధించి మీడియా ప్రశ్నలకు జైశ్వాల్ ఆ విధంగా స్పందించారు. 'అవాంఛిత వ్యాఖ్యలు చేయడానికి, హితోక్తులకు దిగడానికి బదులు బంగ్లాదేశ్ తమ సొంత మైనారిటీల హక్కుల పరిరక్షణపై దృష్టి కేంద్రీకరించడం శ్రేయస్కరం' అని ఆయన అన్నారు. 'మైనారిటీ ముస్లిం జనాభాను పూర్తిగా రక్షించేందుకు అన్ని చర్యలూ' తీసుకోవలసిందిగా న్యూఢిల్లీకి, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి బంగ్లాదేశ్ ముఖ్య సలహాదారు ముహమ్మద్ యూనస్ మీడియా కార్యదర్శి షఫీఖుల్ ఆలమ్ గురువారం విజ్ఞప్తి చేశారు. 'ముస్లింలకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం కలిగిస్తూ జరుగుతున్న దాడులను మేము ఖండిస్తున్నాం' అని ఆలమ్ అన్నారు. 'మైనారిటీ ముస్లిం జనాభా పరిరక్షణకు అన్ని చర్యలూ తీసుకోవలసిందిగా భారత, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాం' అని ఆలమ్ తెలిపారు.

## కుల గణన నివేదికపై క్యాబినెట్‌లో వ్యతిరేకత లేదు

'కుల గణన'గా పేర్కొంటున్న సాంఘిక, విద్యా విషయక సర్వే నివేదికపై రాష్ట్ర మంత్రివర్గ ప్రత్యేక సమావేశంలో వ్యతిరేకత ఏమీ వ్యక్తం కాలేదని కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శుక్రవారం స్పష్టం చేశారు. నివేదికపై చర్చించేందుకు గురువారం సాయంత్రం మంత్రివర్గ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మీడియాలో ఒక వర్గం తెలియజేసినట్లుగా చర్చల సమయంలో మంత్రులు పరస్పరం గట్టి వాదనలకు దిగలేదని కూడా ఆయన స్పష్టం చేశారు. 'గురువారం, మంత్రివర్గంలో దానిపై (కుల గణన నివేదికపై) చర్చించారు, అది అసంపూర్ణం, మరొక రోజుకు వాయిదా వేశారు. తదుపరి క్యాబినెట్ సమావేశంలో ఆ అంశంపై చర్చిస్తారు. ఎవ్వరూ దానిని వ్యతిరేకించలేదు' అని సిద్ధరామయ్య చెప్పారు. సిద్ధరామయ్య బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ, మంత్రులు కొందరు పరస్పరం గట్టిగా వాదించారన్న మీడియా వార్తలు అసత్యం' అని అన్నారు. మంత్రివర్గ సమావేశంలో తీవ్ర స్థాయిలో ఎటువంటి వాదనలూ జరగలేదని ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ కూడా స్పష్టం చేశారు. శివకుమార్ బెంగళూరులో విడిగా విలేకరులతో మాట్లాడుతూ, 'మేము మా అభిప్రాయాలు పంచుకున్నాం. అంతే. పెద్ద గొంతుతో మాట్లాడడం లేదా వాదనలు చేయడం వంటివి ఏమీ జరగలేదు. సూచనలు ఇవ్వడమైంది, అంతకు మించి ఏమీ నిర్ణయించలేదు' అని వివరించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయిన 33 మంది మావోయిస్టులు

సుక్మా: ఛత్తీస్‌గఢ్‌లో 33 మంది మావోయిస్టులు లొంగిపోయారు. శుక్రవారం సుక్మా జిల్లాలో భద్రతా దళాల ముందు 33 మంది నక్సల్స్ లొంగిపోయారని పోలీసులు తెలిపారు. వారిలో తొమ్మిది మంది మహిళలు సహా 22 మంది మావోయిస్టులు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్సెస్ సీనియర్ అధికారుల ముందు లొంగిపోయారు. తరువాత ఇద్దరు మహిళలు సహా 11 మంది నక్సల్స్ పోలీసు అధికారుల ముందు లొంగిపోయారు. వీరిలో 17 మంది నక్సల్స్ కు రూ. 49 లక్షల బహుమతిని అధికారులు అందించారు. ఈ సందర్భంగా సుక్మా పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ మాట్లాడుతూ.. అమానవీయ మావోయిస్టు భావజాలం, స్థానిక గిరిజనులపై దౌర్జన్యాలతో నిరాశకు గురైన వీరంతా.. మావోయిస్టు క్యాడర్ ను బయటకు వచ్చారని సుక్మా తెలిపారు.

# చక్కని ఆరోగ్యం

# గోరుచుట్టు సమస్యకు ఇంట్లోనే 11 పరిష్కార మార్గాలు



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): గోరుచుట్టూ సమస్య మనలో ఎవరికో ఒకరికి ఎప్పుడో ఒకసారి అనుభవమై ఉంటుంది. ఆ బాధ అనుభవించినవారికే తెలుస్తుంది. సాధారణంగా గోర్లు అందాన్నే కాదు రక్షణను కూడా ఇస్తాయి. లోపలి గోరు విరిగిపోయినప్పుడు కాలిని కదిలించాలన్నా బాధగా ఉంటుంది. అందుకే ఈ బాధ నుంచి ఉపశమనం పొందేందుకు తగిన ప్రయత్నాలుచేస్తుంటారు. ఐతే ఇంట్లోనే చిన్న చిన్న చిట్కాలతో ఈ నొప్పిని ఎలా మటుమాయం చేసుకోవచ్చో ఇప్పుడు చూద్దాం..కాలి బొటన వేలు గోరు చర్మం లోపలికి విరిగిపోతే అప్పుడు అక్కడ చర్మం బయటకు కనిపించి గోరుచుట్టుగా మారుతుంది. అటు అబ్బాయిలు, ఇటు అమ్మాయిలు అనే తేడా లేకుండా అందరికీ గోరుచుట్టు సాధారణ సమస్య. ముఖ్యంగా టీనేజీ పిల్లల్లో, కాలికి చెమట ఎక్కువ పట్టేవారికి ఈ సమస్య అధికంగా వచ్చే అవకాశం ఉంది. గోరుచుట్టూ వచ్చేందుకు ఉన్న వివిధ కారణాలు చూద్దాం...గోరుచుట్టుకు కారణాలుగోర్లు సరిగ్గా కత్తిరించుకోకపోవడం అసాధారణమైన గోర్లు బొటనవేలిపై బాగా ఒత్తిడి కలిగించే పాదరక్షలు వేసుకోవడం వల్ల బొటనవేలికి గాయాలైనప్పుడు అపరిశుభ్రమైన పాదాలు వంశపారంపర్య కారణాలుదీని లక్షణాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం..గోరుచుట్టూ లక్షణాలు సాధారణం నుంచి తీవ్రస్థాయి దాకా ఉండొచ్చు. చుట్టూ ఉన్న చర్మం కమిలిపోయి, నొప్పి ఏర్పడవచ్చు. గోరు చుట్టూ చీము ఏర్పడవచ్చు. రక్తం రావచ్చు,దీన్ని ఇలాగే వదిలేస్తే సమస్య, నొప్పి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉండొచ్చు. ఒక వేళ మీరు సహజంగా ఈ నొప్పికి పరిష్కారం వెతకాలని భావిస్తుంటే ఇదే సరైన కథనం. నొప్పిని ఇంట్లోనే ఎలా తగ్గించుకోవచ్చు కొన్ని పరిష్కార మార్గాలను చూడండి... నచ్చితే ట్రై చేయండి. 1. ఆరోగ్యకర తైలాలు1 టీ ట్రీ తైలంటీ ట్రీ ఆయిల్‌ను 2 లేదా 3 చుక్కలు తీసుకోవాలి. దీనికి జతగా కావాలంటే కొబ్బరి నూనె వాడొచ్చు. చేతి వేలిపై కొద్దిగా టీ ట్రీ ఆయిల్ తీసుకొని నేరుగా గోరుచుట్టు పైన రాయాలి. మీది మృదువైన చర్మమైతే ఏదైనా క్యారియర్ ఆయిల్‌ను జతచేర్చుకోవచ్చు. ఇలా రోజుకు రెండు సార్లు చేస్తే సరి.టీ ట్రీ ఆయిల్ మంచి యాంటీ సెప్టిక్‌లా పనిచేస్తుంది. మున్ముందు ఇన్ఫెక్షన్ రాకుండా నిరోధిస్తుంది. అంతేకాదు ఈ నూనెకు యాంటీ బ్యాక్టీరియా, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. తద్వారా ఆ ప్రాంతంలో ఇన్ఫెక్షన్ రాకుండా నిరోధిస్తుంది.పెప్పర్‌మింట్ ఆయిల్ముందుగా పాదాలను కాసిన్ని నీళ్లలో నానేలా ఉంచాలి. ఆ తర్వాత పాదాలను శుభ్రంగా తుడిచి పొడిగా ఉండేలా చేసుకోవాలి. గోరుచుట్టు ఉన్న ప్రాంతంలో పెప్పర్‌మింట్ ఆయిల్ వేసి మర్దన చేయాలి. ఇలా రోజుకు రెండు సార్లు చేస్తే ఫలితం కనిపిస్తుంది.పెప్పర్‌మింట్ ఆయిల్‌లో ఉండే పుదీన నొప్పి నివారిణిలా పనిచేస్తుంది. అంతే కాదు ఇది కొన్నిరాంటీబ్యాక్టీరియల్ గుణాలుంటాయి. మరింత ఇన్ఫెక్షన్‌కు గురికాకుండా కాపాడుతుంది. 2. బేకింగ్ సోడాఅర టీ స్పూన్ బేకింగ్ సోడా, కొద్ది చుక్కల నీరు, బ్యాండేజ్ కావాలి.ముందుగా బేకింగ్ సోడాను కొద్దిగా నీళ్లలో వేసి మెత్తని పేస్టులా చేసుకోవాలి. గోరుచుట్టు దీన్ని పూతలా పూసి బ్యాండేజ్ కట్టాలి. ఇలా రోజుకు 1 లేదా 2 సార్లు చేస్తే ఫలితముంటుంది.బేకింగ్ సోడా సహజసిద్ధంగానే యాంటీ సెప్టిక్ గుణాలుంటాయి. ఇవి గోరుచుట్టును నివారించగలదు. అంతే కాదు యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు కూడా బేకింగ్ సోడాకు ఉన్నాయి. అందుకే ఇది గోరుచుట్టుకు మంచి పరిష్కారం కాగలదు. 3. ఎప్సమ్ సాల్ట్ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్ల ఎప్సమ్ సాల్ట్ ను ఒక పెద్ద బకెట్ నీటిలో వేయండి. దీంట్లో మీ పాదాలను 15 నుంచి 20 నిమిషాల వరకు ఉంచండి. ఇలా రోజుకు 2 లేదా 3 సార్లు చేయాలి. ఎప్సమ్ సాల్ట్‌లో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. ఇది ఇన్ ఫ్లమేషన్ తో పోరాడి నొప్పిని తగ్గిస్తుంది. ఏవైనా వాపు ఏర్పడినా వెంటనే తగ్గిపోతుంది. 4. కొబ్బరి నూనెలేత కొబ్బరి నూనెను తీసుకొని గోరుచుట్టు ఉన్న ప్రాంతంలో మృదువుగా మర్దనా చేసుకోవాలి. ఇలా రోజుకు రెండుసార్లు చేస్తు ఫలితముంటుంది.కొబ్బరి నూనెలో అపారమైన ఔషధ గుణాలుంటాయి. కొన్ని రకాల ఫ్యాటీ ఆమ్లాలు లారిక్ యాసిడ్, క్యాప్రిలిక్ యాసిడ్‌లు ఉండటం వల్ల అవి చర్మానికి మంచి చేస్తాయి. వీటిలో యాంటీ ఫంగల్, అనాల్జిసిక్, యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలుంటాయి. ఇవి గోరుచట్టు నొప్పిని తగ్గించడంలో సహకరిస్తాయి. 5. యాపిల్ సిడార్ వెనిగర్ఒక కాటన్ బాల్ తీసుకొని కొద్దిగా యాపిల్ సిడార్ వెనిగర్‌లో ముంచాలి. దీన్ని నేరుగా గోరుచుట్టు ఉన్న ప్రాంతంలో రాయాలి. ఇలా రోజుకు రెండుసార్లు చేస్తే బాగుంటుంది.గోరుచుట్టు సమస్యకు యాపిల్ సిడార్ వెనిగర్ చక్కని పరిష్కారం. దీనికి శక్తివంతమైన యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలుంటాయి. ఇవి నొప్పిని సులువుగా తగ్గిస్తాయి. అంతే కాదు యాంటీ మైక్రోబియల్ గుణాల వల్ల గోరును బ్యాక్టీరియా, ఫంగస్ ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. 6. వెల్లుల్లివెల్లుల్లి ముక్కలను మెత్తగా నూరి పెట్టుకోవాలి. దీన్ని నొప్పి ఉన్న ప్రాంతంలో రాయాలి. ఆ తర్వాత బ్యాండేజీతో కట్టు కట్టాలి. ఇలా చేసి రాత్రంతా వదిలేయాలి. ప్రతి రోజు పడుకునే ముందు ఇలా చేయడం వల్ల త్వరలోనే నొప్పి తగ్గుతుంది.వెల్లుల్లిలో అల్లిసిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది యాంటీ మైక్రోబియల్ గుణాలు కలిగినది. గోరుచుట్టు వస్తే ఇన్‌ఫెక్షన్ల నుంచి వెల్లుల్లి కాపాడుతుంది. అంతేకాదు త్వరగా కోలుకునేలాగాను చేస్తుంది. 7. హైడ్రోజన్ పెరాక్సైడ్3 శాతం హైడ్రోజన్ పెరాక్సైడ్ ద్రావణం అర కప్పు తీసుకొని అర బకెట్ గోరువెచ్చని నీటిలో కలపాలి. దీంట్లో 15 నుంచి 20 నిమిషాల పాటు పాదాలను ఉంచి శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజుకు 2 లేదా 3 సార్లు చేయడం మంచిది.హైడ్రోజన్ పెరాక్సైడ్ సహజ డిస్ ఇన్‌ఫెక్టెంట్. గాయాలను మాన్పించేందుకు దీన్ని ఉపయోగిస్తారు. యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలను ఇది కలిగిఉంది. అందుకే గోరుచుట్టుకు హైడ్రోజన్ పెరాక్సైడ్‌ను చక్కగా వాడుకోవచ్చు. 8. పసుపుఒక టీ స్పూన్ పసుపు తీసుకొని దాంట్లో తగినంత నీరు పోసి మెత్తని పేస్టులా చేసుకోవాలి. ఆ తర్వాత దీన్ని గోరుచుట్టుకు రాయాలి. ఇలా రోజులో ఒకటి లేదా రెండు సార్లు చేస్తుండాలి.పసుపులో కుర్‌కుమిన్ అనే పదార్థాం యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు కలిగి ఉంటాయి. ఇది నొప్పిని తగ్గించగలవు. అంతే కాదు తొందర్లోనే గోరుచుట్టు మటుమాయమై నొప్పి పూర్తిగా తగ్గిపోతుంది. 9. నిమ్మరసంతాజా నిమ్మరసం తీసి గోరుచుట్టుకు రాయాలి. దానిపైన బ్యాండేజీ వేసి రాత్రంతా అలాగే ఉంచేయాలి. సాధారణంగా రాత్రి పడుకోబోయే ముందు ఇలా చేయడం మంచిది.నిమ్మరసంలో ఉండే యాసిడ్ గుణాలు బ్యాక్టీరియాను సులువుగా చంపేయగలదు. నిమ్మలో యాంటీ ఫంగల్ గుణాలు సైతం ఉంటాయి. అవి ఫంగస్ దరిచేయకుండా చేయగలదు. 10. లిస్టరీన్ఒక టేబుల్ స్పూన్ లిస్టరీన్‌కు ఒక టేబుల్ స్పూన్ నీళ్లు కలపండి. కాటన్ ముద్ద తీసుకొని ఈ మిశ్రమంలో ముంచండి. ఆ తర్వాత గోరుచుట్టు రాయాలి. ఇలా రోజుకు 2 లేదా 3 సార్లు చేయడం వల్ల ఫలితాలు వస్తాయి.లిస్టరీన్‌లో మెంథాల్, యూకలిప్టస్ లాంటి మంచి ద్రావణాలు ఉంటాయి. లిస్టరీన్ యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు కలిగి ఉన్నాయి. భవిష్యత్‌లో ఏ సమస్యలు రాకుండా చూసుకోగలదు. 11. ఉల్లిపాయలుసన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్క ఒకటి తీసుకొని నొప్పి ఉన్న ప్రాంతంలో నేరుగా రాయాలి. దానిపైన బ్యాండేజీ కట్టేయాలి. ఇలా ప్రతి రాత్రి పడుకోబోయే చేసుకుంటే మంచిది.ఉల్లిపాయలు గోరుచుట్టు సమస్యకు మంచి పరిష్కారం. ఉల్లిపాయల్లో అల్లీసెపిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది యాంటీ ఫంగల్ గుణాలు కలిగి ఉంటాయి. అంతే కాదు యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లమెటరీ గుణాలు సైతం ఉంటాయి. దీన్ని మంచి నొప్పి నివారణకుఉపయోగించవచ్చు.మరి ఇవన్నీ గోరుచుట్టు సమస్యకు పరిష్కార మార్గాలు. వీటిలో ఏదైనా ఒకదాన్ని పాటిస్తే మంచిది.నివారణ మార్గాలు× గోర్లను ఎప్పుడు వంకర్లు పోకుండా నిలువుగా కత్తిరించుకోవాలి.× మరీ చిన్నగా కట్ చేసుకోకుండా జాగ్రత్తపడండి.× మీకు సరిపోయే షూలను మాత్రమే ధరించండి.× అవసరమైతే గోర్లకు రక్షణ కవచాన్ని ధరించండి.ఒక వేళ మరీ వంకరగా లేదా దళసరిగా గోర్లు ఉంటే, సర్జరీ చేయించుకోవడం మేలు. ఇవన్నీ పాటించినా కూడా గోరుచుట్టు సమస్య తగ్గకపోతే డాక్టరును సంప్రదించడం మేలు.వైద్యుడ్ని సంప్రదించండి..ఇన్ని చిట్కాలు పాటించినా గోరుచుట్టు తగ్గకపోతే వైద్యుడ్ని సంప్రదించడం మేలు.గోరుచుట్టు సమస్యతో చీము కారుతుంటే వెంటనే డాక్టర్‌కు చూపించుకోవాలి. లేదా డయాబెటిస్ తో బాధపడేవారికి రక్తం ఎక్కువగా కారుతుంది. అలాంటి వారు కూడా ఒక సారి డాక్టర్‌ను కలవాలి. ఇక గోరుచుట్టు వల్ల సమస్యలతో పాటు చాలా ఇబ్బందిగా ఉంటుంది. అలాంటివారు జాగు చేయకుండా ఏదో ఒకరకంగా తగ్గించుకునే ప్రయత్నంచేస్తుండాలి.

## నిద్రలేమిని పోగొట్టేందుకు, ఈ 9 అద్భుతమైన టీలను తాగండి !



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): నిద్రలేమి మీ పనితీరును ఎక్కువగా ప్రభావితం చేసే సమస్యలో చాలా ప్రధానమైనది. నిద్రలేమి వల్ల మీరు సరిగా నిద్రించలేని ఫలితంగా మగతను కలిగివుంటారు. నిద్రలేమి సమస్య సంభవించడానికి అనేక కారణాలు ఉన్నాయి, దానిని సమర్ధవంతంగా ఎదుర్కొనే కొన్ని రకాల హెర్బల్ టీలను గూర్చి ఇక్కడ మనము చర్చించుకోబోతున్నాము !సైనస్ అలెర్జీలు, జీర్ణశయాంతర సమస్యలు, ఆర్థరైటిస్, ఎండోక్రైన్ సమస్యలు, ఉబ్బసం, నరాల తీవ్రతలు, దీర్ఘకాలిక నొప్పులు ఇ వెన్ను నొప్పి వంటివి కొన్ని కారణాల వల్ల నిద్రలేమి అనేది సంభవించవచ్చు.అయినప్పటికీ, దీర్ఘకాలిక ఉన్న నిద్రలేమికి గల ప్రధాన కారణాలు ఆందోళన, ఒత్తిడి, నిరాశ (లేదా) అనారోగ్యం వంటివి ఉండవచ్చు. నిద్రలేమి కూడా ఆందోళనను, ఒత్తిడిని ఇ అధ్వాన్నంగా ఉండే నిస్పృహ లక్షణాలను కలిగించవచ్చు. ఇతర మానసిక ఇ భావోద్వేగాలకు కారణాలైన కోపం, ఆందోళన, బైపోలార్ డిజార్డర్, మానసిక గాయం ఇ విచారం వంటివన్ని నిద్రలేమి వల్లే ఎదురవుతాయి. హెర్బల్ టీలు, వివిధ రకాల ఆరోగ్య ప్రయోజనాలను కలుగజేసే లక్షణాలతో పూర్తిగా నిండి ఉన్నాయి. వేలాది సంవత్సరాలుగా వివిధ రకాలైన వ్యాధులను నయం చేసే సహజమైన నివారిణిగా ఉంది.నిద్రలేమిని ఎదుర్కొనే ఉత్తమ టీల గూర్చి ఇక్కడ వివరించబడ్డాయి.నిద్రలేమిని పోగొట్టేందుకు, ఈ 9 అద్భుతమైన టీలను తాగండి ! 1. చమోమిలే-టీ :చమోమిలే-టీ, నిద్రలేమికి సహాయపడే కారకాలతో పోరాడుతుంది. ఇది ఇతర నివారణ లక్షణాలను కలిగి ఉండటంతో పాటు, నిద్రావస్థను నియంత్రించడంలో సహాయపడుతుంది. చమోమిలే-టీను నిద్ర-ప్రేరేపిత పానీయంగా భావిస్తారు. నిద్రించడానికి ముందు ఒక కప్పు చమోమిలే-టీను తాగడం వల్ల మీరు మంచి ఉపశమనాన్ని పొందగలుగుతారు, ఎందుకంటే వీటిలో స్వస్థత పరిచే లక్షణాలతో పూర్తిగా నిండి ఉన్నాది. చమోమిలే-టీ గొంతు నొప్పిని తగ్గించే యాంటీ ఇన్ఫమేటరీ ఏజెంట్గా పనిచేస్తుంది. 2. పసుపు :నిద్రలేమిని ఎదుర్కోవడంలో పసుపు కూడా సహాయకారిగా ఉంటుంది. ఇది వాపులను తగ్గిస్తుంది, మీ రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది, కాలేయ నిర్విషీకరణలో (వ్యర్థాలను బయటకు పంపించడంలో) సహాయపడుతుంది, మీ రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది, మీ జీర్ణ వ్యవస్థను పనితీరును తేలిక చేస్తుంది. అలాగే మీరు వేగంగా నిద్రపోవడానికి సహాయపడటంతో పాటు, మేల్కొనేటప్పుడు మిమ్మల్ని చైతన్యవంతులుగా వుండేటట్లు చేస్తుంది. సాయంత్ర వేళలో, ఒక గ్లాసు వెచ్చని పాలలో కొద్దిగా పసుపును జోడించి తీసుకోవడం వల్ల మీరు రాత్రి వేళలో ఎలాంటి నిద్రాభంగం లేకుండా హాయిగా పడుకోవటానికి సహాయపడుతుంది. ఒక చిన్న గిన్నెలో బాదం పాలును తీసుకుని వాటికి పసుపు, ఏలకులు ఇ పచ్చి తేనెను కలిపి తీసుకోవడం వల్ల మీరు మరింత ఆరోగ్యవంతులుగా ఉంటారు. 3. వాలెరియన్-రూట్-టీ :వాలెరియన్ రూట్లో ఉపశమన ప్రభావాలతో పాటు, ఆందోళన వ్యతిరేక సామర్థ్యాలను కలిగి ఉన్నందున దీనిని చాలామంది ప్రజలు ఇ వైద్యులు ఉపయోగిస్తారు. ఇది లినిరిన్ అని పిలివబడే ఒక రసాయనాన్ని కలిగి ఉంటుంది, ఇది శరీరంలో ఉపశమన ప్రభావాన్ని చూపుతుంది. పరిశోధకులు చేసిన అధ్యయనం ప్రకారం, వాలెరియన్-రూట్-టీను మిమ్మల్ని త్వరగా నిద్రించేలా చేసి, మీ నిద్రావస్థ నాణ్యతను మెరుగుపరుస్తుంది. కాబట్టి మీరు నిద్రలోకి జారటానికి కష్టంగా ఉంటే, మీరు దీనికోసమే వెతకాల్సి ఉంటుంది. 4. లెమన్-బామ్-టీ :లెమన్ బామ్ టీ కూడా ఒత్తిడిని, అజీర్ణమును, ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది మీ నిద్రను పెంచుతుంది ఇ చల్లటి గొంతు ప్రభావాలను వేగంగా నయం చేయడంలో సహాయపడుతుంది. ఈ లెమన్-బామ్-టీ నిద్రలేమికి ఒక అద్భుతమైన హెర్బ్గా పనిచేస్తుంది, అలాగే ఇది చమోమిలే ఇ వలేరియన్ వంటి ఇతర మూలికలతో కలిపి ఉన్నప్పుడు, ఇది మంచి నిద్ర-ప్రేరేపిత లక్షణాలను కలగచేస్తుంది. లెమన్-బామ్ అనేది ఒక మూలికల జాతికి చెందిన సభ్యత్వం కలిగి ఉండటం వల్ల దీనిని ఔషధాలలోనూ, వంటలోనూ ఉపయోగిస్తారు. 5. లైమ్-బ్లోసమ్-టీ :ఈ లైమ్-బ్లోసమ్-టీ అనేది కేవలం నిద్రలేమిని పరిగణించడమే కాకుండా ఆందోళనను, భయము ఇ ధమనులలో పెరిగిన ఒత్తిడిని కూడా నివారిస్తుంది. దీర్ఘకాలిక అలసటను దూరం చేసేందుకు ఈ మూలికా టీను అందరి కోసం సిఫార్సు చేయబడింది, ఎందుకంటే ఇది ఒత్తిడులను ఇ ఇతర శోథలను తొలగిస్తుంది. నిద్రించే ముందు ఈ టీను తాగడం వల్ల మీ నాడీవ్యవస్థపై ఎటువంటి దుష్ప్రభావాలను కలిగించకుండా లోతైన సంతృప్తినిచ్చే నిద్రను ప్రేరేపిస్తుంది. 6. లావెండర్-టీ :లావెండర్ అనే హెర్బ్, సుగంధ భరితమైన ఇ సున్నితమైన సువాసనను కలిగి ఉన్నట్లుగా ప్రసిద్ధికెక్కింది. దీనిలో ఉండే ఔషధ లక్షణాలు అద్భుతమైనవి కావున, మీ నిద్రలేమిని నయం చేయగలవు. ఒక కప్పు లావెన్డర్-టీ మీ శరీరమును, మనసును తేలిక చేసి, సులభంగా నిద్రపోవటానికి సహాయపడుతుంది. శ్వాసనాళముల వాపును, ఉబ్బసమును ఇ జలుబు వంటి ప్రభావాలను తగ్గించడానికి లావెండర్-టీను ఛాతీపై కూడా అప్లై చేసుకోవచ్చు. 7. బనానా-టీ :ఇది మీకు వింతగా అనిపించవచ్చు కానీ, ఈ బనానా-టీ నిజంగా నిద్రలేమికి బాగా సహాయపడుతుంది. నిద్రపోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నవారికి అరటితొక్కతో చేసిన టీ చాలా ప్రయోజనకారిగా ఉంటుంది. అరటి తొక్కలో పొటాషియం ఇ మెగ్నీషియంలో పుష్కలంగా ఉంటాయి; అందులో గల మెగ్నీషియం నిద్ర నాణ్యతను మెరుగుపడేలా చేస్తుంది. ఈ టీ తాగుతూ ఉండటం వల్ల మీ రక్తనాళాలకు, కండరాలకు విశ్రాంతిని చేయ కూర్చడంలో సహాయపడుతుంది. 8. పాషన్-ఫ్లవర్ టీ :ఈ పాషన్-ఫ్లవర్ టీ, మీలో ఉన్న ఆందోళనలను ఉపసంహరించి, మంచి నిద్రను కలిగించడం కోసం సంప్రదాయబద్ధంగా వినియోగించబడుతున్నది. ఈ టీను తాగటం వల్ల నిద్రలేమికి శక్తివంతమైన చికిత్సను చేయడంతో పాటు, నాణ్యమైన నిద్రను మీకు మెరుగుపరచగలదని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఒక వారంపాటు ఈ టీను క్రమం తప్పకుండా తాగేవారిని, తాగని వారితో పోల్చితే మెరుగైన నిద్రను కలిగి ఉన్నారు. 9. దాల్చినచెక్క-టీ :దాల్చినచెక్క ఆరోగ్యకరమైన ప్రయోజనాలను కలిగి ఉంది. అది నిద్రలేమి సమస్యకు మాత్రమే చికిత్సను చేయకుండా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది, శరీర బరువును తగ్గించడం, కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడం, మీలో రోగనిరోధక వ్యవస్థను పెంపొందించడం, జీర్ణక్రియను మెరుగుపరచడం, వాపులను తగ్గించడం మొదలైన వాటిని కూడా చేస్తుంది. మీరు నిద్రపోతున్నప్పుడు ఆ సౌకర్యాన్ని కలిగి ఉంటే, దాల్చినచెక్కతో చేసిన టీను తాగండి. ఇది మీకు వేగవంతమైన నిద్రను కలిగించి, మీ నిద్రను మెరుగుపరచడంలో సహాయం చేస్తుంది.

## చర్మంపై నల్లమచ్చలు పోయేందుకు కొన్ని టిప్స్



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): అమ్మాయిలకు యుక్తవయసులో చర్మంపై నల్లమచ్చలు వస్తుంటాయి. వాటిని తొలగించుకునేందుకు కొన్ని చిట్కాలు పాటిస్తే చాలు. ఒక చెంచా తేనె, ఒక గుడ్డు తెల్లసొనను బాగా కలిపి ముఖానికి పట్టించాలి. ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రంగా కడుగాలి. వారానికి రెండుసార్లు ఇలా చేయడం వల్ల నల్లమచ్చలు, మృతకణాలు తొలిగిపోతాయి. ఒక చెంచా పసుపు, రెండు చెంచాల పుదీనా రసంలో కలుపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి 15 నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోవాలి. తగినన్ని మెంతి ఆకులను పేస్టులా చేసుకొని ముఖానికి పట్టించాలి. పది నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోవాలి.

## దూసరి తీగతో కీళ్ల వాతం తగ్గుతుంది.!



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): కొన్నిచెట్ల ఆకులు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అందులో దూసరితీగ చెట్టు ఒకటి. వాటి ఆకులను దంచి రసం తీసి, అందులో చక్కెర కలిపి ప్రతి రోజూ ఒక స్పూను చొప్పున 15 రోజుల పాటు తింటే, తెల్లబట్ట త గ్గడంతో పాటు బహిష్టు సమయంలో వచ్చే కడుపు నొప్పి నివారణ అవుతుంది. మూత్ర బంధ సమస్యలు, చురుకు, పోటు, మంట తగ్గి మూత్ర విసర్జన సాఫీగా సాగుతుంది. ఈ చెట్టు వేళ్ల కషాయానికి సమానంగా ఆవు పాలు కలిపి సేవిస్తే మధుమేహం అదుపులో ఉంటుంది. దీని దుంపను మెత్తగా దంచి తగు మాత్రం పటిక బెల్లం కలిపి సేవిస్తే గనేరియా తగ్గిపోతుంది.

## మార్పు అవసరమే..

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): 'ఉదయాన్నే నిద్రలేవడం, ఉద్యోగానికి వెళ్లడం, నిద్రపోవడం.మళ్లీ లేవడం' దినచర్య ఇలానే ఉంటే విసుగెందుకు రాదు. అందుకే కొన్ని మార్పులు చేసుకుని చూడండి.చదువుకునే రోజుల్లో కొన్ని ఆసక్తులుంటాయి. అవి డ్యాన్స్, పాటలూ ఏవైనా కావొచ్చు. కానీ పెళ్లయ్యాక అన్నీ వదిలేస్తాం. అప్పుడే విసుగొస్తుంది. తిరిగి ఉత్తేజం పొందాలంటే పనిచేస్తూనే ఓ రాగం తీయడం, కాలు కదపడం తప్పేంకాదు.చాలామందికి వంటలు చేయడమన్నా, దాంట్లో ప్రయోగాలు చేయడమన్నా ఇష్టం ఉంటుంది.

కానీ, ఉద్యోగంలో చేరాక ఏదో ఒకటి చేసేద్దాంలే అనే ఆలోచన మొదలవుతుంది. ఆ ఆసక్తి పోకుండా ఉండాలంటే వారానికోసారైనా వంటగదిలో ప్రయోగాలు చేయగలిగితే ఎంతో సంతృప్తి.రోజూ కాసేపు పచ్చని మొక్కలకోసం సమయం కేటాయించండి. దానివల్ల మానసిక ప్రశాంతత దొరుకుతుంది. ఏదో పెద్ద పెరడు ఉండాలని కాదు. వంటగది కిటికీలోనో, ఆరుబయట హ్యాంగింగ్ పాట్స్‌లోనో రెండు మొక్కలు పెంచుకున్నా చాలు. వాటి పెంపకం విషయంలో మాత్రం శ్రద్ధ చూపండి.

## కదులుతున్న దంతాలకు కొన్ని చిట్కాలు



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): మీకు దంతాలు కదులుతున్నాయా.. కొన్ని చిట్కాలు పాటిస్తే దంతాలు బలంగా ఉంటాయి. ముల్లంగి గింజలను రోజుకు ఒకసారి నోట్లో వేసుకునినములుతూ ఉంటే దంతాలు గట్టిపడతాయి. పొగడ చెట్టు బెరడును నమిలితే, కదిలే దంతాలన్నీగట్టిపడటంతో పాటు తెల్లగా మెరుస్తాయి. నువ్వుల నూనెతో సైందవ లవణం వేసి కాసేపు పుక్కిలిస్తే కొద్ది రోజుల్లోనే దంతాల చిగుర్లు గట్టిపడతాయి. సుగంధిపాల ఆకును నూరి, పిప్పి పన్ను సందులో పెడితే, పిప్పి పోవడంతో పాటు వెంటనే దంతం గట్టిపడుతుంది.

## స్ప్రింగ్‌రోల్ తయారీ..

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): కావల్సినవి: ర్యాపింగ్(చుట్టడం)కోసం: మైదా- కప్పు, నూనె- మూడు చెంచాలు, ఉప్పు- రుచికి సరిపడా, వేడినీళ్లు- అరకప్పు.ఫిల్లింగ్ కోసం: ఉల్లిపాయ-ఒకటి పెద్దది, అల్లం, వెల్లుల్లి తరుగు- చెంచా, ఎముకల్లేని చికెన్ ముక్కలు- రెండు మధ్యస్థంగా ఉండేవి, క్యారెట్- ఒకటి, క్యాబేజీ తరుగు- కప్పు, క్యాప్సికం- ఒకటి చిన్నది, ఉల్లికాడలు- రెండు, సోయాసాస్- చెంచా, ఉప్పు- చెంచా, నూనె- వేయించడానికి సరిపడా, మిరియాలపొడి - చెంచా.తయారీ: ఓ గిన్నెలో రెండు చెంచాల మైదా తప్ప మిగిలిన దాన్ని తీసుకుని అందులో నూనె, నీళ్లూ, ఉప్పు తీసుకుని పిండిలా కలుపుకోవాలి. దీనిపై ఒక తడిబట్టను కప్పి ఇరవై నిమిషాలు నాననివ్వాలి. ఇప్పుడు బాణలిని పొయ్యిమీద పెట్టి రెండు చెంచాల నూనె వేయాలి. అది వేడయ్యాక ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి. దానిలోనే అల్లం, వెల్లులి తరుగు కూడా వేసుకుని రెండు నిమిషాలు పాటూ వేయించుకోవాలి. తరవాత చికెన్ ముక్కలూ, ఉప్పూ, మిరియాలపొడి వేసుకోవాలి. చికెన్‌సగం ఉడికాక క్యాబేజీ, క్యారెట్, క్యాప్సికం, ఉల్లికాడల తరుగు వేసి మూత పెట్టేయాలి. అన్నీ ఉడికాక.. సోయాసాస్ కలిపి రెండు నిమిషాలయ్యాక దింపేయాలి. కలిపిన పిండిని తీసుకుని ఉండలుగా చేసుకోవాలి. మిగిలిన మైదాను నీళ్లతో జిగురులా కలుపుకోవాలి. ఒక ఉండను తీసుకుని చిన్న చపాతీలా ఒత్తుకుని కొద్దిగా చికెన్ మిశ్రమాన్ని ఉంచి రోల్‌లా చుట్టేయాలి. అంచులు వూడిరాకుండా మైదాతో అతికించాలి. ఇలాగే మిగిలిన పిండినీ చేసుకోవాలి. వీటిని కాగుతోన్న నూనెలో వేసి ఎర్రగా వేయించుకుని తీసుకుంటే చాలు.



# సినిమా



# చెప్తే అర్థం కాదా? వాడితో నన్ను కలుపుతావేంటి? సిగ్గుగా లేదా? నటి ఫైర్



బాలీవుడ్ నటి అమృత అరోరా సోదరి, నటి ప్రీతిక రావు ఓ నెటిజన్‌పై భగ్గుమంది. వద్దంటున్నా వినకుండా నటుడు హర్షద్ అరోరాతో కలిసున్న వీడియోను పదేపదే షేర్ చేయడంపై అసహనం వ్యక్తం చేసింది. ఒకసారి చెప్తే అర్థం కాదా? అంటూ విరుచుకుపడింది. హర్షద్ అరోరా, ప్రతీక రావు బెయింటెహా సీరియల్‌లో కలిసి నటించారు. అందులోని సీన్లను ఓ అభిమాని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. అవి ప్రీతికకు నచ్చలేదు. వాటిని తీసేయమని కోరింది. దీంతో సదరు అభిమాని.. పదేళ్ల క్రితం మీరు అతడితో కలిసి నటించినప్పుడు లేని బాధ ఇప్పుడెందుకు? అని ప్రశ్నించాడు.

**బుర్ర లేదా? చెప్తే అర్థం కాదా?**

అందుకామె.. ఓరి నీ తెలివితక్కువవాడా.. నీకేం చెప్పినా అర్థం కాదు. కొన్ని సన్నివేశాలు సడన్‌గా చెప్పి చేయమంటారు. అందుకే నేను టీవీలో అలాంటి సీన్లలో నటించాను. అంతమాత్రానికి ఆ సీన్ వీడియోలను పదేపదే షేర్ చేయాల్సిన అవసరం ఏంటి? నిన్ను చూస్తే సిగ్గుగా ఉంది. ఇండస్ట్రీలో కొత్తగా ఎవరొస్తే వారితో పడక పంచుకునే వ్యక్తి తను.. అలాంటివాడితో కలిసి నటించిన వీడియోలు పోస్ట్ చేయొద్దని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవే.. నా మనసుకు నచ్చని పని చేస్తున్నావు. అందుకు కర్మ అనుభవిస్తావ్. బెయింటెహా సీరియల్‌లో 95 శాతం వరకు సాధారణ సీన్లే ఉంటాయి. కేవలం 5 శాతం మాత్రమే ఎక్కువ సాన్నిహిత్యంతో ఉన్న సన్నివేశాలున్నాయి. నా మాట లెక్క చేయకుండా వాటిని షేర్ చేస్తూనే ఉన్నావ్.. ఇంతకింతా అనుభవిస్తావ్ అని శపించింది. ఈ చాటింగ్‌కు సంబంధించిన స్క్రీన్‌షాట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బెయింటెహా సీరియల్ 2013లో ప్రసారమైంది. ఇందులో ప్రీతిక- హర్షద్ జంటగా నటించారు. అప్పట్లో ఈ ధారావాహిక విజయవంతంగా కొనసాగింది. తర్వాత ప్రీతిక.. లవ్ కా హై ఇంతేజార్, లాల్ ఇష్క్ వంటి సీరియల్స్ చేసింది.

# నెల తిరగకుండానే ఓటీటీలో రిలీజైన తెలుగు మూవీ.. ఎక్కడంటే?



వాహనానికి కూడా జీవితం ఉంటే ఎలా ఉంటుంది? అన్న ఆలోచనలో నుంచి పుట్టిందే టుక్ టుక్ మూవీ హర్ష రోషన్ కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు, నిహాల్ కోదాటి, తెలుగమ్మాయి శాన్వీ మేఘన ప్రధాన పాత్రల్లో నటించారు. పూరీ జగన్నాథ్ దగ్గర రచయితగా పని చేసిన సుప్రీత్ కృష్ణ దర్శకత్వం వహించారు. ఆర్‌వైజీ సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీ రాములరెడ్డి నిర్మించారు.

**గత నెలలో థియేటర్లలో.. ఇప్పుడు ఓటీటీలో**

మార్చి 21న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హర్ష రోషన్ హీరోగా నటించిన కోర్ట్ ఘన విజయం సాధించడంతో ఆ ప్రభావం ఈ సినిమాపై కూడా ఉంటుందనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం రాబట్టుకోలేకపోయింది. అయితే నటీనటుల పర్ఫామెన్స్‌కు మాత్రం మంచి మార్కులు పడ్డాయి. తాజాగా ఈ సినిమా నెల తిరగకుండానే ఓటీటీలోకి వచ్చేసింది. ఎటువంటి ముందస్తు ప్రకటన లేకుండా సైలెంట్‌గా ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమ్ అవుతోంది.

**కథేంటంటే?**

ముగ్గురు టీనేజ్ కుర్రాళ్లు (హర్ష్ రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు) డబ్బు కోసం వినాయకుడి విగ్రహం పెట్టి వినాయకచవితి చేస్తారు. వినాయక నిమజ్జనానికి బండి దొరకకపోవడంతో ఓ పాత స్కూటర్‌ను తెచ్చుకుని ముగ్గురూ కూర్చునే టుక్ టుక్ బండిలా తయారు చేస్తారు. ఆ బండిలోనే వినాయకుడి నిమజ్జనం ఊరేగింపు చేస్తారు. ఆ తెల్లవారు నుంచి ఆ బండి దానంతటదే ఆన్ అవుతుంది. తిరుగుతుంది. దీంతో ఆ స్కూటర్‌లో దేవుడు ఉన్నాడని భావిస్తారు. మరి నిజంగానే అందులోకి దేవుడు ప్రవేశించాడా? లేక ఆత్మనా? అసలు ఆ ఆత్మ ఎవరిది? ఆ స్కూటర్‌ను ఏం చేశారు? అనేది తెలియాలంటే ఓటీటీలో సినిమా చూడాల్సిందే!



# ‘కేసరి 2’ ఇంట్రో మిస్ అవ్వకండి..

## అభిమానులకు అక్షయ్ రిక్వెస్ట్

బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘కేసరి చాప్టర్ 2’ అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ జలియన్ వాలాబాగ్ అనేది ట్యాగ్‌లైన్. మాధవన్, రెజీనా కసాండ్రా, అనన్య పాండే కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు కరణ్ సింగ్ త్యాగీ దర్శకత్వం వహిస్తుండగా.. ధర్మ ప్రోడక్షన్ బ్యానర్‌పై కరణ్ జోహార్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. సమ్మర్ కానుకగా ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమాకు సంబంధించి అభిమానులకు ఒక రిక్వెస్ట్ చేశాడు అక్షయ్ కుమార్. ఈ సినిమా చూసేవారు ఇంట్రో మిస్ అవ్వకండంటూ తెలిపాడు. ఈ సినిమా చూడటానికి వచ్చే వారందరికీ నా విజ్ఞప్తి ఏమిటంటే.. దయచేసి ‘కేసరి 2’ ఇంట్రో మిస్ అవ్వకండి. ఈ సినిమాలోని మొదటి 10 నిమిషాలు చాలా ముఖ్యమైనవి. మీ కెమెరా ద్వారా ఇది ప్రతి ఒక్కరికీ చేరుతుందని నాకు నమ్మకం ఉంది. ఈ సినిమా చూడాలని నిర్ణయించుకున్నవారు ఆలస్యంగా రాకూడదని తెలుసుకోవాలి. సరైన సమయంలో రావాలి. ఈ సినిమా యొక్క కథ ఆ 10 నిమిషాలు నుంచే ప్రారంభమవుతుందంటూ అక్షయ్ చెప్పుకోచ్చాడు.



# ఉత్తరాఖండ్‌లో నా పేరుతో గుడి ఉంది ఊర్వశీ రౌతేలా

బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా మరోసారి తన వ్యాఖ్యలతో ఆన్‌లైన్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ‘డాకు మహారాజ్’ సినిమాతో నవ్వులపాలైన ఈ నటి, ఇప్పుడు నమ్మశక్యం కాని మరో వాదనను తెరపైకి తెచ్చింది. సన్నీ డియోల్, రణదీప్ హుడా నటించిన ‘జాట్’ సినిమాలో ఒక ఐటమ్ సాంగ్ చేసిన ఊర్వశి, తాజాగా తన పేరుతో ఉత్తరాఖండ్‌లో ఒక గుడి ఉందని, ఇప్పుడు దక్షిణ భారతదేశంలో కూడా తన పేరుతో ఒక గుడిని నిర్మించాలని కోరుకుంటున్నట్లు చెప్పింది. ఉత్తరాఖండ్‌లో నా పేరుతో టెంపుల్ ఉంది. మీరు బద్రీనాథ్ టెంపుల్‌కి వెళ్లినప్పుడు, సరిగ్గా దాని పక్కనే అది మీకు కనిపిస్తుంది. ప్రజలు ఆ గుడిలో ప్రార్థనలు చేస్తారని, ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులు కూడా తనను ప్రార్థిస్తారని అలాగే తన ఫోటోలకు పూలమాలలు వేసి ‘దండమమాయి’ అని కోలుస్తారని ఊర్వశి చెప్పింది. నా కోరిక ఏమిటంటే.. గత ఒకటిన్నర సంవత్సరాల వ్యవధిలో మెగాస్టార్ చిరంజీవితో పాటు పవన్ కళ్యాణ్, బాలకృష్ణలతో కలిసి నటించాను. వారికి దక్షిణాదిలో గుళ్లు ఉన్నట్లే.. నా అభిమానుల కోసం కూడా దక్షిణ భారతంలో గుడి ఉండాలని నా కోరిక అని ఊర్వశి చెప్పుకోచ్చింది.

# తువాలులో చారిత్రక ఘట్టం... దేశపు తొలి ఏటీఎం ప్రారంభించిన ప్రధాని


పసిఫిక్ మహాసముద్రంలోని చిన్న ద్వీప దేశం తువాలులో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. దేశ చరిత్రలోనే మొట్టమొదటి ఏటీఎం (ఆటోమేటెడ్ టెల్లర్ మెషీన్) సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ఈ అరుదైన కార్యక్రమానికి ఆ దేశ ప్రధాని ఫెలెటి టెయో స్వయంగా హాజరై, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం విశేషం. ఏప్రిల్ 15న జరిగిన ఈ ప్రారంభోత్సవం, తువాలు దేశానికి ఒక గొప్ప విజయంగా నిలిచింది. ఆస్ట్రేలియా, హవాయి మధ్య ఉన్న తొమ్మిది దీవుల సమూహామే తువాలు. సుమారు 11,200 మంది జనాభా, కేవలం 10 చదరపు మైళ్ల విస్తీర్ణంతో ఇది ప్రపంచంలోని అతి చిన్న దేశాలలో ఒకటిగా ఉంది. ఇన్నాళ్లకు ఇక్కడ తొలి ఏటీఎం ఏర్పాటు కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశ ప్రధాని ఫెలెటి టెయో మాట్లాడుతూ, ఇది దేశ చరిత్రలో చెప్పుకోదగ్గ మైలురాయి అని పేర్కొన్నారు. మార్పునకు ఇది కీలకమైన ముందడుగు అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. నేషనల్ బ్యాంక్ ఆఫ్ తువాలుకు పసిఫిక్ టెక్నాలజీ లిమిటెడ్ సంస్థ సాంకేతిక సహకారం అందించి ఈ ఏటీఎంను ఏర్పాటు చేసింది. మరోవైపు, తువాలు తీవ్రమైన పర్యావరణ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పెరుగుతున్న సముద్ర మట్టాల కారణంగా దేశ భూభాగం క్రమంగా కనుమరుగవుతోంది. ఇప్పటికే రాజధాని ప్రాంతంలోని 40 శాతం మేర సముద్రంలో కలిసిపోయిందని నివేదికలు చెబుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ దశాబ్దం చివరి నాటికి దేశం పూర్తిగా నీట మునిగిపోయే




ప్రమాదం ఉందని, గ్లోబల్ వార్మింగ్‌కు బలయ్యే తొలి దేశంగా తువాలు నిలవనుందని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో, తమ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు తువాలు ప్రభుత్వం రెండేళ్ల క్రితమే ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశాన్ని డిజిటల్ రూపంలో భద్రపరిచేందుకు, 'డిజిటల్ నేషన్'గా మారేందుకు ప్రణాళి కలు సిద్ధం చేసింది. భౌతికంగా తువాలు కనుమరుగైనా, మెటావర్స్ వంటి అధునాతన సాంకేతికత ద్వారా తమ దేశ ప్రకృతి అందాలను, ప్రజల జీవనశైలిని ప్రపంచ పర్యాటకులు వీక్షించేలా ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో, దేశంలో తొలి ఏటీఎం ఏర్పాటు కావడం, డిజిటల్ దిశగా పడుతున్న అడుగుల్లో ఒకటిగా భావిస్తున్నారు.

# అమిత్ షా కాదు.. ఏ షా కూడా తమిళనాడును పాలించలేడు

**చెన్నై:** తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ బీజేపీపై మండిపడ్డారు. ఢిల్లీలోని ఏ శక్తి కూడా దక్షిణాది రాష్ట్రాన్ని ఎప్పటికీ పాలించలేదని అన్నారు. అమిత్ షా కాదు, ఏ షా కూడా తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటు చేయలేడంటూ బీజేపీని సవాల్ చేశారు. తిరువళ్లూరు జిల్లాలో జరిగిన బహిరంగ కార్యక్రమంలో సీఎం ఎంకే స్టాలిన్ మాట్లాడారు. అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తు నేపథ్యంలో 2026 ఎన్నికల్లో తమిళనాడులో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలను ఆయన కొట్టిపారేశారు. 'నేను ఆయన (అమిత్ షా)కు సవాలు విసురుతున్నా. ఢిల్లీ ముందు తమిళనాడు ఎన్నటికీ లొంగదు. ఒక్క అమిత్ షా మాత్రమే కాదు, ఏ షా కూడా తమిళనాడును పాలించలేరు' అని అన్నారు. కాగా, బీజేపీ ఎన్నికల వ్యూహాలను సీఎం స్టాలిన్ తోసిపుచ్చారు. ఈడీ దాడులతో



నేతలను భయపెట్టడం, పార్టీని విచ్ఛిన్నం చేసే ఫార్ములాలు తమిళనాడులో పని చేయవని అన్నారు. 'మీరు కలిగించే అన్ని అడ్డంకులను చట్టబద్ధంగా మేం విచ్ఛిన్నం చేస్తాం. మిమ్మల్ని మీరు మోసం చేసుకోకండి. 2026లో మళ్లీ ద్రవిడ నమూనా ప్రభుత్వమే ఏర్పడుతుంది' అని అన్నారు. మరోవైపు తమిళనాడు ఎప్పుడూ ఢిల్లీ నియంత్రణలో లేదని, అలా ఉండబోదని సీఎం స్టాలిన్ స్పష్టం చేశారు. 'ఢిల్లీ ముందు తలవంచడానికి మేం బానిసలం కాదు. ముత్తువేల్ కరుణానిధి స్టాలిన్ జీవించి ఉన్నంత వరకు మీ ప్రణాళికలు పనిచేయవు' అని అన్నారు. తాము అడిగేవి కేకలు కాదని తమిళనాడు హక్కులని చెప్పారు. 'నేను సీటు కోసం ఎవరి ముందు ఏడవను లేదా మోకాళ్లపై పడను' అని ప్రధాని మోదీకి కౌంటర్ ఇచ్చారు. కాగా, ఆత్మగౌరవం, ధైర్యం, గర్వంతో తమ భూమి నిండి ఉన్నదని స్టాలిన్ అన్నారు. 'ఇక్కడ ఒక్కడిని బెదిరించి, పొత్తులు పెట్టుకుని మీరు గెలువగలరా? మీకు కావాల్సిన వారందరినీ తెచ్చుకోండి.. చూద్దాం' అంటూ బీజేపీకి సవాల్ విసిరారు.

# మస్క్ గురించి పుతిన్ ఆసక్తికర వ్యాఖ్యలు

**ఆశ్చర్యపోతున్న విశ్లేషకులు!**

**ఎలాన్ మస్క్‌ను ప్రశంసించిన రష్యా అధ్యక్షుడు పుతిన్**

**సోవియట్ అంతరిక్ష మార్గదర్శకుడు సెర్గీ కొరోలెవ్‌తో పోలిక**

**అంగారక గ్రహంపై మస్క్ ప్రణాళికలను ప్రస్తావించిన పుతిన్.**

**మస్క్ లాంటి వ్యక్తులు అరుదని, వారి ఆలోచనలు గొప్పవని వ్యాఖ్య.**

టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌పై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అనూహ్యంగా ప్రశంసల వర్షం కురిపించారు. మస్క్‌ను సోవియట్ యూనియన్ అంతరిక్ష ప్రయోగాల ఆద్యుడు, ప్రముఖ ఇంజనీర్ సెర్గీ కొరోలెవ్‌తో పోల్చడం విశేషం. తీవ్రమైన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఉక్రెయిన్ వివాదంపై మస్క్ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తుతున్న తరుణంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రష్యా అంతరిక్ష విధానంపై విద్యార్థులతో జరిగిన ఒక సమావేశంలో పుతిన్ మాట్లాడుతూ ఎలాన్ మస్క్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. అంగారక గ్రహంపై కాలనీ ఏర్పాటు చేయాలనే మస్క్ ప్రతిష్టాత్మక లక్ష్యాలను పుతిన్ గుర్తించారు. "అమెరికాలో ఒక వ్యక్తి ఉన్నారు, ఆయనకు అంగారక గ్రహం అంటే తీవ్రమైన ఆసక్తి అని చెప్పవచ్చు. మానవాళిలో ఇలాంటి వ్యక్తులు చాలా



అరుదుగా కనిపిస్తారు. వారు ఒక నిర్దిష్టమైన ఆలోచనతో నిమగ్నమై ఉంటారు. ఈరోజు వారి ఆలోచనలు నమ్మశక్యంగా అనిపించకపోయినా, కాలక్రమేణా అవి తరచుగా వాస్తవ రూపం దాలుస్తాయి" అంటూ మస్క్‌ను ఉద్దేశించి పుతిన్ వ్యాఖ్యానించినట్లు రష్యా ప్రభుత్వ వార్తా సంస్థ టాస్ వెల్లడించింది. కాగా, ఒక ప్రముఖ పాశ్చాత్య పారిశ్రామికవేత్త పట్ల రష్యా అధినేత ఇలాంటి సానుకూల వ్యాఖ్యలు, ముఖ్యంగా అభినందన పూర్వక వ్యాఖ్యలు చేయడం అరుదని విశ్లేషకులు భావిస్తున్నారు. స్పేస్‌ఎక్స్ సీఈఓగా ఎలాన్ మస్క్ వాణిజ్య అంతరిక్ష పోటీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. పునర్వినియోగ రాకెట్ టెక్నాలజీని అభివృద్ధి చేయడం, నాసా వంటి సంస్థలకు కీలక భాగస్వామిగా మారడం, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి మానవసహిత యాత్రలను విజయవంతంగా నిర్వహించడం వంటి ఘనతలు సాధించారు. అంగారక గ్రహంపై మానవ ఆవాసాలు ఏర్పాటు చేయాలనేది ఆయన చిరకాల స్వప్నం. అయితే, పుతిన్ ఈ ప్రశంసలు చేయడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా మస్క్‌ను 'ఒక అసాధారణ వ్యక్తి' అని అభివర్ణించారు. కానీ, ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో తాజా వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసినప్పటి నుంచి, మస్క్ చేసిన కొన్ని వ్యాఖ్యలు మాస్కోకు అనుకూలంగా ఉన్నాయనే విమర్శలు వచ్చాయి. ఆయన ప్రతిపాదించిన శాంతి ప్రణాళికలు రష్యా ప్రయోజనాలను కాపాడేలా ఉన్నాయని కొందరు విమర్శించారు. అంతేకాకుండా, స్పేస్‌ఎక్స్‌కు చెందిన స్టార్‌లింక్ ఉపగ్రహ నెట్‌వర్క్ కూడా భౌగోళిక రాజకీయ చర్చల్లో కేంద్ర బిందువుగా మారింది. ఈ నేపథ్యంలో పుతిన్ ప్రశంసలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# అధికారులకు హెూలీ పార్టీ ఇచ్చి, బిల్ రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన సీఎస్!


**హిమాచల్ ప్రదేశ్ చీఫ్ సెక్రటరీ ప్రభోద్ సక్సేనా హెూలీ పార్టీ బిల్లుపై వివాదం**

**ఐఏఎస్ అధికారులు, వారి కుటుంబాల విందుకు రూ.1.22 లక్షల ఖర్చు**

**బిల్లును చెల్లింపు కోసం సాధారణ పరిపాలన విభాగానికి పంపిన వైనం!**

**ఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్.**

హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (చీఫ్ సెక్రటరీ) ప్రభోద్ సక్సేనా తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఆయన ఐఏఎస్ అధికారులు, వారి కుటుంబ సభ్యుల కోసం హెూలీ సందర్భంగా ఏర్పాటు చేసిన విందుకు అయిన ఖర్చును ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లించాలని కోరడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సక్సేనా మార్చి 31న సీఎస్ ఆ పదవీ విరమణ చేయాల్సి ఉండగా, ఆరు నెలల పొడిగింపు పొందిన సక్సేనా, మార్చి 14న సిమ్లాలోని ప్రభుత్వ ఆధ్వర్యంలోని హెూటల్ హాలిడే హెూమ్‌లో ఈ విందు ఏర్పాటు చేశారు.



దీనికి అయిన రూ.1.22 లక్షల బిల్లును చెల్లింపు కోసం సాధారణ పరిపాలన విభాగానికి పంపినట్లు సమాచారం. ఈ బిల్లు వివరాలు చూస్తే, 77 మంది ఐఏఎస్ అధికారులు, వారి కుటుంబ సభ్యుల భోజనానికి ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున, 22 మంది డ్రైవర్ల భోజనానికి ఒక్కొక్కరికి రూ.585 చొప్పున ఖర్చయింది. వీటితో పాటు ట్యాక్సీ ఛార్జీల కింద రూ.11,800, పన్నులు మరియు ఇతర ఛార్జీల కింద రూ.22,350 కలిపి మొత్తం రూ.1.22 లక్షల బిల్లును రూపొందించారు. ఇది అధికారిక విందా లేక వ్యక్తిగత పార్టీనా అని సాధారణ పరిపాలన విభాగం కార్యదర్శి రాజేష్ శర్మను ప్రశ్నించగా, దీనికి చీఫ్ సెక్రటరీనే సరైన సమాధానం చెప్పగలరని ఆయన బదులిచ్చారు. మరి రూ.1.22 లక్షల బిల్లు ఎవరు చెల్లిస్తారని అడగ్గా, "తుది అధికారం ఆదేశాల మేరకే చెల్లింపులు జరుగుతాయి. మీరు చీఫ్ సెక్రటరీనే అడగాలి" అని ఆయన పేర్కొన్నారు.

**ఇది స్పష్టమైన ఉల్లంఘన... విచారణకు బీజేపీ డిమాండ్**

ప్రభుత్వ నిధులతో చీఫ్ సెక్రటరీ ప్రభోద్ సక్సేనా హెూలీ పార్టీ నిర్వహించారన్న ఆరోపణలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. మాజీ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే బిక్రమ్ ఠాకూర్ గురువారం మాట్లాడుతూ, ఇది ప్రజాస్వామ్య విలువలు, నైతిక ప్రమాణాలు, పరిపాలనా మర్యాదలను స్పష్టంగా ఉల్లంఘించడమే అని అన్నారు. రాష్ట్రం ఇప్పటికే లక్ష కోట్ల రూపాయల అప్పుల్లో ఉందని, ఇలాంటి తరుణంలో ప్రభుత్వం, బ్యూరోక్రసీ సామాన్యుల కష్టాలను పట్టించుకోకుండా విలాసాలకు పాల్పడటం దారుణమని విమర్శించారు. ఈ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## 'మీరు పనులు చేయకపోతే.. న్యాయ వ్యవస్థ చూస్తూ కూర్చోవాలా?'



**న్యూఢిల్లీ:** రాష్ట్రపతిని ఆదేశించే అధికారం న్యాయ వ్యవస్థకు లేదని , సుప్రీంకోర్టు సూపర్ పార్లమెంట్‌గా వ్యవహరించవద్దని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలపై ఎంపీ, సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ కౌంటరిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిర్దేశించబడిన పనులను ఆయా శాఖలు సరిగా చేయలేని పక్షంలో న్యాయవ్యవస్థ అనేది చూస్తూ కూర్చోదని స్పష్టం చేశారు. ఈ రోజు(శుక్రవారం) ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడిన కపిల్ సిబాల్.. 'కార్యనిర్వాహక శాఖ తన పని తాను చేయకపోతే జోక్యం చేసుకునే హక్కు న్యాయవ్యవస్థకు ఉంది. అది ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థకు కల్పించబడిన స్వతంత్ర హక్కు. కార్యనిర్వాహక శాఖ దాని పని అది చేయకపోతే అప్పుడు న్యాయవ్యవస్థ కచ్చితంగా జోక్యం చేసుకుంటుంది. అది కోర్టులకు కల్పించబడ్డ ప్రాథమిక హక్కు. ఈ దేశంలోని ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ అనేది స్వతంత్రంగా పని చేస్తుంది' అని పేర్కొ?న్నారు. 'ఉప రాష్ట్రపతి వ్యాఖ్యలు నన్ను దిగ్భ్రాంతికి, ఆశ్చర్యానికి గురి చేశాయి. ప్రస్తుత రోజులల్లో దేశంలో ఎవరైనా దేనిపైనైనా నమ్మకం ఉంచుతున్నారంటే అది న్యాయవ్యవస్థే. మన దేశంలో రాష్ట్రపతికి పెద్దగా ప్రాధాన్యత ఉండదు. నామమాత్రంగానే వ్యవరిస్తారు. కేవలం క్యాబినెట్ సలహాలతోనే రాష్ట్రపతి ముందుకు వెళతారు. అంతేకానీ ఇక్కడ రాష్ట్రపతికి ఎటువంటి వ్యక్తిగత అధికారాలు లేవు' అని కపిల్ సిబాల్ స్పష్టం చేశారు.

**జగదీప్ ధన్‌ఖడ్ ఏమన్నారంటే..**

రాష్ట్రపతిని ఆదేశించే అధికారం న్యాయ వ్యవస్థకు లేదని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు సూపర్ పార్లమెంట్‌గా వ్యవహరించవద్దని. ప్రజాస్వామ్య వ్యవస్థలపై సుప్రీంకోర్టు అణు క్షిపణి ప్రయోగించాలనుకోవడం సమంజసం కాదన్నారు. పరిశీలన కోసం రాష్ట్ర గవర్నర్లు పంపించిన బిల్లులపై నిర్ణయం తీసుకొనే విషయంలో రాష్ట్రపతికి గడువు నిర్దేశిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశాలివ్వడం పట్ల జగదీప్ ధన్‌ఖడ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ఇది నిజంగా ఆందోళనకరమని అన్నారు. ఇలాంటి పరిణామం కోసం మనం ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేసుకోలేదన్నారు. సుప్రీంకోర్టుకు అలాంటి ఆదేశాలిచ్చే అధికారం ఎక్కడిదని ఆక్షేపించారు. గురువారం రాజ్యసభలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శాసన, కార్యనిర్వాహక వ్యవస్థ చేయాల్సిన పనులను న్యాయ వ్యవస్థ చేయాలనుకోవడం ఏమిటని ప్రశ్నించారు. అసలు మనం ఎక్కడికి వెళ్తున్నాం? ఈ దేశంలో ఏం జరుగుతోంది? అని నిలదీశారు.

## మే ఒకటి నుంచి శాటిలైట్ టోల్ వసూలు?



దేశవ్యాప్తంగా మే ఒకటి నుంచి శాటిలైట్ టోల్ వసూలు చేయనున్నట్లు వచ్చినట్లు వార్తలపై కేంద్రం స్పందించింది. ఈ విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ శుక్రవారం స్పష్టం చేసింది. అయితే, ప్రస్తుతం ఉన్న ఫాస్టాగ్ ఆధారిత టోల్ విధానం స్థానంలో శాటిలైట్ టోల్ విధానాన్ని అమలు చేయనున్నట్లుగా పెద్ద ఎత్తున ప్రచారం ఈ క్రమంలో కేంద్ర రహదారుల మంత్రిత్వశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆపాల్సిన అవసరం లేకుండా ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ విధానాన్ని తొలుత ఎంపిక చేసిన టోల్‌ప్లాజాల వద్ద ఫిక్స్ చేస్తారు.

ఇందులో ఏఎన్‌పీఆర్‌తో పాటు ఫాస్టాగ్‌ని కలిపి సేవలందిస్తారు. అంటే ఏఎన్‌పీఆర్ కెమెరాలు వాహనం నంబర్ ప్లేట్లను గుర్తిస్తే.. వాహనాలను నిలపాల్సిన అవసరం లేకుండానే ఫాస్టాగ్ రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ ద్వారా టోల్‌ని వసూలు చేయనున్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఈ-నోటీసులు జారీ చేయనున్నారు. ఫాస్టాగ్ రద్దు, పెనాల్టీలు విధించనున్నారు. అయితే, ఎప్పటి నుంచి అమలు చేయనున్నారనే విషయంపై కేంద్రం స్పష్టత ఇవ్వలేదు. అయితే, టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆగాల్సిన అవసరం లేకుండా.. ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు మంత్రిత్వశాఖ పేర్కొంది.

## 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురండి

**న్యూఢిల్లీ:** కర్ణాటక రాష్ట్రంలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురావాలని ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్యకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విన్నవించారు. ఈ మేరకు సిద్ధరామయ్యకు ఒక లేఖ రాశారు రాహుల్ గాంధీ. విద్యా వ్యవస్థలో కులం పేరుతో దూషణలకు చెక్ పడాలంటే ఒక



బలమైన చట్టాన్ని తీసుకురావాలని, దీనిలో భాగంగా కర్ణాటకలో రోహిత్ వేముల పేరుతో ఒక చట్టాన్ని చేసి దాన్ని అమలు చేయాలని రాహుల్ కోరారు. రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ సైతం కుల వివక్షను ఎదుర్కొన్నారనే విషయాన్ని రాహుల్ ఇక్కడ ప్రస్తావించారు. ఆ సమయంలోనే కాదు.. నేటికీ ఇంకా కుల వివక్ష ఉందని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేయాలని సిద్ధరామయ్యను కోరారు. ఈ చట్టం చేయడానికి సిద్ధరామయ్య అంగీకరించి అమలు చేస్తారని ఆశిస్తున్నట్లు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఏ స్థాయిలో విద్యార్థి అయినా కుల వివక్షకు గురైతే అది నిజంగా సిగ్గు చేటన్నారు. దళితులు, ఆదివాసీలు, ఓబీసీ కులాలు ఈ తరహా కుల వివక్షను ఎదుర్కొనే వారిలో ముందు వరసలో ఉన్నారన్నారు. ప్రధానంగా విద్యాస్థాయిలోనే ఈ కుల వివక్షకు గురి కావడం అధికంగా ఉందన్నారు. నవనాగరిక సమాజంలో ఇప్పటికే లక్షల మంది కుల వివక్ష బారిన పడుతున్నారన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న రోహిత్ వేముల అనే విద్యార్థి ఇక్కడ కులం పేరుతో హత్య చేయబడ్డాడని రాహుల్ ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన రోహిత్ వేముల.. 2016లో బలవన్మరణానికి పాల్పడ్డాడు. హెచ్‌సీయూ విద్యార్థి అయిన రోహిత్ వేముల.. వేధింపులు కారణంగా ఆత్మహత్యకు పాల్పడ్డాడనే ఆరోపణల నేపథ్యంలో ఆ సమయంలో దళిత సంఘాలు ఉద్యమించాయి.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.